RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 27 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, మే,13, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



## ఆక్వాకల్చర్ శాస్త్రవేత్త ఆత్మహత్య

# కావేరిలో డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ బాడీ

బెంగళూరు,మే12:ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్) మాజీ డైరెక్టర్ జనరల్, ప్రముఖ ఆక్వాకల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ సుబ్బన్న అయ్యప్పన్ (69) శ్రీరంగపట్నంలోని కావేరి నదిలో శవమై కనిపించారు. ఆయన కనిపించడం లేదని ఆయన బంధువులు రెండు రోజుల క్రితం విద్యారణ్యపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చేపల ఉత్పత్తికి సంబంధించిన నీలి విప్లవంలో ఆయన కీలక పాత్ర పోషించారు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫ్రెష్ వాటర్ ఆక్వాకల్చర్ డైరెక్టర్ మరియు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ చైర్మన్ వంటి పదవులను ఆయన నిర్వహించారు.




ఏడాదిన్నరలో 3లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష వరకు ఉద్యోగావకాశాల కల్పన - ఐటి కంపెనీ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

## తెలంగాణలో..

# పెట్టుబడుల వెల్లువ

హైదరాబాద్, మే,12, తెలంగాణ పత్రిక: తాము అధికారం చేపట్టిన తరవాత తెలంగాణకు 3లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని సింఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే ఐటి తదితరరంగాల్లో లక్ష ఉద్యోగాల కల్పనకు అవకాశాలు కల్పించామన్నారు. సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సింఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్ గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ముఖ్య మంత్రి రేవంత్ ప్రారంభించి మాట్లాడారు. ఏఐరెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించినట్లు చెప్పారు. మరిన్ని ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నాయని వివరించారు. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో అందరి సహకారం కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ యాజమాన్యం, ఉద్యోగులు అందరికీ శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణమన్నారు. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ- దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే.... పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్టానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని 2025లో దావోస్‌లో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. దేశీ యంగా, అంతర్జాతీయంగా పెట్టు-బడుల ఆకర్షణలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.




# పాక్ ప్రజలకు ఎలాంటి నష్టం తలపెట్టలేదు

## పాక్ సైన్యానికి జరిగిననష్టానికి బాధ్యతవహిస్తున్నాం

- భారత రక్షణ అధికారులు మీడియా సమావేశం
- ఆపరేషన్ సింధూర్ వివరాలు వెల్లడి
- ఉగ్రవాదులకు పాక్ మిలిటరీ మద్దతుగా ఉండటం సిగ్గుచేటు
- భారత్‌పై పాక్ దాడులను నిలువరించాం...

న్యూఢిల్లీ :పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)లో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైందని ఎయిర్ మార్షల్ ఏకే భారతి తెలిపారు. ఉగ్రవాదుల శిబిరాలే లక్ష్యంగా యుద్ధం చేశామని చెప్పారు. పాకిస్థాన్, పీవోకేలో ఉగ్రవాదుల స్థావరాలు ధ్వంసం చేశామన్నారు. పాక్ చెందిన అనేక డ్రోన్లు, మిసైళ్లను తిప్పికొట్టామని, పాక్ భూభాగంలో జరిగిన నష్టానికి పాక్ ఆర్మీదే బాధ్యత అని చెప్పారు. నేడు ఆయన త్రివిద దళాలకు చెందిన ప్రతినిధులతో కలసి కొత్త డిల్లీలో మీడియాతో మాట్లాడారు. తమ లక్ష్యం కేవలం ఉగ్రవా దులను ఏరివేయడమేని తేల్చి చెప్పారు.. పాకిస్థాన్ లోని ఉగ్రవాద శిబిరాలపై దాడిచేసి అనేక మందిని హతం చేశామన్నారు.. ఈ సందర్భంగా పాక్ సైన్యం తమపై ఎదురుదాడి చేసిందని పేర్కొన్నారు.. దీంతో తాము ఎదురుదాడికి దిగామన్నారు.. ఉగ్రవాదంపై చర్యలను పాక్ తమపై దాడికి ఊహించుకుని మనపై దాడి చేసిందని, దానిని తాము అడ్డుకున్నామన్నారు.




## నేడు పాలిసెట్ ప్రవేశ

# పరీక్ష

## నిముషం ఆలస్యం అయినా అనుమతి లేదు

హైదరాబాద్, మే,12, తెలంగాణ పత్రిక: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళా శాలల్లో ఇంజనీరింగ్, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొ మా కోర్సుల్లో ప్రవేశాలకు మంగళవారం పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వ హించనున్నారు. ఈ పరీక్ష కోసం రాష్ట్రవ్యాప్తంగా 276 పరీక్షా కేం ద్రాలు ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ తెలిపారు. పాలిసెట్ - 2025 కు రాష్ట్రవ్యాప్తంగా 1,06,716 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకు న్నట్లు- పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పాలిసెట్ పరీక్ష జరుగుతుందని, విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి ఒక గంట ముందుగానే అంటే ఉదయం 10 గంటలకే అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

# బిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒక్కటే: మంత్రి పొంగులేట

## ఒకరి స్క్రిప్టు మరొకరు చదువుతారు
## - వారికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదు

ఖమ్మం,మే12 : బిజెపి, బిఆర్ ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని, లోపాయకారిగా వారి వ్యవ హారాలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒకరి స్క్రిప్టును మరొకరు చదువుతారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో తాము చేపట్టిన కార్యక్రమాల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్తావిస్తూ, బీజేపీ-బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. బీజేపీ, బీఆ ర్ఎస్ పార్టీలు ఒక్కటేనని అన్నా రు. ఒకరు స్క్రిప్ట్ రాస్తే మరొకరు మాట్లాడతారని ఆయన ఆరోపిం చారు. ప్రతిపక్ష పాత్ర పోషించ డంలో తప్పులేదు. కానీ విమర్శ లు చేస్తే వాటికి నిజాయితీ ఉం డాలి. ప్రజలు అన్నం తినలేద న్నట్టు- బిల్డప్ ఇవ్వడం తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మంత్రి..





# ఘోర రోడ్డు ప్రమాదం..

## వివాహ వేడుకకు వెళ్లి వస్తుండగా ప్రమాదం.. నలుగురు చిన్నారులు సహా 13 మంది దుర్మరణం

రాయ్‌పూర్ : వివాహ వేడుకకు హాజరై తిరిగి వస్తున్న సమయంలో డీసీఎం వ్యాన్‌ను ట్రక్కు ఢీకొట్టింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో 13 మంది దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటనలో నలుగురు చిన్నా రులు, తొమ్మిది మంది మహిళలుఉన్నారు. ఈఘటనఛత్తీస్‌గఢ్ చోటు చేసుకున్నది. రాయ్‌పూర్ - బలోదబజార్ రోడ్డులోని సారగావ్ సమీ పంలో ఆదివారం రాత్రి జరిగింది. ఈ ప్రమాదంలో నలుగురు చిన్నా రులు, తొమ్మిది మంది మహిళలు మృతిచెందారు. వివాహ వేడుకకు హాజరై తిరిగి చౌతియా నుంచి చత్తీ తిరిగి వస్తుండగా ఈ సంఘటన జరిగిందని రాయ్‌పూర్ ఎస్పీ లాల్ ఉమ్మద్ సింగ్ తెలిపారు. ఈ సం ఘటనలో గాయపడిన వారిని వెంటనే రాయ్‌పూర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.

## లక్షా 75 వేల ఎకరాలను తాకట్టు పెట్టేందుకు..

# రేవంత్‌రెడ్డి సర్కార్ కుట్ర

## ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, మే,12, తెలంగాణ పత్రిక: తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. టీజీఐఐసీలో 1.75 లక్షల ఎకరాలను కేసీఆర్ అందుబాటులో ఉంచారని, ప్రస్తుత ప్రభుత్వం ఆ భూమిని తాకట్టుపెట్టేందుకు కుట్ర చేస్తున్నదని విమర్శించారు. దీనికి సంబంధించిన తనవద్ద నిర్దిష్టమైన ఆధారాలున్నాయని చెప్పారు. తెలంగాణ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చడానికి ప్రభుత్వం రహస్య జీవోను విడుదల చేసిందిందన్నారు. కంపెనీ హోదాను మార్చడం ద్వారా మరిన్ని వేల కోట్ల రుణం పొందాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని చెప్పారు.



## మాజీ ఎమ్మెల్యే బండారి రాజారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 12 ( తెలంగాణ పత్రిక ) ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కాప్రా మున్సిపల్ మాజీ చైర్మన్, ఉప్పల్ శాసనసభ నియోజకవర్గ తొలి శాసనసభ్యుడు, టిటిడి బోర్డు మాజీ సభ్యుడు ,సంఘ సేవకుడు ,నిగర్వి ,విలువలకు ప్రాధాన్యత ఇచ్చే రాజకీయ నాయకుడు దివంగత బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీర్). ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు దయాకర్ రావు , వేముల ప్రశాంత్ రెడ్డి ఎమ్మెల్యే కేపీ వివేక నంద గౌడ్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ దాశోజు శ్రవణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే గంద్ర వెంకటరమణారెడ్డి టిఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పీ ఛైర్ పర్సన్ తుల ఉమ ,గెల్లు శ్రీనివాస్ యాదవ్, చిరుమల్ల రాకేష్ , గజ్జెల నాగేష్, వాసుదేవా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు చట్ట ప్రకారం పరిష్కారం
### జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు



ఫిర్యాదు దారి నుండి వచ్చిన ఆర్జీలను స్వీకరించి, చట్ట ప్రకారం సమస్యలను పరిష్కరించాలని కొమరం భీం జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని, వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేసారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని , పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగిం చుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించు కొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి. శ్రీ డివి శ్రీనివాస రావు తెలియ జేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## రామంతపూర్ నెహ్రూనగర్ అధ్యక్షులుగా ముత్తినేని జగదీష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 12 ( తెలంగాణ పత్రిక ) రామంతపూర్ లోని నెహ్రూ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా బిజెపి సీనియర్ నేత, ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు ముత్తినేని జగదీష్ ఆదివారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా ఎంపికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన అలాగే సంక్షేమ సంఘం ట్రెజరర్ గా జాజుల సురేష్ కు రామంతాపూర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వంగల సంతోష్ గుప్తా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్ల బాలకృష్ణ గౌడ్, రేవు నరసింహ కురుమ, ఊర నాగేష్ గుప్తా, వెంపటి శీను, పూనం బై, ఎక్క దేవి వెంకటేష్, బొడ్డుపల్లి ముత్యం, మాసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దర్శనల సుధాకర్, మహేశ్వర్ రెడ్డి, అంజయ్య పటేల్, తమ్మలి రవి, వెంపటి రామ్ రాజ్, ఉపేందర్ యాదవ్ పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి సీతక్క

మంగపేట,మే 12 (తెలంగాణ పత్రిక) మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామివారి కళ్యాణ మహో త్సవానికి మంత్రి సీతక్క కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ నుంచి 17 వరకు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. ఇక్కడకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు.పారిశుధ్యం, తాగునీరు సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకున్నాం. పార్కింగ్ స్థలాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సైన్ బోర్డులు, తాగునీరు, టాయిలెట్ తదితర అన్ని చర్యలు చేపట్టామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జి, మండల అధికారులు, ఆలయ పూజారులతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు



## ప్రపంచవ్యాప్తంగా గౌతమ బుద్ధుడి బోధనలు ఆచరణ
## బౌద్ధ క్షేత్రం వరకు తారు రోడ్డు నిర్మాణానికి కృషి
### గౌతమ బుద్ధ జయంతి మహోత్సవం:
### పాల్గొన్న ఎమ్మెల్యే చింతకుంటవిజయరమణారావు

పెద్దపల్లి ప్రతినిధి మే 12 ( తెలంగాణ పత్రిక) స్థానిక వివరాలకు వెలితే పెద్దపల్లి జిల్లాఎలిగేడు మండలంలోని దూళికట్ట బౌద్ధ క్షేత్రంలో 2569 గౌతమ బుద్ధ పూర్ణిమ మహోత్సవం కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ముఖ్య అతిథిగాహాజరయ్యారు అనంతరం గౌతమ్ బుద్ధ చిత్రపటానికి పూలమాలలువేసి జయంతి మహోత్సవంనుఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు చూపిన బాటలో నడుస్తూ ప్రశాంతమైనజీవనంగడపాలని,ఆ మహనీయుడి ఆశయాలను ముందుకుతీసుకెళ్లేలా కృషి చేయాలని పెద్దపల్లిఎమ్మెల్యేవిజయరమణా రావు సూచించారు.గౌతమ బుద్ధుడి ఆలోచన విధానాన్ని ఆచరించడం అభినందనీయమని వారి ఆశయాలు నేడు ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్నాయని అన్నారు. బుద్ధ క్షేత్రానికి రావడానికి రహదారి సరిగా లేదని తెలిపారని,రానున్న రోజులో తారు రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని హామీఇచ్చారు. అనంతరం బుద్ధపూర్ణిమ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మాజీ సర్పంచ్ దేవా శ్రీనివాస్ సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నేత్ర,



అవయవ,శరీర, దాతల సంఘం సహకారంతో తన మరణానంతరం అవయము దానం చేస్తాననికొందరు దాతలు ముందుకు రావడంతో వారికి ఎమ్మెల్యే ద్వారా అవయవ దాన పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో బౌద్ధ మత సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వెంకటగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

తుర్కపల్లి, మే 12( తెలంగాణ పత్రిక):తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలోని స్వయంభు వెంకటగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సోమవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం కళ్యాణోత్సవంలో భాగంగా అమ్మవారిని, స్వామి వారిని ఎదురుకోలు కార్యక్రమాన్ని నిర్వహించి కళ్యాణ మండపానికి తీసుకొని వచ్చి వేద బ్రాహ్మణులు వేదమంత్రోచ్చరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి భక్తులు ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం శ్రీ రామ భక్త భజన మండలి మల్లాపురం, శ్రీ శివరామకృష్ణ భజన మండలి వేల్పు పల్లి వారిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రథోత్సవం, స్వామి వారి సేవ, ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వంశ పారంపర్య పూజారి రమాకాంత్ శర్మ, దేవాలయ కమిటీ సభ్యులు కల్లూరి వాసుదేవ రెడ్డి, గుంటి మహేష్ యాదవ్, కల్లూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి, వెంకట నరసింహారెడ్డి, వేముల దశరథ, పల్లెపాటి కరుణాకర్, చంద్రహాస్, కొండపాక మహేష్, కర్రే రాజ్ కుమార్, ఉపేందర్, కరుణాకర్, చిలువేరు రవి ,చిన్న నరసింహారెడ్డి, ఆరుట్ల ఉదయ్ రెడ్డి, అన్నదాతలు కల్లూరి జగన్మోహన్ రెడ్డి, కల్లూరి సతీష్ రెడ్డి ,గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.
కల్యాణోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ.....
శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఐలయ్య దంపతులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లు పాల్గొని స్వామివారికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి యాదగిరిగుట్ట దేవస్థానం వారు సమర్పించిన





తలంబ్రాలు, పట్టు వస్త్రాలు, పూలదండలను అందజేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుధ గాని హరి శంకర్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, మాజీ ఎంపీపీలు బోరెడ్డి రామ్ రెడ్డి, బబ్బురి రవీంద్రనాథ్ గౌడ్, నాయకులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,ఏశ బోయిన రాజయ్య, డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, పాల్గొన్నారు.

## గత ధరణి లో సాంకేతిక నిషేధిత భూమి
## నేటి భూ భారతిలో రైతు సొంత భూమి
### ఏండ్ల నాటి భూ సమస్యను పరిష్కరించిన
### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంగారెడ్డి కాంసెన్సీ

(తెలంగాణ పత్రిక ) మే 12: ప్రజావాణిలో నే రైతుతో తంబు (వేలిముద్ర) వేయించి భూ పట్టా పంపిణీ చేసిన అదనపు కలెక్టర్ మాధురి సంతోషం వ్యక్తం చేసిన రైతు ,రైతు కుటుంబ సభ్యులు సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గుండ్ల మచ్చనూర్ గ్రామానికి చెందిన బేగరి శివయ్యకు సర్వేనెంబర్ 267/అ లో13 గుంటల పట్టా భూమి ఉంది. అయితే 2018 నుంచి ధరణిలో భూ వివరాలు పరిశీలిస్తే ఆ భూమి ధరణి సాంకేతిక నిషేధిత జాబితాలో ఉంది. ఆ రైతు సార్లు అధికారుల చుట్టూ కోట్ల చుట్టూ తిరిగి తిరిగి సమస్య పరిష్కరించక అలసిపోయాడు. గత మాసంలో ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేశాడు. ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించే విధానంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రత్యేకత చొరవ చూపుతూ ఈ సమస్యను ధరణి సాంకేతిక నిషేధిత సమస్య నుండి నేటి భూభారతి చట్టం తో ఆ సమస్యను వెంటనే పరిష్కరించి నిషేధిత జాబితా నుండి రైతు సొంత భూమిగా మార్చి నేటి ప్రజావాణి కార్యక్రమంలోనే తంబు (వెలిముద్ర) వేయించి సమస్యను చాలా త్వరగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిష్కరింపజేశారు. పరిష్కరించిన సమస్యను రైతు పట్టా భూమి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురి రైతుకు అందజేశారు. 2018 నుంచి ఈ సమస్య ఉందని ఎన్నోసార్లు



కార్యాలయాల చుట్టూ తిరిగానని సమస్య పరిష్కారం కాలేదని నేటి ప్రజావాణిలో తన సమస్య పరిష్కారం దొరకడంతో సంతోషంగా ఉందన్నారు జిల్లా కలెక్టర్ కి రైతు బేగరి చిన్న శివయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కష్టజీవులకు అండ... ఎర్రజెండా!
### - మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి- సిపిఐ, ఏఐటీయూసీలో భారీగా చేరికలు - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్

చేర్యాల ప్రతినిధి, మే12 (తెలంగాణ పత్రిక):కష్టజీవులకు, కార్మిక కర్షకులకు అండగా నిలబడేది ఎర్రజెండా సిపిఐ మాత్రమేనని ఏఐటీయూసీ సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సోమవారం మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన 30మంది ఏఐటీయూసీ, సీపీఐలో చేరారు. వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సీపీఐ గ్రామ శాఖ 2వ మహాసభ మండల కార్యదర్శి జంగిలి యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కిష్టపురం లక్ష్మణ్, అందె అశోక్ లు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆవిర్భవించిన సిపిఐ పార్టీ వంద సంవత్సరాలుగా ప్రతి పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో 10 లక్షలు ఎకరాలు భూములు పేదలకు పంచి,వేలాది మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేసిన గొప్ప చరిత్ర సిపిఐ కి మాత్రమే దక్కిందన్నారు. ఆనాడు కార్మికులు 8 గంటల పని దినానికై అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు చేసిన సమ్మె సందర్భంగా కాల్పుల్లో కార్మికులు నేలకొరిగి కార్మికుల రక్తంతో తడిసిన జెండానే ఎర్రజెండా అని గుర్తు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి ప్రాణాల అర్పించి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు చట్టాలుగా చేసి కార్మికులను బానిసలు చేసే కుట్ర చేస్తుందని ఈ కుట్రను తిప్పికొట్టేందుకు కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశ సంపదను అప్పనంగా తన అణువాయులకు దోచిపెడుతున్న మోడీకి కార్మికవర్గ పోరాటాలతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పాలన కొనసాగిస్తున్న బిజెపికి కాలం దగ్గర పడిందని కార్మికులను ప్రజలను మరింత చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలపై పెద్ద




ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గ్రామ శాఖ కార్యదర్శిగా ముస్త్యాల సిద్ధులు, సహాయ కార్యదర్శులుగా ఇర్రి బాల్ రెడ్డి, చల్ల నర్సిరెడ్డి, కోశాధికారిగా గట్టు కుమారస్వామి, కార్యవర్గ సభ్యులుగా మోకు కనకారెడ్డి, బస్వరాజు పర్శరాములు, చింతల సత్తయ్య, ముస్త్యాల రమేష్, ముస్త్యాల రవి, కౌన్సిల్ సభ్యులుగా గోలిపల్లి కరుణాకర్ రెడ్డి, గట్టు నర్సయ్య, తొడెంగల అంజయ్య, సింగారపు పోశయ్య, ముస్త్యాల సిద్దయ్య, బసవరాజు పర్శరాములు, చిలుక ప్రశాంత్, మోకు బాల్ రెడ్డి, బేజాడి దుర్గారెడ్డి, ముస్త్యాల భాస్కర్, ముస్త్యాల రవి, ముస్త్యాల రాజనర్సు, చల్ల నర్సిరెడ్డి, శనిగరం ఎల్లయ్య లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల నాయకులు నంగి కనకయ్య, నంగి సత్తయ్య, తుప్పతి రాజు, నంగి అనీల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## శాక్య గౌతమ బుద్ధిని పుట్టినరోజు వేడుకలు



సుజాతనగర్ మండలం మే 12 (తెలంగాణ పత్రిక ):.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జమ్మధర్మరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ప్రాచీన భారత బౌద్ధ ధర్మ ప్రచారకులు జమ్మ ధర్మరాజు ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రైల్వే స్టేషన్ ప్రాంగణంలో గౌతమ బుద్ధుని పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు క్రీస్తుపూర్వం బుద్ధ శకం బుద్ధ ధర్మం స్థాపకుడు శాఖ గౌతమ బుద్ధుడు ప్రపంచశాంతి కు డై నేటికీ 2588 సంవత్సరాలు జరుగుతున్నది. సర్వేజన సుఖినో భవంతు సనాతన ధర్మం, నేను మీ సాకే బుద్ధడను నా ప్రజలను దుఃఖం నుండి విముక్తి చేయండి మరియు దేశ సంరక్షణ చేస్తూ నా ప్రజలను సంక్షేమ జీవనోపాధిని కల్పించండి సంపూర్ణంగా వారి జీవితాలలో వికాసంగా చివరి వ్యక్తి వరకు అంటే ఈనాడు ప్రాథమిక పథకాలు అందించాలని ప్రభుత్వాలను కోరుతున్నాడు బుద్ధా బోధన –: నేను మీ బుద్ధడను నేను కేవలం నా తల్లిదండ్రులకు జన్మించిన వాడిని అయినా నన్ను ప్రపంచ దేశాల్లో గురువుగా స్వీకరించారు నా మాతృదేశంలో నన్ను వేద పండితులవారు అనేక పేర్లను పెట్టి కొన్ని వేల విగ్రహాలు ఉన్న బుద్ధ విగ్రహాలను దీప దూప నైవేద్యాలతో ప్రతిరోజు పూజలు నిర్వహిస్తున్నందుకు నేను ఎంతో ఆనందం కలిగి ఉన్నాను అంటూ ప్రాచీన భారత బౌద్ధ ధర్మ ప్రచారకులు జమ్మ ధర్మరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడారు

## బండారి నివాసం లో కేటీఆర్ ను కలిసిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 12 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ నియోజ కవర్గ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి రాజిరెడ్డి ఇటీవల మరణించిన నేపథ్యంలో, వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు.

## వడివడిగా సాగుతున్న న్యూ శాంతినగర్ కమిటీ హాల్
### పనులు పరిశీలించిన రజిత పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 12 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ డివిజన్ లోని న్యూ శాంతినగర్ బస్తీలో రూ.55 లక్షలతో చేపడుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను వేగంగా సాగుతున్నాయి. ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి సోమవారం స్లాబ్ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ మౌనిక ,న్యూ శాంతినగర్ కాలనీ అధ్యక్షులు గంట చెంద్రా రెడ్డి,లఖన్,లింగంపల్లి రామకృష్ణ,తుమ్మల దేవి రెడ్డి,సైదులు, చారీ, వెంకటేష్ గుప్తా,కుమార స్వామి, అమర్,సల్ల ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, పరుశురాం, మచ్చ గిరి, ధన లక్ష్మి ,భవానీ , రాణి , మమతా , విజయ్ కుమార్,సురేష్, ప్రశాంత్, కుశంగళ సత్తి, అలుగుల అనీల్ కుమార్, జనగాం .

## పేదింటి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి ఓ వరం

చిన్న శంకరంపేట మే 13( తెలంగాణ పత్రిక ):పేదింటి ఆడబిడ్డల కోసం కళ్యాణ్ లక్ష్మి ఓ వరం లాంటిదని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో 17 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ, మెదక్ ప్రజల కోసం తన శాసశక్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం హాయంలో మెదక్ జిల్లాలోని ఏడుపాయల దేవస్థానం కు మాజీ సీఎం ఏనాడు రాలేదని, ఎన్నికల ముందు 100 కోట్లు ఇస్తామని ప్రకటించాలి తప్ప, తమ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేంత వరవాత సీఎం రేవంత్ రెడ్డిని ఎడపాయల దేవస్థానం కు మెదక్ చర్చికి తీసుకొచ్చినట్లు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాల్ రెడ్డి రాజు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి శివకుమార్, అరుణ ప్రభాకర్ జీవన్ రమేష్ గౌడ్ వడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## మత వ్యాపార సంస్కృతి లౌకికవాదానికి ముప్పు

దేశంలో ఈనాడు మత వ్యాపార సంస్కృతి పెరుగుతున్నది. గుడులు, మఠాలు, బాబాల ఆశ్రమాలకు పర్యాటకం విపరీతంగా పెరుగుతున్నది. సాధారణంగా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి విజ్ఞానశాలలు, విశ్వ విద్యాలయాలు, విస్తృతమైన గ్రంథాలయాలు, సముద్ర తీరాలు, నదీ తీర ప్రాంతాలు, చారిత్రక కట్టడాలను చూడడానికి వెళ్ళాలి. కాని మత కేంద్రాలైన దేవాలయాలను సందర్శించడానికి లక్షలు లక్షలు ఖర్చు పెడుతున్నారు. మత క్షేత్రాల సందర్శనకు టూరిస్ట్ బస్‌లు, విమాన సర్వీసులు, ప్రత్యేక రైళ్ళు ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తున్నాయి. అదే ఒక చారిత్రక కట్టడానికి ప్రభుత్వాలు ఇటువంటి ప్రయాణ సౌకర్యం కలిగించటం లేదు. నిజానికి రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యున్నతమైన అంబేద్కర్ స్మృతి వనాల రూపకల్పన జరిగింది. విజయవాడ నడిబొడ్డులో 125 అడుగుల డా॥బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని గత ప్రభుత్వం ఏర్పరచింది. ఆ వనంలో అంబేద్కర్ జీవిత చరిత్రను చక్కగా రూపొందించారు. వివిధ స్కూళ్లు, కాలేజీల నుండి టూరిస్ట్ బస్సులు ఏర్పాటు చేసి ఆ స్మృతి సందర్శన ద్వారా విద్యార్థుల్లో విద్యాసక్తిని రూపొందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. పోయిన ప్రభుత్వం మీద ద్వేషంతో ఇప్పటి వరకు ఒక్కసారి కూడా వెళ్ళి ఆ విగ్రహాన్ని సందర్శించి పూలమాలాంకృతి చేయలేదు. అలాగే హైదరాబాద్‌లో డా॥బి.ఆర్.అంబేద్కర్ 126 అడుగుల విగ్రహాన్ని మాజీ ముఖ్యమంత్రి నిర్మించగా%ౌ%ప్రస్తుత సి.ఎం ఆ గేట్లు కూడా తెరవలేదు. మొన్న జయంతికి నామమాత్రంగా తెరిచారు. దాని వలన విద్యార్థుల్లో అంబేద్కర్ స్ఫూర్తి రావటం లేదు. దేశ స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో పర్యాటక ఆదాయం వాటా 9.6 శాతం. ఇందులో దేశీయ పర్యాటకం 88 శాతం. గతేడాది ఇండియా సందర్శించిన విదేశీ పర్యాటకులు కేవలం 90 లక్షలు కాగా, స్థానిక యాత్రికుల సంఖ్య కళ్లు చెదిరేలా 14 కోట్లను దాటింది. కేంద్ర ప్రభుత్వాలు పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ఢిల్లీ–ఆగ్రా–జైపూర్ 'స్వర్ణ త్రిభుజం' మీద అధిక శ్రద్ధ పెడుతుంటాయి. వాస్తవానికి తమిళనాడు సందర్శించేవారు అత్యధికంగా 20 శాతం ఉన్నారు. ఢిల్లీ పర్యాటకులు వారిలో సగం ఉంటారు. దక్షిణాది రాష్ట్రాలు దేశవిదేశాల టూరిస్టులను ఆకర్షించడంలో ముందు వరుసలో నిలుస్తాయి. కారణం మతపరంగా ప్రముఖమైన తిరుపతి, మదురై వంటి ప్రదేశాలు వీటిలో ఎక్కువగా ఉండటమే. తిరుపతి వల్ల ఆంధ్రప్రదేశ్ ఇండియాలోనే అతి పెద్ద దేశీయ పర్యాటక ప్రదేశంగా రూపొందింది. రెలిజియస్ టూరిజం ఇప్పుడు అతి పెద్ద వ్యాపారం. గడచిన నాలుగైదేళ్లలో గతంలో కంటే అధికంగా మతం మీద మమకారం పెంచుకున్న భారతీయులు 25 శాతం పైగానే ఉన్నారని 'ప్యూ' సంస్థ నిర్వహించిన 'గ్లోబల్ యాటిట్యూడ్ సర్వే' తేల్చింది. ఇది ఏ ఒక్క మతానికో పరిమితం కాదు. అన్ని మతాల్లోనూ ఈ ధోరణి కనబడుతున్నది. ఎన్ఎస్ఎస్ఓ (నేషనల్ శాంపుల్ సర్వే ఆఫీస్) నివేదిక ప్రకారం, మత ప్రదేశాల సందర్శనలపై చేసిన సగటు వ్యయం ఇదే కాలంలో రెట్టింపు కంటే ఎక్కువైంది. మత వ్యాపారానికి ఆకాశమే హద్దు (ఇందులో శ్లేష లేదు). ఇది ఉపాధి అవకాశాలు పెంచవచ్చు. సంతోషమే! మరి మత భావన పెరుగుతూ పోవడం వల్ల తలెత్తే ఇతర పరిణామాల మాటేమిటి? సమాజంలో మూఢనమ్మకాలు, అంధ భక్తి, మత పిచ్చి పెచ్చరిల్లుతాయి. ఒక ఆధునిక సమాజంగా ఇండియా ఆవిర్భవించకుండా ఇవి అడ్డుపడే ప్రమాదం ఉంది. క్రైస్తవం, ఇస్లాంలో కూడా విపరీతమైన వ్యాపార సంస్కృతి వుంది. ముఖ్యంగా శాస్త్రీయ అధ్యయనానికి వ్యతిరేకంగా ప్రార్థనల ద్వారా జ్వరాలు పోతాయి అనటం, గృహ సందర్శనాల పేరుతో బలహీనులను దోచుకోవటం, రోజుల తరబడి ఉపవాసాలు వుంచి ఆరోగ్యాలు పాడుచేయడం వంటివన్నీ అశాస్త్రీయమైన కార్యక్రమాలు. ఇవి మూడు మతాల్లోను విపరీతంగా జరుగుతున్నాయి. వీటిని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. మక్కా ప్రయాణాల తొక్కిళ్ళల్లో వందల మంది చనిపోతున్నారు. ఇటీవల తిరుపతిలో పదుల సంఖ్యలో చనిపోయారు. జిల్లా పరిషత్ స్కూళ్లలో కూడా విద్యార్థినులకు బురఖాలు తప్పనిసరి చేసి వారిలో లౌకికవాద దృక్పథాన్ని దెబ్బతీస్తున్నారు. క్రైస్తవ స్కూళ్లలో అయితే భారత రాజ్యాంగం ప్రకారం 40 శాతం రిజర్వేషన్ కల్పించకుండా ఫీజులు విపరీతంగా దండుకుంటున్నారు. పేద పిల్లలకు అక్కడ చోటు లేదు. భారత జాతీయ గీతాన్ని ఆలపించకుండా ప్రార్థనలతో అసెంబ్లీలు నడిపిస్తున్నారు. అన్ని రేడియోలలో, టీవీలలో మత ప్రచారం ముమ్మరం అయింది. ఉదయ కాలాన్నే రకరకాల దేవుళ్ళ స్తుతులు, కీర్తనలు పాడుతూ జ్ఞానబోధను తగ్గించారు. వ్యక్తిత్వ నిర్మాణ బోధలు బాగా తగ్గిపోయాయి. కవిత్వం, నవల, పాట, జానపదం బహుజనం స్త్రీ విముక్తి సంబంధించిన ఆశయాలు టీవీలలో మృగ్యమైనాయి. ఇప్పుడు రోడ్డు మలుపుల్లో మత కేంద్రాలు, ఇందులో దేశీయ పర్యాటకం 88 శాతం. గతేడాది ఇండియా సందర్శించిన విదేశీ పర్యాటకులు కేవలం 90 లక్షలు కాగా, స్థానిక యాత్రికుల సంఖ్య కళ్లు చెదిరేలా 14 కోట్లను దాటింది. కేంద్ర ప్రభుత్వాలు పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ఢిల్లీ–ఆగ్రా–జైపూర్ 'స్వర్ణ త్రిభుజం' మీద అధిక శ్రద్ధ పెడుతుంటాయి. వాస్తవానికి తమిళనాడు సందర్శించేవారు అత్యధికంగా 20 శాతం ఉన్నారు. ఢిల్లీ పర్యాటకులు వారిలో సగం ఉంటారు. దక్షిణాది రాష్ట్రాలు దేశవిదేశాల టూరిస్టులను ఆకర్షించడంలో ముందు వరుసలో నిలుస్తాయి. కారణం మతపరంగా ప్రముఖమైన తిరుపతి, మదురై వంటి ప్రదేశాలు వీటిలో ఎక్కువగా ఉండటమే. తిరుపతి వల్ల ఆంధ్రప్రదేశ్ ఇండియాలోనే అతి పెద్ద దేశీయ పర్యాటక ప్రదేశంగా రూపొందింది. రెలిజియస్ టూరిజం ఇప్పుడు అతి పెద్ద వ్యాపారం. గడచిన నాలుగైదేళ్లలో గతంలో కంటే అధికంగా మతం మీద మమకారం పెంచుకున్న భారతీయులు 25 శాతం పైగానే ఉన్నారని 'ప్యూ' సంస్థ నిర్వహించిన 'గ్లోబల్ యాటిట్యూడ్ సర్వే' తేల్చింది. ఇది ఏ ఒక్క మతానికో పరిమితం కాదు. అన్ని మతాల్లోనూ ఈ ధోరణి కనబడుతున్నది. ఎన్ఎస్ఎస్ఓ (నేషనల్ శాంపుల్ సర్వే ఆఫీస్) నివేదిక ప్రకారం, మత ప్రదేశాల సందర్శనలపై చేసిన సగటు వ్యయం ఇదే కాలంలో రెట్టింపు కంటే ఎక్కువైంది. మత వ్యాపారానికి ఆకాశమే హద్దు (ఇందులో శ్లేష లేదు). ఇది ఉపాధి అవకాశాలు పెంచవచ్చు. సంతోషమే! మరి మత భావన పెరుగుతూ పోవడం వల్ల తలెత్తే ఇతర పరిణామాల మాటేమిటి? సమాజంలో మూఢనమ్మకాలు, అంధ భక్తి, మత పిచ్చి పెచ్చరిల్లుతాయి. ఒక ఆధునిక సమాజంగా ఇండియా ఆవిర్భవించకుండా ఇవి అడ్డుపడే ప్రమాదం ఉంది. క్రైస్తవం, ఇస్లాంలో కూడా విపరీతమైన వ్యాపార సంస్కృతి వుంది. ముఖ్యంగా శాస్త్రీయ అధ్యయనానికి వ్యతిరేకంగా ప్రార్థనల గుడులు నిర్మించడం పెద్ద వ్యాపారంగా మారింది. ముఖ్యంగా ప్రతి మలుపులోనూ ఒక దేవాలయం దర్శనమిస్తుంది. ఇక వాటిని కదిలించడానికి వీలులేదు. చివరికి రోడ్డు విశాలపరిచేటప్పుడు కూడా వాటిని తప్పించి రోడ్లు వేసుకోవాలి. నిజానికి నెహ్రూ, డా॥బి.ఆర్.అంబేద్కర్ వంటి వారు గుడులను సందర్శించేవారు. ఇప్పుడు ముఖ్యమంత్రులు లౌకిక దృక్పథాన్ని కాపాడాల్సిన వారు మత రాజకీయాలు నడుపుతున్నారు. కొందరైతే కాషాయ వస్త్రాలతో తిరుగుతున్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

## కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన తెలంగాణ ఉద్యమకారులు

### ఉద్యమకారులు జీవితాలను త్యాగం చేస్తేనే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది



పెద్దపల్లి, (ప్రతినిధి మే 12 ( తెలంగాణ పత్రిక ) పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ లో కలెక్టర్ (శ్రీ హర్షకి జిల్లాఅధ్యక్షులుగుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో వినతిపత్రంసమర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులుమాట్లాడుతూ జూన్ 2న ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని కోరారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 13 సంవత్సరాలు ఉద్యమం చేశామని. రాష్ట్రం వస్తే ఈ ప్రాంత ప్రజల బతుకులు మారుతాయనిఎన్నడు వినతిగి చూడకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపామని తెలిపారు. మన ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తింపు ఇస్తామని 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ ఇస్తామని చెప్పడం పట్ల తమకు నాయం చేస్తారని ఆశిస్తున్నామ ని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో చాలామంది పేద మధ్యతరగతి ఉద్యమకారులు ఆర్థికంగా నష్టపోయామని కనీసం ఇప్పుడైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమను ప్రజా ప్రభుత్వంలో గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు. దానికోసం రాష్ట్రంలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రజాప్రతినిధులు అందరు ఉద్యమకారుల సంక్షేమం కోసంఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమకారులు నూనె రాజేశంచంద్రకళ బత్తుల శంకర్ కల్వల శంకరయ్య గుడిపాతి దామ సదయ్య నూనె మల్లీశ్వరి దొంకెన రవీందర్ కంకటి శ్రీనివాస్ మంద భాస్కర్ జక్కుల మల్లయ్య ఎదురుమట్ల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి





కరీంనగర్ టౌన్, మే 12(తెలంగాణ పత్రిక):నగరంలోని 11 వ డివిజన్ గౌతమ్ నగర్ లో సుడా నిధులు 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. స్థానిక మాజీ కార్పొరేటర్ ఆకుల నర్మద నర్సన్న, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నెల్లి నరేష్ స్థానిక ప్రజల కోరిక మేరకు ఈ పనులు చేపట్టడం జరిగిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. పద్మనగర్ బైపాస్ రోడ్డ కు సమీపంలో ఉన్న ఈకాలనీలో వర్షాకాలం వస్తే ముంపుకు గురై బురదమయంగా నడువలేకుండా తయారవుతుందని ఇండ్లలోకి నీరు చేరడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని మా దృష్టికి తీసుకు వచ్చారని వర్షాకాలం ప్రారంభం అయ్యేవరకు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టరును ఆదేశించామని నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్టల లింగన్న, వడ్లకొండ సంపత్, చంద్రయ్య, అంజయ్య, మున్నక్క, విజయ, దీటు రాజేంద్ర ప్రసాద్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### చర్లపల్లి జైల్లో ఖైదీల పాటలు పోటీల ముగింపు కార్యక్రమానికి హాజరైన మంత్రి శ్రీధర్ బాబు ,పరమేశ్వర్ రెడ్డి,



మేడ్చల్ జిల్లా (ప్రతినిధి / ఉప్పల్ మే 12 ( తెలంగాణ పత్రిక ) ఖైదీల సత్ప్రవర్తన కు జైళ్ల అధికారులు అంకితభావంతో పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఖైదీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జైళ్లలోని ఖైదీలకు పాటల పోటీలు చర్లపల్లి సెంట్రల్ జైల్లో జరిగాయి. పాటల పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటి పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తో పాటు ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు ప్రదీప్ యాదవ్ ,చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ,రాష్ట్ర జైళ్ల శాఖ డిజి సౌమ్య మిశ్రా ,ఐజీలు వై. రాజేష్ ,మురళి బాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో చర్లపల్లి జైల్ సూపర్ డెంట్ నవాబు శివకుమార్ గౌడ్, వరంగల్ రేంజ్ డీఐజీ సంపత్, చర్లపల్లి ఖైదీల వ్యవసాయ క్షేత్రం సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, మాజీ సూపరిండెంట్లు దివాంచంద్రం, మాజీ డిఐజి ఎమ్మార్ భాస్కర్, కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి , సీతారాం రెడ్డి, సింగి రెడ్డి వెంకట్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి



గరిడేపల్లి:మే12(తెలంగాణ పత్రిక):మండలంలో వివిధ గ్రామాలలో నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు పంపిణీ చేయాలి అన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గరిడేపల్లి మండల భారతీయ జనతా పార్టీ యూత్ అధ్యక్షుడు నర్సింగ్ వినయ్ మాట్లాడుతూ వివిధ గ్రామాలలో ఎంతోమంది నిరుపేదలు ఉన్నారు వాళ్ళు ఇల్లు కట్టుకునే సోమత లేక వాళ్ళు పూరి గుడిసెలు నివసిస్తున్నారు. వర్షాలు పడుతున్నప్పుడు పై కప్పు మీద పట్టాలు కప్పుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఇల్లు లేని వాళ్ళు అద్దెలకు ఉంటూ కూలి పని చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. నిరుపేద మహిళలు భర్తను కోల్పోయి వితంతువులగా మిగిలిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతున్నారు. ఇండ్ల స్థలం ఉండి కూడా ఇండ్లు కట్టుకొని నిరుపేదలకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసింది ప్రతి మండలానికి 600 నుండి 700 వరకు ఇండ్లను మంజూరు చేస్తుంది, ప్రతి గ్రామానికి 20 నుండి 30 వరకు మంజూరు కానున్నాయి. ఇందులో భాగంగా అస్తులు, ఇండ్లు ఉండి ఇతర స్థలాలలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. నిరుపేదలకు ఇండ్లు అందకుండా గ్రామాలలో కొందరు వ్యక్తులు పలుకుబడిని ఉపయోగిస్తున్నారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టాలని అధికారులను కోరుతున్నారు.

## సమస్యలకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలి

### జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 12 (తెలంగాణ పత్రిక):ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 49 ఫిర్యాదులు, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నాగ రాజమ్మ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘించిన నిందితులకు జైలు శిక్ష



నర్సంపేట మే 12 (తెలంగాణ పత్రిక) నాటు సారా నిర్మూలనకై నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నిరంతరం దాడులు నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి దాడులలో భాగంగా చెన్నారావుపేట మండలం లోని తండా గ్రామంలో దాడులు నిర్వహించగా గ్రామానికి చెందిన తేజవత్ కట్టమ్మ, తేజవత్ మన్ని , అనే మహిళలు గతంలో తహసిల్దార్ ఎదుట బైండోవర్ అయినప్పటికిని తమ ప్రవర్తనలో మార్పు రాకుండా తిరిగి నాటు సారా అమ్ముతూ అధికారులకు పట్టు పడగా నర్సంపేట ఎక్సైజ్ అధికారులు వారిపై కేసులు నమోదు చేసి తాసిల్దార్ ఎదుట హాజరు పరచినారు. చెన్నారావుపేట తహసిల్దార్ ఫణి కుమార్ వారికి జరిమానాజరిమానా కట్టడంలో విఫలమైనందున ఈరోజు తాసిల్దార్ ఆదేశాల మేరకు వారిని నర్సంపేట మహిళా జైలులో రిమాండ్ చేయడం జరిగింది. ఈ దాడులలో ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి ఎస్సై శార్వాణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.బైం డోవర్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలువివిధ నేరాలకు పాల్పడుతూ సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే నేరస్తులను బైండోవర్ చేయడం జరుగుతుంది. ఇట్టి బైండోవర్ కాలపరిమితి కాలపరిమితిలో ఉన్న వ్యక్తులు ఆ బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి తిరిగి నేరాలకు పాల్పడినట్లయితే భారీగా జరిమానా విధించడం లేని పక్షంలో జైలు శిక్షలు విధించడం జరుగుతుంది అని చెన్నారావుపేట తాసిల్దార్ ఫణి కుమార్ హెచ్చరించడం జరిగింది. నరేష్ రెడ్డి ఎక్సైజ్ సీఐ నర్సంపేట

## హెల్త్ వెల్నెస్ సెంటర్ ను సందర్శించిన జిల్లా వైద్యాధికారి



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 12:జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ డి ఐ ఓ సాజిదా, పిఓఎంసిహెచ్ డాక్టర్ సన జవేరియాతో కలిసి జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆస్పత్రి ఆవరణలో ఉన్న హెల్త్ వెల్నెస్ సెంటర్ ను సందర్శించారు ఈ సందర్భంగా ఈ హెల్త్ వెల్నెస్ సెంటర్లో ఉద్యోగులకు ఎంప్లాయ్ హెల్త్ స్కీం ద్వారా అందుతున్న సేవలు, పెన్షనర్స్ కి, జర్నలిస్టులకు ఈ హెల్త్ వెల్నెస్ సెంటర్ ద్వారా అందుతున్న అవుట్ పేషెంట్ విభాగము సేవలను, లాబరేటరీ పరీక్షలకు సంబంధించిన వివరాలను, వారికి ఇస్తున్న మందుల వివరాలకు సంబంధించిన ఫార్మసీ రికార్డ్ ని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన పెన్షనర్స్ ని, ఉద్యోగులను, జర్నలిస్టులను కలిసి మాట్లాడి ఈ హెల్త్ వెల్నెస్ సెంటర్ కి సంబంధించిన సేవలు అందుతున్న వివరాలను తెలుసుకొని ఈ హెల్త్ వెల్నెస్ సెంటర్ ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## క్రికెట్ ఆఫ్ సింగరేణి ఎగ్జిక్యూటివ్ టోర్నమెంట్ 2024 విజేత బెల్లంపల్లి రీజియన్ టీం





కొత్తగూడెం టౌన్ మే 12( తెలంగాణ పత్రిక)తేదీ. 11.05.2025 న కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ నందు గల ప్రొఫెసర్ జయశంకర్ (గ్రౌండ్) నందు ఇంటర్ రీజనల్ ఎగ్జిక్యూటివ్ క్రికెట్ టోర్నమెంట్ (క్రికెట్ ఆఫ్ సింగరేణి ఎగ్జిక్యూటివ్ టోర్నమెంట్) ఫైనల్ మ్యాచ్ కొత్తగూడెం రీజియన్ టీం తో బెల్లంపల్లి రీజియన్ టీం తలపడ్డాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన కొత్తగూడెం రీజియన్ టీం 20 ఓవర్లకు 09 వికెట్లు కోల్పోయి 129 పరుగులు లక్ష్యాన్ని నిర్దేశించాక బెల్లంపల్లి రీజియన్ టీం 05 వికెట్లు కోల్పోయి 130 పరుగులు సాధించి విజయం సాధించింది. గత సంవత్సరంలో కూడా బెల్లంపల్లి రీజియన్ టీం ఈ ఎగ్జిక్యూటివ్ టోర్నమెంట్ లో గెలుపొందింది మరియు 2024 సంవత్సరంలోనే ట్రోఫీ కూడా విజేతగా నిలిచి రెండు పర్యాయాలు విజేత నిలిచింది, 2025 సంవత్సరంలో నిర్వహించే టోర్నమెంట్ లో కూడా విజేతగా నిలిచినట్లయితే క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీ ని మూడు పర్యాయాలు గెలిచిన టీంగా అర్హత పొంది (ట్రోఫీని అందుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డైరెక్టర్ (ఈ %&% ఎం) డి సత్యనారాయణ రావు పాల్గొని విన్నర్స్ మరియు రన్నర్స్ టీం లకు బహుమతులను బహూకరించారు అలాగే సీనియర్ ఎగ్జిక్యూటివ్ టీం ల పోటీల యందు కూడా బెల్లంపల్లి రీజియన్ టీం గెలుపొందింది. రన్నర్ అఫ్ టీం గా కొత్తగూడెం రీజియన్ టీం నిలిచారు అలాగే మహిళా ఎగ్జిక్యూటివ్ టీంలలో కొత్తగూడెం ఏరియా మహిళా ఎగ్జిక్యూటివ్ విజేతగా నిలవగా బెల్లంపల్లి మహిళా ఎగ్జిక్యూటివ్ టీం రన్నర్స్ గా నిలిచింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తో పాటు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు జిఎం (సిపిపి) మనోహర్ , కొత్తగూడెం ఏరియా ఎస్. ఓ. టు జిఎం జీవి కోటిరెడ్డి, కమిటీ మెంబర్ పాలడుగు శ్రీనివాస్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బడిబాటలో ఉపాధి పనుల వద్ద తల్లిదండ్రుల సమావేశం-బడిబాట పట్టిన ఉపాధ్యాయులు

చిన్నశంకరంపేట: మే 13 (తెలంగాణ పత్రిక )తల్లిదండ్రుల సమావేశంలో భాగంగా బడిబాట కింద సోమవారం చిన్నశంకరంపేటలో ఉపాధి హామీ పనులు చేస్తున్న చోటుకు వెళ్లి ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలపై అక్కడి కూలీలకు జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీప్తా రాథోడ్ అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాసులు, అటల్ టింకరింగ్ ల్యాబ్, కంప్యూటర్ విద్య వంటి ఆధునాతనమైన సౌకర్యాలు ప్రభుత్వం కల్పించిందని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవద్దని, ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా, ప్రభుత్వ పాఠశాలలోని చక్కటి సౌకర్యాలు ఉన్నాయని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలరాజు, వినయ్ కుమార్, రతన్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వనపర్తి జిల్లా,మే12 చిన్నంబావి మండల తెలంగాణ పత్రిక:చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలో ఆదివారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొప్పునూర్ గ్రామానికి చెందిన 2006-07 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ముందుగా ఉపాధ్యాయులను వేదికపైకి ఆహ్వానించి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేపట్టారు.అనంతరం దివంగతులైన ఉపాధ్యాయులు పుల్లయ్య,బాలస్వామి గౌడ్,రాములు,విద్యార్థులు బి.మహేష్,డి.మహేష్ ల ఆత్మ శాంతి కలగాలని ఒక్క నిమిషం మౌనం పాటించారు.ఆ తర్వాత పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరుగా వేదికపై తమ అనుభవాలు పంచుకున్నారు..దాదాపు పంతొమ్మిది సంవత్సరాల తర్వాత క్లాస్మేట్స్ అందరూ కలవడం చాలా సంతోషంగా ఉందని తిరిగి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఆ రోజుల్లో చదువులు చాలా బాగా ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలలో చదివిన మేము నేడు ఉన్నత స్థాయిలో ఉన్నామని అందుకు అనుక్షణం వెన్నుతట్టి ప్రోత్సహించారని విద్యార్థులు మాట్లాడారు.ఆనాటి గోల్డెన్ డేస్ మళ్ళీ రావని కనీసం అప్పటి గుర్తులనైనా మరొక్కసారి నెమరువేసుకోవాలని ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.విద్యార్థుల అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ పదవ తరగతి పూర్తి చేసుకుని 19 సంవత్సరాలు గడచిన నేటికి మమ్మల్ని పిలిచినందుకు సంతోషంగా ఉందని హర్షం వ్యక్తపరిచారు.అయితే ఆ రోజుల్లో ఈ గ్రామానికి రావాలంటే కనీసం బస్సు సౌకర్యాలు సరిగ్గా లేవని,కనీసం రోడ్లు కూడా సరిగ్గా ఉండేవి కావని అయినా కూడా విద్యార్థుల చదువే తమకు ముఖ్యమని ఎన్నో ప్రయాసలకోర్చి విద్యనందించినందుకు, మా విద్యార్థులు నేడు ఇలా గొప్ప స్థాయిలో ఉండడం చాలా సంతోషాన్ని కలిగించిందని మాట్లాడారు.ఆనాటి విద్యార్థులు ఎంతో క్రమశిక్షణ కలిగి చెప్పిన ప్రతి అంశాన్ని శ్రద్ధగా చదివేవారని ఇలాంటి శిష్యులు ఉన్నందుకు గర్వపడుతున్నామన్నారు.అయితే





పాఠశాల శిథిలావస్థకు చేరడం చూసి ఉపాధ్యాయులు కొంత విచారం వ్యక్తపరిచారు.ఆరోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య చాలా ఉండేదని నేడు తగ్గిపోయింది అని అందుకు ఎన్నో కారణాలున్నాయన్నారు.సరే ఏది ఏమైనా ఇలా అందరూ ఇన్నేళ్ల తర్వాత రియూనియన్ ఏర్పాటు చేసి అందరూ కలవడం చాలా బాగుందన్నారు.అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు.ఇలా ఒకే వేదికపై అందరూ మిత్రులు కలిసి ఆనందం గా ఉల్లాసంగా గడిపారు.మిత్రులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు..కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యం,కె.కాంతారెడ్డి,దానయ్య,రవికుమార్,సుదర్శన్ గౌడ్,మేధా దక్షిణామూర్తి,శ్రీనివాస్ ఆర్యా,అటెండర్ రామచంద్రయ్య,మరియు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి ఉత్సవ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మల్యాల మండలం తెలంగాణ పత్రిక మే 12....పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ఆలయ ఈవో శ్రీకాంత్ రావు , సూపరిండెంట్లు సునీల్ కుమార్, హరిహర నాథ్, స్థానాచార్యులు కపిందర్, ఉప ప్రధానార్చకులు చిరంజీవి స్వామి ల తో కలిసి ఆదివారం కరీంనగర్ లోని ఆయన నివాసం లో కలిసి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు. అనంతరం హనుమాన్ జయంతి ఉత్సవ పోస్టర్ ను ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం చేతుల మీదుగా ఆవిష్కరించారు. తదుపరి స్వామివారి ప్రసాదాన్ని అందచేసి ఆశీర్వదించారు.



# స్మశానవాటిక సుందరీకరణ పనులును ప్రారంభించిన కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్



సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 12 తెలంగాణ పత్రిక :కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతోకార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్ ఆధ్వర్యంలో ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ లో హస్మత్ పేట్ గౌడ్స్



స్మశానవాటిక సుందరీకరణ పనులును కోటి రూపాయలుతో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శంకుస్థాపన చేసి పనులును ప్రారంభించారు.

# సీఆర్ పీఎఫ్ జవాన్ ఆర్కే మేఘనాథ్ అంతః క్రియల్లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**- జవాన్ పాడే మోసి వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 12 :-బోథ్ నియోజకవర్గం లోని బజార్ హత్నూర్ మండలం లో గల జాతర్ల గ్రామానికి చెందిన ఆర్కే మేఘనాథ్ సీఆర్ పీఎఫ్ జవాన్ జార౦డ్ లో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సోమవారం రోజు వారి స్వగ్రామం జాతర్లలో జరిగిన అంతః క్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జవాన్ మేఘనాథ్ భౌతికకాయానికి పూల మాల వేసి నివాళులర్పించారు. జవాన్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబానికి దూరంగా వెళ్లి దేశ సేవ చేసే అవకాశం దొరకడం అదృష్టమని అనారోగ్యంతో జవాన్ మేఘనాథ్ చనిపోవడం బాధాకరమని ఆ దేవుడు మేఘనాథ్ ఆత్మకి శాంతిచేకూరాజేయలని కోరారు. మేఘనాథ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. గిరిజన శాఖ ద్వారా కుటుంబానికి న్యాయం జరిగిలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విజయవంతం కొనసాగుతున్న బొజ్జన్న బువ్వ కార్యక్రమం

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 12 :-ఉట్నూర్ మండల కేంద్రం లో గల ఐటీడీఏ ఎదురుగ గత మూడు నాలుగు సంవత్సరాల నుండి బజ్జు అన్న బువ్వ కార్యక్రమం. విజయవంతంగా కొనసాగుతుంది. వివిధ సమస్యలతో దూర ప్రాంతాల నుంచి వచ్చే గిరిజన లకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగకరంగా ఉందని టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మొహమ్మద్ ముబీన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇక్బాల్,ఖానాపూర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అరకిల పరమేశ్వర్ ,దంతానపల్లి పల్లి గ్రామ అధ్యక్షులు మహమ్మద్ షరీఫ్,ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కొరంగే అక్షయ తదితరులు పాల్గొన్నారు.



# కొండపాకలో లబ్దిదారులకు పారదర్శకంగా రేషన్ బియ్యం పంపిణీ...

**- నా పై కక్ష పూరితమైన ఆరోపణలు సరికావు.**

**- పరువు నష్టం దావవేయడానికి సిద్ధం..**

**- కొండపాక రేషన్ డీలర్ దాట్ల వసంత..**



వీణవంక ప్రతినిధి, మే 12( తెలంగాణ పత్రిక)వీణవంక మండలం కొండపాక గ్రామంలో పిడిఎఫ్ బియ్యం 1 తారీఖు నుండి 15వ తారీకు వరకు ప్రతి నెల రెగ్యులర్ గా గ్రామంలోని లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని డీలర్ వసంత పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పక్కన ఉన్న గ్రామాలన్నీ, బియ్యం పంపిణీ చేసిన చేయకపోయినా కొండపాక గ్రామంలో ప్రతిసారి అందుబాటులో ఉంటూ బియ్యం అందజేసే కార్యక్రమంలో కొండపాక గ్రామం ముందుంటుందన్నారు. 8 వ తేదీనాడు పిడిఎఫ్ బియ్యం కొండపాకలో దిగుమతి చేసుకొని, అదే రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు బియ్యం పంపిణీ చేశానని అన్నారు. అలాగే ముందు రోజున మా బంధువుల పెళ్లి ఉన్నందున ఉండలేకపోతున్నా అని గ్రామస్తులకు తెలియజేసినని, మరుసటి రోజు మా బంధువుల మ్యారేజ్ ఉంటే, ఆ మ్యారేజ్ కి వెళ్లి రావడం జరిగిందన్నారు. మళ్లీ 11వ తేదీన పొద్దున నుండి సాయంత్రం వరకు పిడిఎఫ్ బియ్యం అందించడం జరిగిందని మాట్లాడారు. ఒంటరి మహిళను అని చూడకుండా,కొంతమంది కావలసుకొని, నామీద అసత్యపు ప్రచారాలు చేస్తూ, ఆందోళనలోపు గురి చేస్తున్నారన్నారు. పిడిఎఫ్ బియ్యం మాకున్న సర్క్యులర్ ప్రకారం పోయవలసిన తేదీల్లో పంపిణీ చేయడం మా బాధ్యతగా, ప్రతి నెల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మొత్తం పంపిణీ లిస్ట్ కూడా ఇవ్వడం జరుగుతుందని, మీడియా ద్వారా డీలర్ వసంత మాట్లాడారు.గతంలో గాని, ఇప్పుడు గాని ,ఎవరు ఎలాంటి ఇబ్బంది పడలేదని, కొంతమంది మాత్రమే నామీద కక్షపూరితమైన, విషపు అసత్యపు ఆరోపణలు చేయడం జరుగుతుందని, ఇది సరికాదని వారు హెచ్చరించారు.నా మీద అసత్యపు ఆరోపణలు చేసిన వారిపై తగు చర్యలు తీసుకునే విధంగా,వారిపై అవసరమైతే పరువు నష్ట ధావాకైనా వెళ్తానని డీలర్ దాట్ల వసంత తీవ్ర ఆవేదన వ్యక్తపరిచారు.

# బేతిగల్ క్రికెట్ టోర్నమెంట్‌కి బ్యాట్స్ అందజేసిన కొమ్మిడి రాకేష్ రెడ్డి...

వీణవంక ప్రతినిధి, మే 12.( తెలంగాణ పత్రిక) వీణవంక మండల బేతిగల్ గ్రామంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ కి నర్సింగాపూర్ గ్రామానికి చెందిన అతిధి డెవలపర్స్ అదినేత, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, క్రికెట్ ఆటగాళ్ల కోరిక మేరకు 7 వేల రూపాయలు అందించడం జరిగింది.బేతిగల్ గ్రామ యువత రాకేష్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి మే 12 ( తెలంగాణ పత్రిక)అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగాజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణుతోకలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి పట్టణం శాంతి నగర్ కు చెందిన రాజమణి చందపల్లి శివారులో గల సర్వే నెంబర్ 645 లో 100 చదరపు గజాల భూమి ప్రభుత్వం తమకు కేటాయించిందని, అక్కడ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు తమకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు .ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్ పల్లి గ్రామానికి చెందిన



రాజు సర్వే నెంబర్ 113ఏ/1 లో ఉన్న ఎకరం 3 గుంటల భూమి తన తండ్రి పేరు మీద ఉందని, తెల్ల కాగితాలపై సంతకం తీసుకొని తన తండ్రి భూమి అక్రమంగా పట్టా చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ను దర్శించుకున్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్...

వేములవాడ, మే, 12, తెలంగాణ పత్రిక.వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి నీ దర్శించుకున్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికినారు. ఆలయంలో కోడె మొక్కు చెల్లించుకొని స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కళ్యాణమడపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం ఇచ్చారు.ఆలయ ఈఓ కె వినోద్ శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదంఅందజేశారు.



# విద్యార్థుల కోసమే వేసవి శిబిరాలు: డీఈఓ

సంగారెడ్డి మే 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... విద్యార్థుల కోసమే వేసవి శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆదర్శ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లి లోని వేసవి శిబిరంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతుల కార్యక్రమం, సోమవారం నిర్వహించారు. వేసవి శిబిరం అనేది విద్యార్థుల కోసం పెట్టామని డివో మాట్లాడారు. ప్రతి విద్యార్థి చదువు పట్టుదల ఆటలు అన్నింటిలోనూ ఆరితేరి ఉంటే కానీ చదువులో పట్టుదల వస్తుందని ఆయన తెలిపారు. అలాంటప్పుడు వేసవిశిబిరం ప్రతి చూపిన విద్యార్థులకు బహుమతులు కూడా లైన్స్ క్లబ్ వారు అందజేయడం అభినందనీయమని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి వేసవి శిబిరంలో పట్టుదల నేర్చుకుని మంచి చదువుకొని ముందంజలో



ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విద్యాసాగర్, లైన్స్ క్లబ్ సభ్యులు వెంకటేశం, రామప్ప పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంఈవో ఎర్ర లక్ష్మి**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 12వేసవిలో సమయాన్ని వృథా చేసుకోకుండా శిక్షణ ద్వారా విద్యార్థులు భవిష్యత్‌లో రాణించ వచ్చనే సంకల్పంతో వేసవి శిక్షణ తరగతులను నిర్వహిస్తుందని ఆలేరు మండల విద్యాశాఖాధికారి ఎర్ర లక్ష్మి తెలిపారు.ఈ నెల 15 తేదీ నుండి 15 రోజుల పాటు 6వ తరగతి నుండి 9వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు.ఇండోర్ అవుట్ డోర్ క్రీడలు, స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖనం విభాగాలలో శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు.ఆలేరు మండలంలో మూడు కేంద్రాలను ఏర్పాటు చేశా రు.1.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు ప్రధానోపాధ్యాయులు మంజుల 9505932828, 2.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలనుపాక ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్ 8977595814, 3.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల షారాజీపేట ప్రధానోపాధ్యాయుల జ్యోతిరాజు 9849190834,వేసవి శిక్షణ తరగతుల్లో పాల్గొనే విద్యార్థులు పై పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామం నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**- కాంగ్రెస్ పార్టీ లో చేరిన సుమారు 100 మంది బీజేపీ,బిఆర్ఎస్, బీఎస్పీ నేతలు.**
**- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**

వేములవాడ, మే,12, తెలంగాణ పత్రికవేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అనంతరం మాట్లాడుతూ వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్నాం.నేటి నుంచి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులే ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలి.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో ముందుకు పోతుంది.ముఖ్యమంత్రి ఆర్థికంగా చితికిపోయిన రాష్ట్రాన్ని అన్ని రకాలుగా సరిదిద్దుతూ రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద ధనికా తేడా లేకుండా ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం.ప్రభుత్వంలో మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం, 500 సిలిండర్, 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాల అమలు చేస్తూ ముందుకు పోతున్నాం.ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం. పరిధిలో 4696 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది.వేములవాడ నియోజకవర్గం లో సాగునీటి ప్రాజెక్టుల పనితీరు శరవేయంగా కొనసాగుతుంది.మొన్నటి రోజున మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ నుండి నీటిని దిగువ విడుదల చేసుకున్నాం.ఎడమ కాలువ పూర్తి చేసుకుని నిమ్మ పెల్లి వరకు నీళ్లు ఇచ్చే ప్రక్రియ చేపడతాం.తద్వారా నియోజకవర్గంలో పాటు ఎగువన భూగర్భ జలాలు ఇంకిపోకుండా తాగునీటికి సాగునీటికి ఇలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుంది.గత పది సంవత్సరాలుగా జరగని అభివృద్ధి పనులను ప్రజా ప్రభుత్వంలో చేసుకుంటూ ముందుకు పోతున్న.అభివృద్ధిలో ఆటంకాలు సృష్టించాలనుకునే వారికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా.మీ ఆలోచనలకు మీ సూచనలకు అనుగుణంగా ముందుకు పోవడానికి సిద్ధంగా ఉన్నాం.రాజకీయాలకు,పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందాంగత ప్రభుత్వం ధనిక రాష్ట్రం అని చెప్పి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది.వారి పాలన తీరు పైన పటరం లోన లోటరం అన్నా చెందగా ఉండేది.గత ప్రభుత్వం రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని చేయలేదు.రాజన్న ఆలయ అభివృద్ధిలో ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ముందుకు పోతున్నాం.రాజన్న భక్తులకు శీఘ్రంగా దర్శనం కలిగేలా ఆలయాన్ని విస్తీర్ణం చేస్తున్నాం.రోడ్డు వెడెల్పు కు సంబంధించి 47 కోట్ల పరిహారం ఇప్పటికే మంజూరి అయ్యి కలెక్టర్ ఖాతాలో జమ అయ్యింది.రోజు రోజుకు పెరుగుతున్న రాజన్న భక్తులను దృష్టిలో పెట్టుకొని ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం.శృంగేరి పీఠం వారి అనుమతులు తీసుకొని ఆలయ అభివృద్ధి చేపడుతున్నాం. ప్రభుత్వం తరఫున ప్రతి అంశాన్ని బయట ప్రపంచానికి తెలిసేలా చేస్తున్నాం.విస్తరణ పనులు జరిగే సందర్భాల్లో భక్తులకు జరిగే దర్శనాలు భీమేశ్వర ఆలయంలో ఏర్పాటు చేస్తున్నాం దేవాలయానికి సంబంధించి పూజా కార్యక్రమాలు ఉదయం నుండి రాత్రి వరకు యధావిధిగా జరుగుతాయి.మీ సూచనలు సలహాలు తీసుకొని ముందుకు పోతున్నాం.ప్రజలు,ప్రముఖులు, అనువంశిక అర్చకులు, వివిధ రాజకీయ పార్టీల వారు చెప్పిన సూచనలు సలహాలు



తీసుకున్నాం.రాజన్న భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి రాజకీయాలకు తావు లేకుండా ముందుకు పోతున్నాం.రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ విషయంలో మీరు చెప్పే సూచనలు సలహాలను ప్రభుత్వం తప్పకుండా వింటుంది.అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుంది.

## ఆర్మీ సైనికులకు లక్షరూపాయలు అందజేసిన బీర్ల అయిలయ్య కుమారుడు బీర్ల శివమణి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 12 ఆర్మీ సైనికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుమారుడు బీర్ల శివమణి లక్ష రూపాయలు సహాయం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సమక్షంలో అందజేశారు.చిన్నప్పటి నుండి తన కిడ్డి బ్యాంక్ లో దాచుకున్న లక్ష రూపాయలు తన తల్లి బీర్ల అనిత గారితో కలసి సోమవారం రోజు కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు.దీంతో కలెక్టర్ కార్యాలయం లో ఉన్న అధికారులు,అందరూ సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చిన్న తనంలోనే ఇంతటి సేవ గుణం బీర్ల శివమణి కి ఉండటం తో కలెక్టర్ హనుమంత రావు శాలువా కప్పి అభినందలు తెలిపారు.

## ప్రముఖ పలమనాల జస్ట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ కు వీసా హెల్త్ ఎక్స్ పురస్కారం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:- 12నిజామాబాద్ నగరానికి చెందినప్రముఖ వైద్యులు, శ్రీ విష్ణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత బొడ్డుల రాజేంద్ర ప్రసాద్ విస్సా హెల్త్ ఎక్స్ పురస్కారం అందుకున్నారు. ఆయన అందిస్తున్న ఉత్తమ వైద్య సేవలను గుర్తించిన రాజ్ న్యూస్ విస్సా హెల్త్ ఎక్స్ పురస్కారానికి ఎంపిక చేసింది. హైదరాబాద్ లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, సీతక్కలు డాక్టర్ రాజేంద్రప్రసాద్ కు ఈపురస్కారాన్ని అందజేసి అభినందించారు. విస్సా హెల్త్ ఎక్స్ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని డాక్టర్ రాజేంద్రప్రసాద్ చెప్పారు. మరింత ఉత్సాహంతో ప్రజలకు ఉత్తమ వైద్య సేవలను అందజేస్తానని ఆయన తెలిపారు.

# గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

**- ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ.**

ఏటూరునాగారం(ములుగు) మే12 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్థాపర్:ఏటూర్ నాగారం ఐటీడీఏ సమావేశమందిరంలోనిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకుప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్ర ఐ.ఏ.ఎస్. ఐటిడిఏ ఏటూరునాగారంఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చినగిరిజనులు13దరఖాస్తులు.చిత్ర మిశ్ర ఐ.ఏ.ఎస్, ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది.1.ఆకులవారి ఘనపురం గ్రామమ ఏటూర్ నాగారం మండల్ ములుగు జిల్లా నుండిఐ.టి.డి.ఏ ద్వారా ఏదైనా ఉపాది కల్పించుట గూర్చి విన్నపము2.ఆకులవారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా నుండి బ్యాంకు నుండి సబ్సీడి లోను ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.3.అల్లం వారి ఘనపురం గ్రామం ఏటూరునాగారం మండల్ ములుగు జిల్లా నుండి సుబ్సీడిఇప్పించుట గూర్చి రకాస్తు చేసినార4.గిరిజన సంగ నాయకులు మన సెంట్రల్ యునివర్సిటి లో స్కూల్ ఆఫ్ హెల్త్ సెన్సెస్ (మదికల్ ఫైనాన్స్) ను ప్రరంబించుటగూర్చి దరకాస్తు చేసినారు. 5.మేడారం గ్రమం తాడ్వాయి మండల్ ములుగు జిల్లా నుండి 2022 సంవత్సరం లో గుడి పెయింటింగ్ జిఎస్టీబిల్స్ ఇప్పించుట గూర్చిదరకాస్తు చేసినారు.6.తొండ్యాల లక్ష్మి గ్రామం మంగపేట మండల్ ములుగు జిల్లా నుండి ఎమ్ ఎస్ ఎమ్ పెయింటింగ్ యూనిట్ మంజూరి చేయుట




గూర్చిదరకాస్తుచేసినారు.7.కన్నాయి గూడెం మండల్ ములుగు జిల్లా నుండి కన్నాయి గూడెం మండల కేంద్రం లో ఎమ్ ఆర్ ఓ ఆఫీస్ పక్కన అక్రమంగా నిర్మిస్తున్న రెండు బౌహులఅంతస్తు బిల్లింగ్ లను కుల్చుట గూర్చి దరకాస్తు చేసినారు.8. మహబూబాబాద్,వరంగల్ జిల్లా నుండి ఏజెన్సి సర్టిఫికేట్ లపై డి ఎల్ ఎస్ సినిర్వహించి జేన్యునిటి ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.9.మంచిర్యాల జిల్లా నుండినాబదిలీపైఅవకతవకలు జరిగాయి. అవకతవకలు చేసినటువంటి (డి.డి)ఏటూర్ నాగారంపైచెర్యలుతీసుకోగలరని దరకాస్తు చేసినారు.10. జిల్లాఅద్యక్షులుమరియుప్రదాన కార్యదర్శి తెలంగాణ ఆదివాసిగిరిజనసంఘం(అనుబందం) ములుగు జిల్లా కమిటీ,పొడుభూముల పట్టాలు ఉన్న వ్యవసాయ భూములలోబోర్లువేసుకోవడానికిఅనుమతి ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.11. టేకుల గూడెం గ్రామవాజేడు మండల్




ములుగు జిల్లా నుండి ఏదైనా ఉద్యోగంఇప్పించుట గూర్చి దరకాస్తుచేసినారు.12.జనగాం జిల్లా నుండి 2017-2018 సంవత్సరం లో సీఆర్టీ జీతాలు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు13. ఎల్బీ.నగర్ గ్రామం గోవిందరావ్ పేట మండల్ ములుగు జిల్లా నుండి ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.ఈ కార్యక్రమం లో వై.పోచం డిప్యూటి డైరెక్టర్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం వి. శ్రీనివాస్ ఆఫీస్ మేనేజర్ ఐ. టి. డి. ఏ ఏటూరునాగారం ఆర్. మహేందర్డిప్యూటీడి.ఎం.హెచ్. ఓ ఐ. టి.ఏఏటూరునాగారం ఎస్. జెగన్ మోహన్ రెడ్డి ప్రిన్సిపాల్ ఆర్ ఐ టి ఐ ఏటూరునాగారం. శిరీష్ ఈఈ టీడబ్లు ఐ. టి. డి. ఏ ఏటూరునాగార ఈ.ప్రభాకర్ ఎన్.పీ.డీ.సీ.ల్ ఏఈ ఐ. టి. డి.ఏఏటూరునాగారం .మరియు సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

## తెలంగాణ పత్రిక కథనానికి స్పందించిన అధికారులు..



**- మంచినీటి పైప్లైన్ పనులు ప్రారంభం..**

వీణవంక ప్రతినిధి, మే 12.( తెలంగాణ పత్రిక వీణవంక మండల కేంద్రంలో మంచినీటికి ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు అని శీర్షికపై తెలంగాణ పత్రిక లో సోమవారం ప్రచురితం కాగా, వెంటనే స్పందించిన అధికారులు సోమవారం మంచినీటి పైప్లైన్ పనులను ప్రారంభించారు. తెలంగాణ పత్రిక కథనానికి స్పందించిన అధికారులకు, తెలంగాణ పత్రిక రిపోర్టర్ కు కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అంబేద్కర్ స్టడీ సర్కిల్ ప్రాంగణంలో ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు...

సంగారెడ్డి మే 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... సంగారెడ్డిలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ప్రాంగణంలో ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు జరుపుకోవడం జరిగినది. బుద్ధుని జ్ఞాన బోధన ద్వారా సమాజంలోని అస్పృశ్యత వ్యత్యాసాలు వివక్షతలను తొలగించి సమ సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వాములు కావాలని బుద్ధిని యొక్క పంచశీలాలు అష్టంగా మార్గాలను అనుసరిస్తే ప్రతి ఒక్కరూ జ్ఞాన సంపన్నులు, అవుతారని ఆయన కోరారు. గొప్ప విద్యావంతులు అవుతారని అంబేద్కర్ ఆశించి, అనుసరించారు. కావున ఇట్టి సమాజంలో అంబేద్కర్ చెప్పిన మార్గంలో నడిచి పంచశీలాలు అష్టంగా మార్గాలను అనుసరిస్తే తప్ప విద్యావంతులు కాలేరని ఆయన చెప్పడం జరిగినది కాబట్టి మనందరం కలిసి కట్టుగా ఉండి అంబేద్కర్ చెప్పిన విధానాన్ని పాటించాలని కోరడమైనది. బుద్ధుడు యొక్క మార్గం ఆయన చెప్పినటువంటి సారాంశం బుద్ధుని జ్ఞాన బోధనతో సమాజంలో మార్పు వస్తుందని వ్యత్యాసాలు వివక్షతలను తొలగించి సమాజానికి సేవ చేసే మార్గంలో ఉండాలని వృద్ధుని యొక్క ప్రతిజ్ఞ ఉన్నదని మనము రోజు




జ్ఞాపకం చేసుకుంటూ ఉండాలని ఆయన చూపారు. అలాంటప్పుడు అంటరానితనం అస్పృశ్యత వంటి వ్యత్యాసాలు ఉండకుండా సమానంగా జ్ఞాన సంపన్నులు గొప్ప విద్యావంతులు కావాలని అంబేద్కర్ ఆశించిన మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. అంబేద్కర్ బుద్ధుని మార్గంలో నడిచి కోరుకున్నారు కాబట్టి ఇట్టి కార్యక్రమంలో మనం కూడా అదే మార్గాన్ని కోరుకొని ముందుకు నడవాలని కోరుకుంటున్నాం. ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ స్టడీ




సర్కిల్ డైరెక్టర్ పి రామారావు, గౌరవ సభ్యులు కోటయ్య, నాగయ్య, మొగులయ్య, సుధాకర్, ప్రశాంతి, మరియు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు దుర్గాప్రసాద్, ఎక్స్ ఎంపీపీ అశోక్, ఆపద్బాంధవ, రవీందర్, ప్రభాకర్, శ్రీలత, ప్రసాద్, బస్వరాజ్, హరికృష్ణ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది..

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎఎంసి చైర్మన్



వెల్గటూర్ మే 12(తెలంగాణ పత్రిక)ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని కొత్తపేట,గుల్లకోట,పాతగుడూర్ రాజారాంపల్లి ,గోడిశెలపెట్ గ్రామాలలో ,ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు



అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు వడ్ల కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి సందర్శించారు, ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కొనుగోళ్ల విషయంలో రైతలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని,కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని ఆమె అధికారులను కోరారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి,డైరెక్టర్లు మహిపాల్ రెడ్డి,సంజీవ్,సత్యనారాయణ,పోలోజ్ శ్రీనివాస్, శ్రావణ్,మహేష్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు , తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:- 12నగరంలోని జిల్లా పరిషత్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మూడో టౌన్ ఎస్సై హరిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని హమాల్ వాడికి చెందిన బీటెక్ విద్యార్థి మందుల ఆకాష్(21) ఆదివారం రాత్రి తన స్నేహితుడు దీపక్ ఇంట్లో శుభకార్యంలో పాల్గొన్నాడు. తిరిగి అర్ధరాత్రి ఖలీల్‌వాడి వైపు వెళ్తుండగా.. జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట ఆటో ఢీకొట్టింది. దీంతో ఆకాష్ తలకు బలమైన గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని జీజీహెచ్‌కు తరలించారు.



# ప్రజావాణికి 121 ఫిర్యాదులు...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:-12ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 121 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో ముందుండి తమ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలి

## - గుండాల పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు డిఎస్పి చంద్రభాను

కొత్తగూడెం టౌన్ మే 12 ( తెలంగాణ పత్రిక)జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా గుండాలలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఈ రోజుతో ముగిసింది.ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు డిఎస్పి ఎన్.చంద్రబాను హాజరయ్యారు.ఈ వాలీబాల్ టోర్నమెంట్లో గుండాల,ఆళ్లపల్లి,కొమరారం పోలీస్ స్టేషన్ల పరిధిలోని మొత్తం 40 జట్లు పాల్గొన్నాయి.ఈ 40 జట్లలో ఫైనల్ కు దామరతోగు మరియు చిన్న వెంకటాపురం జట్లు చేరుకున్నాయి. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఫైనల్ మ్యాచ్ నందు రెండు జట్లు హోరాహోరీగా పోరాడినాయి.రెండు జట్లలో దామతోగు జట్టు విజేతగా నిలిచింది.మొదటి స్థానంలో నిలిచిన దామరతోగుకు జట్టుకు బహుమతిగా 15000/- రూపాయలు మరియు షీల్డ్



అందజేయడం జరిగింది.చిన్న వెంకటాపురం జట్టుకు ద్వితీయ బహుమతిగా 10,000/-ల రూపాయలు మరియు షీల్డ్ అందజేయడం జరిగింది.మామకన్ను జట్టుకు తృతీయ బహుమతిగా 6000/-ల రూపాయలు మరియు షీల్డ్ ను అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా ఇల్లందు డిఎస్పి చంద్రబాను మాట్లాడుతూ ఏజెన్సీ యువత చెడు మార్గాల జోలికి పోకుండా చదువు,క్రీడలపై దృష్టి పెట్టాలి అని తెలిపారు.అసాంఘిక శక్తులకు



సహకరించవద్దని కోరారు.ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధి చెందాలని పోలీసు వారు తమ వంతు భాద్యతగా క్రీడా పోటీలు,మెడికల్ క్యాంపులు,రోడ్డులు,కమ్యూనిటీ హాళ్లు,క్రీడాస్థలాల ఏర్పాటు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించిన గుండాల సీఐ రవీందర్,యస్ఐ రవూఫ్ మరియు గుండాల సిబ్బందిని అభినందించారు.

# ఆకట్టుకున్న ఉమ్మడి జిల్లా చదరంగం పోటీలు




## - విజేతలకు బహుమతి ప్రధానం




కరీంనగర్ టౌన్, మే 12(తెలంగాణ పత్రిక) కరీంనగర్ లోని జ్యోతి నగర్ జీనియస్ చెస్ అకాడమీ లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఓపెన్,అండర్ 15 విభాగంలో నిర్వహించిన చదరంగం పోటీలకు విశేష స్పందన లభించింది. దాదాపు 100 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ చార్టెడ్ అకౌంటెంట్ రమణ మూర్తి మాట్లాడుతూ చదరంగంతో మేధాశక్తి ఏకాగ్రత పెరుగుతుందన్నారు. జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య మాట్లాడుతూ చదరంగం క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే అందుకే ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని , పాల్గొన్న గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతితో పాటు మెమొంటోలు అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో న్యూరో ఫిజీషియన్ డాక్టర్ వెంకట్ ,జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్, సృజన్ కుమార్, తాటిపల్లి సతీష్ బాబు, చీఫ్ ఆర్బిటర్ అరుణ్ ఆర్బిటర్స్ రేవిక్ ,నితిన్ ,ప్రభుచంద్ర వరుణ్ ,అభిరామ్ , శ్రీ నిజ ,స్వాతి చదరంగం క్రీడాకారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు...







## - ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన మంత్రి సీతక్క

ఏటూరునాగారం(ములుగు) మే12 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే కాకుండా ఇచ్చిన మాట కట్టుబడి ప్రతి పనిని పూర్తి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు.తాను ములుగు నియోజకవర్గంలోని ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నానని స్పష్టం చేశారు. సోమవారం మంగపేట మండలంశనగకుంటగ్రామంలో అగ్నిమాపక బాధితులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ గత సంవత్సరం జరిగిన అగ్ని ప్రమాదంలో శనిగ కుంటలోని కొన్ని కుటుంబాల వారు సర్వస్వం కోల్పోగా ఆ క్షణమే కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాధితకుటుంబాలకు వంట సామాన్లతో పాటు బట్టలను అందజేయడం జరిగిందని, 300 స్వచ్ఛంద సంస్థలతో బాధిత కుటుంబాలకు సహాయం అందించడం జరిగిందని వివరించారు. అగ్నిమాపక బాధితులు ధైర్యం కోల్పోకుండా ఆత్మవిశ్వాసం కల్పించడానికి ప్రత్యేక సహాయ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఐటిడిఏ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ముఖ్యంగా మంచినీటి ఎద్దడిని నివారించడానికి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో నేడు ప్రతి ఇంటి ఇంటికి నల్లాల ద్వారా మంచినీటిని అందించడం జరుగుతుందని, గతంలో తాను ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి భూమి పూజ చేయడం సంతోషం కలిగిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుత వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ మంచి నీటిఎద్దడిఏర్పడకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని చర్యలు తీసుకుంటున్నామని, పరిపాలన కేంద్రంగా ఉంటున్న ఐటీడీఏలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించడమే కాకుండా అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ పేదలు ఎవరు ఆందోళన చెందవద్దని రెండవ దఫా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్న లబ్ధిదారులకు త్వరగాతిన బిల్లులు చెల్లించడానికి కలెక్టర్ చర్యలుతీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ శనిగకుంట గ్రామంలో నీటి సమస్య ఉన్న కారణంగా గ్రామస్తులు నీటిని నిలువ చేసుకొని సేవించడం వలన అనేక వ్యాధుల బారిన పడ్డారని, మంత్రి ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో మంచినీటి సమస్యను తీర్చామని అన్నారు. ప్రభుత్వం, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడానికి చొరువ చూపుతున్నామని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరువిషయంలో మధ్యవర్తులకు ఏమాత్రం అవకాశం కల్పించడం లేదని స్పష్టం చేశారు. వరద ముప్పు, అగ్ని ప్రమాద బాధితులకు అన్ని విధాలుగా సాయంచేస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి, తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో, ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విశ్వ హిందూ మహా సంఘటన దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ గా మద్దిశెట్టి



సత్తుపల్లి, మే 12 (తెలంగాణ పత్రిక) విశ్వ హిందూ మహాసంఘ్ సంఘటన మహారాష్ట్ర లోని జాతీయ కార్యకాయంలో సోమవారం పీఠాధిపతులు, మాత గురువుల సమక్షంలో ఏక నిర్ణయం ప్రకటించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సరోజనపురం గ్రామానికి చెందిన మద్దిశెట్టి సామేలు ని ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ఇంచార్జ్ గా నియమించడం జరిగింది. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి, విశ్వ హిందూ మహాసంఘ్ జాతీయ పీఠాధిపతులు యోగి ఆదిత్యనాథ్ సూచనల మేరకు నియామక ప్రక్రియ చేపట్టడం జరిగింది. ఈ రోజు నుండి తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులుగా, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్ర ఇంచార్జ్ గా మద్దిశెట్టి సామేలు వ్యహరిస్తారని విహెచ్ఎం జాతీయ కోఆర్డినేటర్ మహంత్ ముఖేష్ నాథ్ తెలిపారు. ఈ సందర్భంగా మద్దిశెట్టి సామేలు మాట్లాడుతూ తనకి ఈ అవకాశాన్ని ఇచ్చిన యోగి ఆదిత్యనాథ్ కి, మహంత్ ముఖేష్ నాథ్ కి, లక్ష్మి ఠాకూర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర, పంజాబ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు సంబంధించిన ముఖ్యులు, తెలంగాణ నుండి రాజులపాటి ఐలయ్య, పుట్టబంతి హరిబాబు, పలగాని శ్రీనివాసరావు గౌడ్, బుక్క గంగాధర్ యాదవ్, పర్స సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పై అవగాహన

మెదక్ జిల్లా చేగుంట మండలం మే 11 (తెలంగాణ పత్రిక)అత్యుత్తమ ఫలితాలను సాధించిన జెడ్ పి హెచ్ ఎస్ ఇబ్రహీంపూర్ విద్యార్థిని విద్యార్థులకు ఈరోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు కెరియర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేగుంట గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లెక్చరర్స్ కే. శ్యాం సుందర్ జె ఎల్ ఫిజిక్స్ , వి. శ్రీకాంత్ జె ఎల్ మ్యాథ్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని కెరియర్ గైడెన్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. పదో తరగతి తర్వాత ఏ కోర్స్ తీసుకోవాలి, కోర్స్ ఎంపికలో ఏ ఏ అంశాలు చూడాలి ఏ విధంగా కోర్స్ ఎంపిక చేసుకోవాలి అనే అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇంకా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ. వి. లతాంబర్ రావు మాట్లాడుతూ విద్యార్థుల యొక్కఆసక్తి అభిరుచిని అనుసరించి ప్రధానంగా ఐదు కెరీర్ ఆప్షన్స్ ఉంటాయి అని చెప్పారు.అవి ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఐ టి ఐ, పారా మెడికల్ కోర్సులు, ఒకేషనల్ కోర్సులు ఉంటాయని చెప్పారు. టెన్త్ క్లాస్ తర్వాత ఎన్నో కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అయితే కోర్స్ ఎంపికలో మాత్రం గుంపులో గోవింద తీరు అనేది సరికాదు. ఫ్రెండ్స్ చెప్పారని అందరూ ఆ కోర్సులో చేరుతున్నారని, ఎవరు ఇటువైపు రావట్లేదని, ఓ నిర్ణయానికి రాకూడదని చెప్పారు. మీ మార్గం మహోన్నతం కావాలంటే సరైన నిర్ణయం తీసుకోవాల్సింది మీరే. మీ బలాలు బలహీనతలు గురించి మీకు తెలిసినంతగా మరి ఎవరికి తెలియదు స్వీయ సమీక్ష అనేది కీలకం. ఇందుకోసం మీ సామర్థ్యం ఆసక్తులను పరిగణనలోకి తీసుకోండి. మీ బలహీనతలు ఏమిటో గుర్తించి వాటి ప్రకారం పదవ తరగతి తర్వాత ఉన్న కోర్సుల జాబితాలో కొన్నిటిని తొలగించి, మిగిలిన వాటిలో మీకు సరిపోయేటటువంటి కోర్సుని ఎంచుకొండని అయితే మీకు సరిపోయే కోర్సులు ఏవో గుర్తించేటటువంటి బాధ్యత మాత్రం మీదే అందువల్ల బాగా ఆలోచించి విశ్లేషించుకున్నాకే నిర్ణయం తీసుకోవాలి అని చెప్పారు ఇంకా కొంతమంది విద్యార్థులకు గణితం అంటే భయం కాబట్టి బైపిసి, సైన్స్ పై ఆసక్తి లేక సీ ఈ సీ ఇలా ఎంచుకుంటే రాణించలేరని,ఎందుకంటే బైపిసి తీసుకోవడానికి మ్యాథ్స్ రాకపోవడం కారణం కాకూడదని, సైన్స్ అంశాలు అంత పట్టు లేదు కాబట్టి ఆర్ట్స్ కోర్సులో చేరొద్దు.మీకు ఏ అంశాల్లో ప్రావీణ్యం ఉందో గుర్తించి ఆ దిశగా ముందుకు వెళ్లాలని చెప్పారు ఇంకా కోర్సు ఎంపికలో తల్లిదండ్రుల పాత్ర కూడా చాలా ముఖ్యమైనదని చెప్పారు.పిల్లల సామర్థ్యాన్ని పరిగణలోకి తీసుకొని పేరెంట్స్ వారికి సరిపోయే కోర్సులను సూచించవచ్చని మీ వ్యక్తిగత ఆశయాలను



రుద్దితే భవిష్యత్తులో ఇద్దరికీ ఇబ్బందే. కొన్నిసార్లు తీవ్ర ఒత్తిడితో అనుకోని పరిణామాలు కూడా ఎదుర్కోవాల్సి రావచ్చు ఆసక్తి లేకుండా పేరెంట్స్ ఇష్ట ప్రకారమే చదవాల్సి వస్తే వాళ్ళు రాణించలేరని, పిల్లల్లోని టాలెంట్ను గుర్తించి ఆ దిశగా ప్రోత్సహిస్తే వారు భవిష్యత్తులో అద్భుతంగా రాణించేందుకు వీలుందని చెప్పారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీ వెంకటేశ్వర శ్రీ మహేందర్ రెడ్డి పరందం పాల్గొని అమూల్యమైన సలహాలు సూచనలు అందించడం జరిగింది.

# రెడ్ క్రాస్ సేవలను ప్రశంసించిన జిల్లా పాలనాధికారి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్)(తెలంగాణ పత్రిక)మే:-12 రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సేవలందిస్తున్న తోట రాజశేఖర్ కు జాతీయ స్థాయిలో రెడ్ క్రాస్ అవార్డు వరించిన సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు రెడ్ క్రాస్ జిల్లా శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించారు. జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్న తోట రాజశేఖర్ ను ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. గత అనేక సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుండడం అభినందనీయం అని కొనియాడారు.ఈ సందర్భంగా వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రూపొందించిన వడదెబ్బ నివారణ సూచనా పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రజలలో అవగాహన పెంపొందించడంలో రెడ్ క్రాస్ కొనసాగిస్తున్న కృషిని ప్రశంసించారు. ప్రజలకు అత్యవసర సమయాల్లో బ్లడ్ డొనేట్ సేవలు అందిస్తున్నారని ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఏ.సి.పి రాజా వెంకట్ రెడ్డి, ఇంచార్జి ఆర్.డి.ఓ స్రవంతి, డి.పి.ఓ శ్రీనివాస్ రావు,



డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ, టీఎన్జీఓ ల సంఘం అధ్యక్షుడు సుమన్, కార్యదర్శి శేఖర్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు , కోశాధికారి కరిపే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మున్నేరు కరకట్ట పనులు వేగంగా జరగాలి

**- మంత్రి పొంగులేటి**

తెలంగాణ పత్రిక : ఖమ్మం బ్యూరో మున్నేరు నదీ పరివాహక ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం రిటైనింగ్ వాల్ పటిష్టంగా చేపట్టిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలసి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ లో వచ్చిన వరదల కారణంగా మున్నేరు నది పరివాహంలో నివసిస్తున్న ప్రజలు వేలాది మంది ముంపుకి గురయ్యారని చాలామంది తమ ఇండ్లు కోల్పోయారని అప్పటి ముప్పుని గుర్తు చేస్తూ ఆవేదన వ్యక్తం చేశారు సుమారు 676 కోట్లతో వేగంగా జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించారునిర్వాసితులైన నిరుపేదలకు ఎక్కడ ఇబ్బంది నష్టం రాకుండా రివర్ ఫ్రంట్ లోనే పోలేపల్లి వద్ద అద్భుతమైన కాలనీ ఏర్పాటు చేసి ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు రిటైనింగ్ వాల్ బయట 20 ఫ్లస్ సిసి రోడ్లు డ్రైన్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు అగ్రిమెంట్ తేదీలోగా నాణ్యమైన వాల్ నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు మున్నేరు నదీ పరివాహక ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టిందని అన్నారగత ఏడాది సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల కారణంగా మున్నేరు నదీ పరివాహకంలోని వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయని, దీనిని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంకల్పించిందని అన్నారు. పేదలు, సామాన్య ప్రజలు మున్నేరు నదికి ఇరువైపులా జీవిస్తున్నారని, వరదల కారణంగా వారి కష్టం వృధా అవుతుందని, గత ప్రభుత్వ పెద్దలు కేవలం జీఓ జారీ చేసి చేతులు దులుపుకుంటే, ప్రజా ప్రభుత్వం సీఎం ఆదేశాల ప్రకారం స్థానికంగా వచ్చే వరదను కూడా అంచనా వేస్తూ నదికి ఇరువైపులా 17 కిలో మీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఉన్న చిన్న, చిన్న అడ్డంకులను కలెక్టర్ ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం పగలు, రాత్రి కష్టపడి పరిష్కరిస్తున్నారని తెలిపారు. మున్నేరు నదీ పరివాహక కుటుంబాలకు భవిష్యత్తు లో ఎటువంటి ఇబ్బంది కలుగవద్దని ప్రభుత్వ ఉద్దేశమని, శాశ్వత పరిష్కారం కోసం సుమారు 676 కోట్లతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. 4155 మీటర్ల ఎర్త్ వర్క్, 3495 నీటర్ల సిమెంట్ కాంక్రీట్ పనులు ఇప్పటివరకు పూర్తయ్యాయన్నారు. మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణంలో భూములు కోల్పోయే వారిని ఇబ్బంది పెట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదని, నిర్వాసితులైన నిరుపేదలకు ఎక్కడ ఇబ్బంది, నష్టం రాకుండా రివర్ ఫ్రంట్ లో పోలేపల్లి వద్ద అద్భుతమైన కాలనీ నిర్మించి పట్టాలు అందజేస్తామని అన్నారు అనంతరం నాయుడుపేట



వద్ద ఉన్న తీగల వంతెన పనులను పరిశీలించారుఅనంతరం జలగం నగర్, నాయుడుపేట వద్ద తీగలవంతెన పనుల పురోగతిని పరిశీలించారు. పనులు నాణ్యతతో, అగ్రిమెంట్ తేదీలోగా పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## అంతిమయాత్ర లో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి



వెల్గటూర్ మే 12(తెలంగాణ పత్రిక) వెల్గటూర్ మండలం శాఖాపూర్ గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజక్కపల్లి గ్రామానికి చెందిన దొరిశెట్టి నిక్షిత్ వర్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవిప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నిక్షిత్ వర్మ అంతిమ యాత్రలో పాల్గొన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరమార్శించి ప్రగాఢ సంతాపం తెలిపి, కుటుంబాన్ని ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి,గంగాదేవి కళ్యాణోత్సవ కార్యక్రమానికి మర్రి నిరంజన్ రెడ్డికి ఆహ్వానం



ఇబ్రహీంపట్నం మే 12 (తెలంగాణ పత్రిక):-ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించే పెద్దమ్మతల్లి,గంగాదేవి అమ్మవార్ల కళ్యాణోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డిని మంచాల ముదిరాజ్ సంఘం,ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఆహ్వానించారు.ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అందరు దైవ మార్గంలోనే నడవాలని,ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని,ప్రతిఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ యొక్క కార్యక్రమంలో మంచాల మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఎద్మ నరేందర్ రెడ్డి,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రామకృష్ణ,మాజీ ఎంపీటీసీ రావుల మల్లేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పందుగుల లింగం గౌడ్,రాములు,కగుఅశోక్,కృష్ణ,యాదయ్య,నర్సింహా,బిక్షపతి,బుగ్గరాములు,గణేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం...

మంగపేట,మే12 (తెలంగాణ పత్రిక) ఏటూరునాగారం గ్రామం, మండలం, ములుగు జిల్లాకు చెందిన మిత్రుడు కప్ప వెంకన్న ఇటీవల అనారోగ్య కారణంతో మరణించడం జరిగింది. వీరిది చాలా పేద కుటుంబం. రోజు కూలి పనికి వెళ్తారు. భార్య, ఇద్దరు పిల్లలు. అమ్మాయి ఏడవ తరగతి చదువుతోంది. అబ్బాయి ఐదవ తరగతి చదువుతున్నాడు. వాళ్లకు పొలం లేదు. ఎటువంటి ఆస్తులు లేవు. ఇల్లు కూడా సరిగా లేదు. అతడి దశదినకర్మ మరియు ఇతర కార్యక్రమాల కోసం డబ్బులు లేక వారి కుటుంబ సభ్యులు దాతల సహాయం కోరగా యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ కీలక సభ్యుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులు, దాతలు మరియు చేయూత ఫౌండేషన్ సభ్యుల సహకారంతో వాట్సాప్ ద్వారా సేకరించిన అమౌంట్ మొత్తము ₹ 10,700 రూపాయల ఆర్థిక సహాయం గాడిచర్ల రాజశేఖర్ మరియు ఇతర మిత్రుల ద్వారా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో గాడిచర్ల రాజశేఖర్, శ్రీరాం రాజ్ కుమార్, నూతి నరేష్, మంతెన బ్రహ్మం, బూర సునీల్ కుమార్, గడ్డం సతీష్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , ఊరటి రవికుమార్, వి.రమేష్, సతీష్ కుమార్ కొమురవెల్లి, బోయిన పవన్ కుమార్ యాదవ్, బాలసాని లవన్ కుమార్, మరియాల శేఖర్, లొటపేటల సర్వేష్, లిక్కి రాజేంద్రప్రసాద్, మడిగేల సురేష్, అలువాల కిరణ్ కుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద



రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# రానున్న రోజులలో అనుకున్న స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేస్తాం

**- మంత్రి సీతక్క**

ఏటూరునాగారం(ములుగు) మే12 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:మంగపేట మండలంలోని మల్లూరు గుట్టలో కొలువుదీరిన )శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద రానున్న రోజులలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనుకున్న స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నార.సోమవారం మంత్రి సీతక్క,కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధికార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.అనంతరం సీతక్క మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పలు రకాల



వసతులను కల్పించడం జరిగిందని తెలిపారు. నిత్యం భక్తులు స్వామివారి దర్శనం కోసం వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని భక్తులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని హామీ



ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర దివాకర టిఎస్, జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) మహేందర్ జి, మంగపేట మండలం ఎమ్మార్వో, సంబంధిత అధికారులు, ఆలయ పూజారులు ఉన్నారు.

## గ్రామస్థాయిలో అట్టడుగు ప్రజలకు న్యాయ సేవలు అందించాలన్న లక్ష్యమే డిఎల్ఎస్ఏ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 12: భారత న్యాయ చట్టాలు అందరికీ తెలియాలని, దేశంలోని అట్టడుగు వర్గాలకు సైతం న్యాయం అందించాలన్న ప్రధాన లక్ష్యంతో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ పనిచేస్తుందని సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నిజామాబాద్ సెక్రెటరీ జి ఉదయభాస్కర్ రావు అన్నారు.సోమవారం నాడు డిఎల్ఎస్ఏ సెక్రటరీ మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో గల మోక్షనంత బుద్ధ విహారం ను సందర్శించి, బుద్ధ విహార్ లో జ్యోతి ప్రజ్వల గావించి తిమ్మాపూర్ గ్రామ ప్రజలకు న్యాయ చట్టాలపై అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడుతూ డి ఎల్ ఎస్ ఏ ద్వారా గ్రామాలలో ఉన్న సివిల్ తగాదాలను మరియు బ్యాంకు రుణాలు, భార్యాభర్తల మధ్య, అన్నదమ్ముల మధ్య తగాదాలకు రాజీ కుదరచటం,రాజీమార్గమే రాజమార్గం అన్న సిద్ధాంతంతో పలు అపరికృషిత వ్యాజ్యాలు, రాజీమార్గము ద్వారా సంవత్సరాలుగా న్యాయం కోసం నిరీక్షించే తమ యొక్క కోర్టు కేసులను శాశ్వతంగా పరిష్కరించుకొనటానికి ఓ చక్కని వేదికగా పనిచేస్తుందని లోక్ అదాలత్లలో ఇవ్వబడిన అవార్డులు సుప్రీంకోర్టులో సైతం ఆపిల్ కు ఆస్కారం లేనట్లుగా శీఘ్ర న్యాయ తీర్పుతో కక్షిదారులకు సమయము,డబ్బు ఆదా చేయబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోక్షనందా స్వామి మరియు తిమ్మాపూర్ గ్రామం ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ భూములను సీఎం రేవంత్ రెడ్డి స్టాక్ ఎక్స్ఛేంజీలో కుదబెడుతున్నడు...

**- 1.75 లక్షల ఎకరాల టీజీఐఐసీ భూములను తాకట్టు పెట్టే కుట్ర చేస్తున్నడు**
**- 16 నెలల్లో 1.8 లక్షల కోట్ల అప్పులు తెచ్చి లక్ష కోట్లు కాంట్రాక్టర్లకిచ్చిన ప్రభుత్వం**
**- కాంట్రాక్టర్ల నుంచి 20 శాతం కమీషన్ తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి**
**- రేవంత్ సొంత ఖజనాకు వెళ్లిన దాదాపు 20 వేల కోట్లు**
**- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 12: తెలంగాణ భూములను సీఎం రేవంత్ రెడ్డి స్టాక్ ఎక్స్ఛేంజీలో కుదబెట్టి, రాష్ట్రాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని లక్ష 75 వేల ఎకరాల టీజీఐఐసీ భూములను స్టాక్ ఎక్స్ఛేంజీలో తాకట్టు పెట్టడానికి కుట్రలు చేస్తున్నారని.. ఆ ఆధారాలన్నీ ఈ రోజు బయట పెడుతున్నానని తేల్చిచెప్పారు. సోమవారం తెలంగాణ భవన్ లో ఆమె విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వరంగ సంస్థ అయిన టీజీఐఐసీని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నుంచి పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రహస్య జీవో విడుదల చేసిందన్నారు. టీజీఐఐసీ హోదాను మార్చడం ద్వారా రూ.వేల కోట్ల అదనపు రుణాలు సేకరించాలన్నదే రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఎజెండాగా ఉందన్నారు. తెలంగాణ ప్రజల సంపద అయిన టీజీఐఐసీ భూములను స్టాక్ ఎక్స్ఛేంజీలో తాకట్టు పెట్టి భారీ ఎత్తున అప్పులు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారాలు తెరిచిందన్నారు. టీజీఐఐసీ హోదాను మార్చిన విషయం ప్రజలను చెప్పకుండా ఎందుకు దాచి పెట్టారని.. రహస్యంగా, దొంగచాటు జీవో జారీ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల సంపద అయిన భూములను స్టాక్ ఎక్స్ఛేంజీలో తాకట్టు పెట్టాల్సిన అవసనరం ఏమొచ్చిందని నిలదీశారు. రేపు స్టాక్ ఎక్స్ఛేంజీలో నష్టం జరిగితే తెలంగాణ భూముల భవితవ్యం ఏమిటని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల భవిష్యతు గురించి కనీసం ఆలోచన లేకుండా ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు ఏమిటని నిలదీశారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.రేవంత్ రూ.20 వేల కోట్ల కమీషన్లు మింగిండు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 16 నెలల పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.1.80 లక్షల కోట్లకు పైగా అప్పులు తెచ్చిందని కవిత వివరించారు. స్వల్ప వ్యవధిలో ఇంతటి భారీ అప్పులు తెచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ ఒక్క పథకాన్ని సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు. కళ్యాణలక్ష్మీతో పాటు తులం బంగారం ఇవ్వలేదని.. మహాలక్ష్మీ పథకాన్ని అసంపూర్ణంగా వదిలేశారని, నెలకు రూ.2,500 కోసం మహిళలు ఎదురు చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి పనులు కూడా చేయలేదనన్నారు. పథకాలు అమలు చేయకుండా, అభివృద్ధి చేయకుండా అప్పుగా తెచ్చిన రూ.1.80 లక్షల కోట్లు ఎటుపోయాయని ప్రశ్నించారు. గతంలో చేసిన అప్పులకు రూ.80 వేల కోట్లు మాత్రమే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి చెల్లించిందని.. మిగతా లక్ష కోట్ల రూపాయలను రేవంత్ రెడ్డి భారీ ఎత్తున కమీషన్లు తీసుకొని బడా కాంట్రాక్టర్లకు ఇచ్చారని ఆరోపించారు. తాను పూర్తి ఆధారాలతోనే ఈ వ్యాఖ్యలు చేస్తున్నానని చెప్పారు. ఇది 20 శాతం కమీషన్ సర్కార్ అన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చి రేవంత్ రెడ్డి కమీషన్ల రూపంలో రూ.20 వేల కోట్లకు పైగా సొమ్ము తన సొంత ఖజానాకు చేర్చుకున్నారని ఆరోపించారు. తాను చెప్పేది అబద్ధమైతే అప్పులు, రుణాల తిరిగి చెల్లింపులు, ప్రభుత్వ వ్యయాలపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని



డిమాండ్ చేశారు. రాష్ట్ర కేబినెట్ మంత్రికి చెందిన సొంత కాంట్రాక్టు సంస్థకు, మేఘా ఇంజనీరింగ్ కంపెనీకి బిల్లులు చెల్లించడం మినహా రేవంత్ రెడ్డి చేసిన అభివృద్ధి అంటూ ఏమీ లేదన్నారు. సుమారు రూ.2 లక్షల కోట్ల అప్పులు తెచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క మంచి పని కూడా చేయలేదన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కంచపరిచేలా సీఎం రేవంత్ రెడ్డి నీచమైన మాటలు మాట్లాడుతున్నారని.. రాష్ట్ర ప్రతిష్టను తన మాటలతో దిగజార్చుతున్నారని ధ్వజమెత్తారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాలను తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్ల అప్పు తెచ్చారని, పెద్ద ఎత్తున చెట్లను నరికేసి ప్రకృతిని నాశనం చేయడానికి ప్రయత్నిస్తే ప్రపంచవ్యాప్తంగా పర్యావరణవేత్తలు ఆందోళన చేశారని గుర్తు చేశారు. తద్వారా ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ప్రతిష్టను రేవంత్ రెడ్డి దెబ్బతీశారని మండిపడ్డారు.

# ఎంపీ ఈటెల రాజేందర్‌కి క్షమాపణ చెప్పాలి...

**- బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ**

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 12 తెలంగాణ పత్రిక: వనపర్తి బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు,పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ పై కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడిన తీరు సరిగా లేదని సుదీర్ఘ రాజకీయ అనుభవం తెలంగాణ ఉద్యమం కారుడు ఈటెల రాజేందర్ పై బజారు రౌడీ స్థాయి నుంచి ఎమ్మెల్యే ఎన్నికైన జగ్గారెడ్డి మాట్లాడిన భాష సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి మాట్లాడిన భాష విధానం బాగాలేదని చెప్పడం జరిగిందని కానీ జగ్గారెడ్డి ఈటెల రాజేందర్‌ని ఉద్దేశిస్తూ మాట్లాడిన మాటలు యావత్ తెలంగాణ సమాజం తలదించుకునే విధంగా ఉన్నాయని సీనియర్ శాసనసభ్యుడు జగ్గారెడ్డి మాట్లాడిన తీరు ఆక్షేపణీయమని ఈటెల రాజేందర్ ఒక పిలుపునిస్తే సంగారెడ్డి ఇంటి నుంచి కాలు కూడా బయట పెట్టలేని పరిస్థితి ఉంటదని, ముఖ్యమంత్రిగా ఎదిగిన రేవంత్ రెడ్డిని ఇదేవిధంగా విమర్శించిన జగ్గారెడ్డి చీకట్లో రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ కాళ్లు పట్టుకొని సమస్యను పరిష్కారం చేసుకున్నాడని రాజకీయాలకు నేను సరిపోయిన వ్యక్తిని కాదని సినిమాలకు వెళ్లిన వ్యక్తి జగ్గారెడ్డి అని 24 గంటలు బదులు బలహీన వర్గాల కోసం పరితపించే ఈటెల రాజేందర్‌ని విమర్శించడం అంటే సూర్యుడిపై ఉమ్మేయడం విధంగా ఉందని వెంటనే ఈటెల రాజేందర్‌కి బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సమాజం తూర్పు జగ్గారెడ్డి బట్టలూడదీసి బీటీ రోడ్డుపై పడుకోబెడుతోందని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కడ రామన్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి%ల% జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్ నాయుడు పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ పెద్దేరు రూరల్ అధ్యక్షుడు నాగరాజు యాదవ్ పట్టణ ప్రధాన కార్యదర్శి నవీన్ చారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# సంగారెడ్డి 34లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ



సంగారెడ్డి మే 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి... ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన హెూంగార్డు మచ్చందర్ కుటుంబానికి 34 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును జిల్లా ఎస్పీ పరితోష్ సంగారెడ్డిలోని కార్యాలయంలో భార్యా భాగ్యలక్ష్మి కి సోమవారం అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ హెూంగార్డులకు పోలీస్ శాఖ ఎప్పటికీ సహకారం అందిస్తుందని ఉంటుందని తెలిపారు. ఇన్సూరెన్స్ అనేది ఉంటే ప్రతి ఒక ఉద్యోగస్తుడికి వారి యొక్క కుటుంబానికి సహాయంగా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేసుకొని ఉండాలని ఇలాంటి అప్పుడు వారి భార్య పిల్లలు కుటుంబ సభ్యులకు సహకారం ఇన్సూరెన్స్ వస్తుందని ఎస్పీ తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి కళ్యాణి పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన మట్టా దయానంద్



తల్లాడ, మే 12 (తెలంగాణ పత్రిక) తల్లాడ మండలం, కేశవపురం గ్రామానికి చెందిన రావూరి ఇశాయేలు - రజిత ల కుమారుడి పంచల వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని చి. కార్తీక్ - చి.రాజేష్ లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు

**- ప్రతి రోజు 15 నుంచి 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలి**
**- పెద్దపల్లి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డీ వేణు**

పెద్దపల్లి,(ప్రతినిధి మే 12 ( తెలంగాణ పత్రిక) నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్దపల్లి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు, పెద్ద కాల్వల, ములసాల గ్రామాల లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలను,అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్నీ బ్యాగులు, కొనుగోలుచేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు.ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ డి.వేణుమాట్లాడుతూకొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసిహా మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు.హా ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర, సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలని అన్నారు.జిల్లాలో ఇప్పటివరకు రైతుల వద్ద నుంచి 438 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసి 304 కోట్ల చెల్లింపులు చేయడం జరిగిందన్నారు.పెద్దపల్లి మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైనధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు జిల్లాలో ఖచ్చితంగా 15 నుంచి 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హమాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంటహా జిల్లా పౌరసరఫరాల శాఖ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణి అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలి..





**-జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్**
**-ప్రజావాణికి (46) ఫిర్యాదులు**

ఇబ్రహీంపట్నం మే 12 (తెలంగాణ పత్రిక):-ప్రజావాణి అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ %-% 21,ఇతర శాఖలకు %-% 25,మొత్తం 46 దరఖాస్తులు అందాయి.ఈ యొక్క కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# "22వ ప్యాకేజీకు నిధుల విడుదల సంబరాలు చేసిన కాంగ్రెస్ నాయకులు...

ఎల్లారెడ్డి, మే12(తెలంగాణ పత్రిక):వ్యవసాయ భూమికి సాగునీటిని అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన చేపడుతోందని సదాశివనగర్ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నంది విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు చిత్రపటాలకు కాళేశ్వరం 22వ ప్యాకేజ్ కు నిధులు మంజూరు చేసినందుకు క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ....గత ప్రభుత్వ పాలకుల అసమర్థత వలన మూడు సంవత్సరాలు ఎటువంటి నిధులు లేక కాళేశ్వరం 22వ ప్యాకేజ్ పనులు నిలిచిపోయిందన్నారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.23 కోట్లు నిధులను మంజూరు చేసిందని తెలిపారు.లక్ష ఎకరాలకు సాగునీరు అందించడానికి కాళేశ్వరం ప్రాజెక్టు 22వ ప్యాకేజీ పనులు వేగవంతం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సంగారెడ్డి,సీడీసీ చైర్మన్ ఇర్షాద్దొద్దీన్,మాజీ వైస్ ఎంపీపీలు శ్రీనివాస్ రెడ్డి,రుపేందర్ రెడ్డి,సొసైటీ చైర్మెన్ గంగాధర్,యూత్ అధ్యక్షుడు అన్వేష్‌గౌడ్,నాయకులురాజలింగం,భూంరెడ్డి,రాజేందర్,సాయిలు,రాజయ్య,భాస్కర్ తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ ఆస్పత్రిలో సమస్యలు పరిష్కరిస్తాం

**- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:-12బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సమస్యలను 15 రోజుల్లోగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఆస్పత్రిలో సోమవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. హాస్పిటల్‌లో ప్రతినెలా 50వేల మంది రోగులకు చికిత్సలు అందిస్తున్నారని వివరించారు. అలాగే ప్రతినెలా 117 మంది గర్భిణులకు డెలివరీలు నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు. ప్రజలకు ఉపయోగకరమైన సేవలను మెరుగు పర్చాలని వైద్యులకు సూచించారు. సమీక్షలో ఆస్పత్రి వైద్యులు తదితరులున్నారు.

**విద్యకే మొదటి ప్రాధాన్యత...**

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకే మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పట్టణంలోని గ్రంథాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఐదు కంప్యూటర్లను ఆయన ప్రారంభించారు. అనంతరం పాఠకులతో మాట్లాడారు. లైబ్రరీలో సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. పోటీపరీక్షలకు శ్రద్ధతో సన్నద్ధం కావాలని సూచించారు.



# కోటగిరి ఎస్సీ కాలనీలో ఓ కుటుంబం వీరవిహారం చేస్తూ సైకోలాగా ప్రవర్తిస్తున్నారు...

కోటగిరి తెలంగాణ పత్రిక మే 12. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఓ కుటుంబం వీర వివాహం చేస్తూ తోటి ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మహిళలు కన్నెర్ర చేస్తూ కోటగిరి పోలీస్ స్టేషన్ కు ఆశ్రయించారు. ఈ సందర్భంగా మహిళలు పాత్రికేయులతో మాట్లాడుతూ..... అనేక ఏండ్ల నుంచి ఎస్సీ కాలంలో ఓ కుటుంబం తోటి ప్రజలకు తీవ్ర ఇబ్బంది పాలు చేస్తున్నారని లేనిపోని నిరాధన ఆరోపణ చేస్తూ పోలీస్ స్టేషన్లో తప్పుడు ఫిర్యాదులు ఇస్తూ కేసుల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి కుల బహిష్కరణ చేయనప్పటికీ చేసామంటూ తప్పుడు కేసులు పెడుతూ ఇబ్బంది పాలు చేస్తున్నారని అనేక సంవత్సరాల నుంచి పోలీస్ స్టేషన్లో తప్పుడు ఫిర్యాదులు చేస్తూ తమకు ఇబ్బంది పాలు చేస్తున్నారన్నారు. ఈ విషయంలో తమకు న్యాయం కోసం కోటగిరి పోలీస్ స్టేషన్ తో పాటు బోధన్ ఏసీపీ కార్యాలయం వరకు వెళ్లడం జరిగిందని అయినప్పటికీ సదరు ఆ కుటుంబంలోని మహిళలు ఇబ్బంది పాలు చేయడం ఆపడం లేదన్నారు. అలాంటి వారిపై జిల్లా స్థాయి కలెక్టర్ వరకు దృష్టి పెట్టి విచారణ చేసి చర్యలు తీసుకొని కోటగిరి ఎస్సీ కాలనీ ప్రజలకు న్యాయం చేయాలని మహిళలు కోరడం జరిగింది. ప్రతి చిన్న విషయానికి గొడవలు పెడుతూ , పోలీస్ స్టేషన్లో పోయి తమ ఇంట్లో ఉన్న కుటుంబ యజమాని పై (మగవారిపై ) తప్పుడు ఫిర్యాదులు చేస్తూ కేసుల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని తాము ఎస్సీ కాలనీలో ఉండాలంటే భయభ్రాంతులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లర్లు చేయడమే కాకుండా తప్పుడు ఫిర్యాదులు ఇవ్వడం కాలనీ ప్రజల పేరుపై ఆత్మహత్యలు చేసుకుంటానని భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. భయం గుప్పెట్లో అనేక ఏళ్ల నుంచి కాలనీ ప్రజలంతా బతుకుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సదరు కుటుంబం స్వాతి అనే మహిళను ఫోన్ లో వివరణ కోరగా మా కుటుంబాన్ని కుల బహిష్కరణ చేసింది వాస్తవమేనని, నిరాధన ఆరోపణ చేస్తూ కక్షలు పెడుతూ తమకు ఇబ్బంది పాలు చేస్తున్నారని అందుకే పోలీస్ స్టేషన్ను వెళ్లి ఫిర్యాదు చేస్తున్నామని ఎస్సీ కాలనీ మహిళలు తెలిపారు.



# అయిలూరి భావనకు నివాళులర్పించిన మట్టా దయానంద్

తల్లాడ, మే 12 (తెలంగాణ పత్రిక)తల్లాడ మండలం, కుర్నవల్లి గ్రామానికి చెందిన అయిలూరి శేషురెడ్డి కుమార్తె అయిలూరి భావన ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీఐ సామాన్యుల చేతిలో శక్తివంతమైన వజ్రాయుధం

**- ఆర్టీఐ ఫోరమ్ వీపనగండ్ల మండలం అధ్యక్షులు గా మల్లెపూల గోపాలకృష్ణ ఎన్నిక.**
**- నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్.**



వీపనగండ్ల మండలం మే 12 తెలంగాణ పత్రిక: ఆర్టీఐ సామాన్యుల చేతిలో ఒక శక్తివంతమైన వజ్రాయుధం లాంటిదని మల్లెపూల గోపాలకృష్ణ అన్నారు. సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ వీపనగండ్ల మండలం అధ్యక్షులుగా మల్లెపూల గోపాలకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు వనపర్తి జిల్లా అధ్యక్షులు జి.రవికుమార్ అధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా గోపాలకృష్ణ మాట్లాడుతూ సామాన్యుడి చేతిలో వజ్రాయుధమైన సమాచార హక్కు చట్టంపై యువత అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని,సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహ చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత,జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. యువత విధిగా ఈ చట్టంపై అవగాహన పెంచుకుని గ్రామీణులను చైతన్యం చేయాలని కోరారు.

# దళితులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి మే 12 జనం రిపోర్టర్దళితులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఎ రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అమరచింత తహసిల్దార్ కార్యాలయం ముందు దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు దళితులకు సామాజికంగా ఆర్థికంగా ఆదుకుంటామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు ఇందిరమ్మ ఇల్లు పంపిణీలో నిబంధన వల్ల కేటాయింపులో దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపించారు అలాగే రాజీవ్ యువ వికాసం స్కీంకు సిబిల్ స్కోర్ నిబంధన పెట్టడం సరికాదన్నారు. ఎలాంటి నిబంధన లేకుండా దళితులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి నియోజకవర్గంలో దళితుల ఇందిరమ్మ ఇండ్లలో 50% కేటాయించాలని డిమాండ్ చేశారు రాజీవ్ యువ వికాసంలో పెట్టిన నిబంధనలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు డబుల్ బెడ్ రూమ్ కేటాయించిన వారికి శాశ్వత నివాస పత్రాలు అందించాలని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ఇంటి స్థలం పెన్షన్ మంజూరు చేయాలన్నారు 2009 విద్యాహక్కు చట్ట ప్రకారం ప్రైవేట్ స్కూల్లో 25% రిజర్వేషన్లు అమలు చేయాలని 2018 23 ఇండస్ట్రీ కార్పొరేషన్ రుణాలు సబ్సిడీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ రెడ్యా నాయక్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్ మండల కన్వీనర్ ఎర్రన్న నాయకులు ఇబ్రాయిల్ కుతుబ్ రవి చరణ్ యేసులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త మే 20వ తేదీన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి..



మండలం (తెలంగాణ పత్రిక, మే, 12)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో పవర్లూమ్ కార్మికుల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ను విడుదల చేయడం జరిగింది. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక , రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లను వెనక్కు తీసుకోవాలని, కార్మిక చట్టాలను కాపాడుకోవాలని, మే 20వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అన్ని రంగాల కార్మికులు ఉదయం 10 గంటల వరకు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జిల్లాలో పనిచేస్తున్నటువంటి కార్మికులందరూ పాల్గొనాలని జిల్లా సిఐటియు పక్షాన విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు కార్యదర్శి కోడం రమణ, మరియు మండల కన్వీనర్ గురజాల శ్రీధర్, అలాగే మండల కేంద్రం పవర్లూమ్ కార్మికులు దూస జనార్ధన్, శ్రీపతి దేవయ్య, శ్రీపతి రవీందర్, తడుకు రామాంజనేయులు, సిరిపురం ఉపేందర్, దూస మల్లేశం, దేవసాని శ్రీనివాస్, వేముల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధుని శాంతి మార్గమే మానవాళికి రక్ష





**- భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్**

తెలంగాణ పత్రిక (కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా) ప్రతినిధి బుద్ధుని శాంతి మార్గం ద్వారానే ప్రపంచ మానవాళి రక్షణ జరుగుతుందని భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్ అన్నారు. సోమవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన 2568వ బుద్ధ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రపంచ మానవాళికి తథాగత్ భగవాన్ గౌతమ్ బుద్ధుడు అందించిన ప్రజ్ఞ, శిల్,కరుణలాతోపాటు జీవహింస చేయకూడదని సందేశం మానవజాతికి ఎంతో ఉపయోగపడుతుందని తద్వారా మనిషి మనిషిని గుర్తించి సంస్కరించబడతార ని, అన్నారు. మానవజాతి అంతా సమానమని సమ సమానత్వాన్ని చాటిచెప్పిన తథాగతుడు మానవ సుఖమయ జీవితానికి బాటలు వేశారని వాటిని మనం గ్రహించి ముందుకు సాగాలని ఆయన అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 19 56 అక్టోబర్ 14న భారతదేశంలో బౌద్ధ మతానికి పునర్జీవం పోసారని, ప్రపంచ జ్ఞాని ఆయన అంబేద్కర్ బాటలోనే దళితులంతా నడవాలని భారతీయ బౌద్ధమసభ జిల్లా కోశాధికారి, దుర్గం తిరుపతి అన్నారు. అనంతరం రామ్ నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధర్మాబాయి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు జమాల్పురి సుధాకర్, బౌద్ధ ఉపాసకులు పాండు జాడేలు బుద్ధ జయంతిని పురస్కరించుకొని మాట్లాడారు. ఘనంగా బుద్ధ జయంతివాంకిడి మండలంలో సోమవారం 2568వ బుద్ధ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని జేత్వాన్ బుద్ధ విహార్, అంబేద్కర్ నగర్, కమన, కానార్గాం, లక్ష్మీ నగర్ గ్రామాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల భారతీయ బౌద్ధమహా సభ అధ్యక్షులు జయరాం, అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్, ఉపాధ్యక్షులు దుర్గం హంసరాజ్, ఎస్ ఎస్ డి ఇంచార్జ్ దుర్గం సందీప్ ,రమాబాయి,మహిళా మండలి అధ్యక్షురాలు గంగుబాయి, బుద్ధ భూమి ట్రస్ట్ చైర్ పర్సన్ సరోజ, నాయకులు రోషన్ ఉప్రే, రామ్టెంకి ప్రతాప్, అరుణ్, రజిత్, మహేష్, జైపాల్, దుర్గం.చింటూ, బల్వంత్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ కమిషనర్లను నియమించిన తెలంగాణ ప్రభుత్వం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన నియామకాలు చేపట్టింది. రాష్ట్ర సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కమిషనర్లుగా నలుగురిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలంగా ఈ పదవులు ఖాళీగా ఉండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.నూతనంగా నియమితులైన వారిలో పీవీ శ్రీనివాసరావు, మొహసినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డి ఉన్నారు. పౌరులకు సమాచారం అందించడంలో ఆర్టీఐ చట్టం కీలక పాత్ర పోషిస్తున్న విషయం విదితమే.ఈ నలుగురు కమిషనర్ల నియామకానికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేసింది. వీరు త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంలో సమాచార కమిషన్ పాత్ర అత్యంత ముఖ్యమైనది.

# గుండెంగ గ్రామంలోని అటవీ భూముల పరిశీలన





**- పరిశీలించిన జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్**

పెద్ద గూడూరు కొత్తగూడ/ గంగారం:- మే 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలోని గుండెంగ గ్రామంలో, అటవీ భూములపై వచ్చిన ఫిర్యాదు మేరకు, భూములను పరిశీలించిన జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్. పట్టా భూమి ఉన్న ప్రతి రైతులకు బావులు తవ్వడానికి అనుమతి ఇవ్వాలి. మట్టితల్లిని నమ్ముకొని జీవిస్తున్న రైతుల భూములు వరంగల్, మహబూబాబాద్ జిల్లాల సరిహద్దులల్లో ఉండడంతో, కొంత మందికి ఆర్ ఓ ఎఫ్ ఆర్. పట్టాలు మంజూరు కాలేదు. సంబంధిత అధికారులు రైతుల పక్షాన ఆలోచించి, ఫిర్యాదులను తీసుకొని వారికి పట్టాలు మంజూరు చేయాలని జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గూడూరు మండల తహసిల్దార్ కె. రాజేశ్వర్ రావు, ఫారెస్ట్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, తండా ప్రజలు, యువజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా దరఖాస్తులు పరిష్కరించాలి

**- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



సిరిసిల్ల, మే 12(తెలంగాణ పత్రిక)ప్రతి సోమవారం ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులతోహాకలెక్టర్ నేరుగా మాట్లాడి, వారి సమస్యలను సానుకూలంగా స్పందించారు. ప్రజావాణి ద్వారా వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దని అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు , మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయం కొరకు స్థలం కేటాయించాలి

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు**



తెలంగాణ పత్రిక ( కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా) ప్రతినిధి:టీపీసీసీ అధ్యక్షులు గౌరవ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు , మాజీ %మీరూ% ఆత్రం సక్కు కుంరం భీమ్ జిల్లా కలెక్టర్ కి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కొరకు స్థలం కేటాయించాలని కోరారు. జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయానికి భూమి ఇవ్వాలని కోరుతూ మాట్లాడారు. పార్టీ కార్యాలయం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని తప్పకుండా పార్టీ కార్యాలయం కోసం భూమిని కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మునీర్ చరణ్, గుండా శ్యామ్ రఫిక్, అసద్, సలీం, కలీం, జమీర్ బాబురావు, శ్రీనివాస్, అశోక్, ప్రవీణ్ తిరుపతి, లింగయ్య, రాజేశ్వర్, బాలు పాల్గొన్నారు...


# ఈనెల 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి...


**- సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 12ఆర్యవైశ్య భవనం లో మే20 న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సి ఐ టి యు ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులతో జనరల్ బాడి సోమవారం రోజు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ మాట్లాడుతూ..ఈ నెల 20న జరగనున్న సార్వత్రిక సమ్మె కు సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్ కె ఏం) సంపూర్ణ మద్దతును ప్రకటించిందని సమ్మె రోజున గ్రామిన బంద్ కు ఎస్ కె ఎం పిలుపునిచ్చింది. ఈ నేపద్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం మే 20న జరిగే సమ్మె కు సమాయత్తం కావాలని సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు,ప్రభుత్వరంగ సంస్థల కార్మికులు ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.సి ఐ టి యు మండల కన్వీనర్ సంగి రాజు మిషన్ భగీరథ మండల నాయకులు యాదగిరి,ఎర్ర కాకరాజు,గ్రామీణ హమాలీ బైరాపాక అశోక్,రాములు అంగిరేకుల సత్యనారాయణ,గోపాల జగన్ మిడ్ డే మిల్స్ రంగం బాధ్యులు గంజి విజయ సంపత్ పద్మ బండారి రాములమ్మ ఆసియాబేగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి





**-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 12 తెలంగాణ పత్రిక: ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ రేట్ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజావాణి ఫిర్యాదలను స్వీకరించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ. ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. పంజాగుట్ట ప్రజా దర్బార్ ముఖ్యమంత్రి ఫిర్యాదులను మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు. జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి ఫిర్యాదులు మొత్తం 66 వచ్చాయి చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి జిల్లా అదునపు( రెవిన్యూ) కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు. వనపర్తి జిల్లా జడ్పీ సీఈఓ అదునపు లోకల్ బాడీస్ స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య. జిల్లా డి ఆర్ డి అధికారియాలు ఉమాదేవి. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. వనపర్తి జిల్లా కలెక్టర్ సీసీ కిరణ్ కుమార్ రెడ్డి. వివిధ శాఖల అధికారులు ఫిర్యాదు దారులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్స



రాయికల్ మే12(తెలంగాణ ప్రతిక): నిస్వార్ధంగా రోగులకు నర్సులు అందించే వైద్య సేవలు వెలకట్టలేనివి అని సూపరిండెంట్ డాక్టర్ వోద్దాల శశికాంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెమెంటో,సాల్వాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సుల ఆప్యాయత రోగిలో మానసిక స్థైర్యాన్ని, సాంత్వన కలిగిస్తుందన్నారు.హోనర్సుల వృత్తికి గౌరవాన్ని, ఖ్యాతిని తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల కృషి, సేవ అమోఘమని కొనియాడారు. పేషంట్లను సొంత మనిషిలా చూసుకుంటూ.. అవసరమైన చికిత్సలో ఆసరాగా నిలుస్తున్న నర్సులు.. చిరునవ్వుతో,మానవత్వంతో సేవలందించే ప్రతి నర్సులో సేవ గుణం కనిపిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,మాజీ జడ్ సీలు మ్యాకల రమేష్,ఐత్తిని భూమయ్య, ప్రధాన కార్యదర్శి కడుకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య, ఉపాధ్యక్షులు కుర్మ సుదర్శన్ రెడ్డి, లయన్స్ సభ్యులు వాసం ప్రసాద్,ఆడెపు రాంప్రసాద్,బొమ్మకంటి నవీన్,సాంబారు శ్రీనివాస్,డాక్టర్ వోద్దాల రజిత, డాక్టర్ అనిల్, ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, స్టాఫ్ నర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశానికి,సైన్యానికి ఎలాంటి హాని కలగకూడదని 108 కళాశాలతో కనకదుర్గాదేవికి పంచామృతాలతో అభిషేకం



రాయికల్ మే 12(తెలంగాణ ప్రతిక): భారతదేశానికి, దేశ సైనికులకు ఉగ్రవాదుల నుండి ఎలాంటి హాని కలుగకూడదని, ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా భారతదేశం సర్వ శు భములతో విజయకేతనం ఎగురవేయాలని, ఉగ్రవాదుల అంతం కావాలని,దేశ సరిహద్దుల్లోని జవాన్లకు లోకమాత దుర్గాదేవి యొక్క ఆశీస్సులను అందించాలని కోరుతూ జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామ శివారులోని శ్రీగిరి గుట్టపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గాదేవి మూలవిరాట్ కు 108 కళాశాలతో పంచామృతాల అభిషేకాన్ని అర్చకులు క్యాసనూరి మఠం జగదీశ్వర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ మహిషాసుర మర్దిని అవతారం ఎత్తి రాక్షసులను అంతమొందించినట్లు అమ్మవారి అనుగ్రహంతో భారత జవాన్లు ముష్కరులను ఏరివేయాలన్నారు. అభిషేకానంతరం అమ్మవారికి మహా నైవేద్యాన్ని సమర్పించి,మంగళహారతి ఇచ్చారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు భూస గంగ మల్లయ్య, సభ్యులు బాలయ్య,లింగారెడ్డి, గంగారం,శ్రీనివాస్,జైపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి,తిరుపతి,భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం



రాయికల్ మే12 (తెలంగాణ ప్రతిక): జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని ఆలయ అర్చకులు తిరునగరి వెంకట గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే మంగళవారం జాతర, అన్నదానం ,సాయంత్రం రథోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో అర్చకులు రామకృష్ణ, శ్రీధర్, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, వైస్ యంపిపి యాచమనేని మహేశ్వర్ రావు, నాయకులు గుర్రం మహేందర్ గౌడ్, జాతర నిర్వాహకులు నూకల గంగాధర్, బోగ రాజశేఖర్, వంశీ మరియు గ్రామ యువత, భక్తులు పాల్గొన్నారు

# జమ్మికుంట విశ్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

**- 108 లీటర్ల ఆవుపాలతో,108 కొబ్బరికాయలతో పూజలు.**
**- ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని శివాలయంలో ప్రత్యేక పూజలు.**

హుజూరాబాద్ మే 12 (తెలంగాణ పత్రిక)భారత సైనిక త్రివిధ దళాలకు మద్దతుగా మరియు క్షేమార్థం జమ్మికుంట శివాలయంలో ప్రత్యేక పూజలు అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మనదేశంలోని త్రివిధ దళాలకు మద్దతుగా, క్షేమార్థం కోసం భగవద్ అనుగ్రహం కొరకు జమ్మికుంట లోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రోజున పౌర్ణమి సందర్భంగా 108 లీటర్ల ఆవుపాలతో,108 కొబ్బరికాయలతో ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ ప్రత్యేక పూజలు అభిషేకాలు అన్నపూర్ణ సేవా సమితి, భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వేణుగోపాల్ శర్మ మాట్లాడుతూ.. ఇది యుద్ధం కాదని ధర్మం కోసం దేశ గౌరవం కోసం పోరాటమని మన ఐక్యత మన దేశభక్తి ప్రపంచానికి తెలియజేయాలని అన్నారు.



పాకిస్తాన్ కు భారతదేశం ఏంటో స్పష్టంగా చెప్పే సమయం వచ్చిందని భారత్ ఏకమైతే ఎంత శక్తివంతమైందో చూపే సమయం ఇదని అందుకే మన త్రివిధ దళాల సైనికులకు శ్రీ విశ్వేశ్వర స్వామి వారి పరిపూర్ణమైన అనుగ్రహం కలిగి మరింత శక్తి యుక్తులను వారికి ప్రసాదించి ఉగ్రమూకలను తుద ముట్టించి భారతదేశ



విజయపతానికి దూసుకెళ్లాలని ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని ఆ విశ్వేశ్వర స్వామిని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంటకు చెందిన పుర ప్రముఖులు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు,భవాని భజన మండలి, భక్తులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

# ప్రజల విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 12సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తు లను 56 స్వీకరించారు.గుండాల మండలం అంబాల గ్రామానికి చెందిన కందాల శాంతమ్మ దరఖాస్తు అందిస్తూ భర్త కృష్ణా రెడ్డి మృతి చెందారని,వికలాంగురాలు అయినందున 4ఎకరాల 32 కుంటల భూమి తనకు తెలియకుండా ఇద్దరు కొడుకులు వాళ్ళ పేర్లపై మార్చుకున్నారని, ఇల్లు కూడా విక్రయించుకున్నారని, తనను చూడడం లేదని తన భూమి తనకు ఇప్పించాలని కోరారు.భువనగిరి మండలం గౌస్ నగర్ కు చెందిన సి.హెచ్. మల్లారెడ్డి తన దరఖాస్తును అందిస్తూ సర్వే నెంబరు 144, 147లో 17 ఎకరాల 26 గుంటల భూమి ఉందని ప్రక్కనే 148 సర్వేనెంబర్ లోని పల్లెర్ల మైసయ్య,యాదమ్మ, జంగం వెంకమ్మ, కందుకూరి జయమ్మ, వెల్దెర్తి పోచమ్మ,నల్లెర్ల చంద్రయ్య లు తన భూమిని ఆక్రమిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.భువనగిరి మండలం ఎల్మినేడు కు చెందిన బాలమణి తన భర్త చనిపోయాడని రేషన్ కార్డులో తన కొడుకు పేరు చేర్చాలని విజ్ఞప్తి చేశారు.ఆదేవిధంగా హనుమపురం కు చెందిన ఎర్రబోయిన అండాలు భర్త పెద్ద నరసింహ పింఛన్ రావడంలేదని కూలి పనులపై ఆధారపడి జీవిస్తున్నామని దరఖాస్తు అందించారు.మోత్కూరు మండలం పొడిచేడు గ్రామానికి చెందిన మార్వాక స్వామి తనకు వారసత్వంగా వచ్చిన ఎకరం పావు భూమి



ధరణిలో ఇతరుల పేరుపై నమోదయిందని తన పేరుపై చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ , జిల్లా పంచాయతీ శాఖ,సర్వే ల్యాండ్స్ , హౌసింగ్,ఆర్.టి.సి,లేబర్, విద్య శాఖ, ఇంటర్మీడియట్ , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలకు దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు.అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ..పభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం వంటి సంక్షేమ పథకాలను మండల స్పెషల్ అధికారులు గ్రామాలలో తిరిగి అర్హులైన లబ్ధిదారుల ను ప్రోత్సహించాలని,ఇండ్ల నిర్మాణం కోసం



బేస్మెంట్ పూర్తి అయితే ప్రభుత్వం మీ తదుపరి కట్టుబడికి లక్ష రూపాయలు మీ అకౌంట్ లో జమ చేస్తుందని,ఆ తదుపరి 2 లక్షలు జమ చేస్తుందని తెలియజేసి ప్రతి ఒక్క పేద కుటుంబం ఇళ్ళు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని,రాజీవ్ యువ వికాస్ పథకం కింద 50 వేల నుండి నాలుగు లక్షల రూపాయల వరకు రుణాలు పొందేందుకు అవకాశం ఉన్నందున అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు అయ్యేలా బ్యాంక్ అధికారులను ఒప్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జడ్పీ సీఈఓ శోభా రాణి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు త్వరితంగా పరిష్కరించాలి...

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
**- టెలిఫోన్, వాట్సాప్ ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరణ**

నిర్మల్ జిల్లా:- (ప్రతినిధి-సాయన్న )మే 12 ( తెలంగాణ పత్రిక )ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, భూ సమస్యలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు తదితర అంశాలపై ప్రజలు తమ వినతులను కలెక్టర్‌కు అందించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులో పరిష్కరించాలంటూ శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను శాఖల వారీగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పరిష్కార వివరాలను రిమార్కుల విభాగంలో నమోదు చేయాలని సూచించారు. సమస్య పరిష్కారానికి సంబంధించిన సమాచారం దరఖాస్తుదారులకు తప్పనిసరిగా తెలియజేయాలన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన టెలిఫోన్ ప్రజావాణిలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫోన్లను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. దూర ప్రాంతాల ప్రజలు 91005 77132 నంబరును సంప్రదించి వాట్సాప్ ద్వారా సమస్యలు పంపవచ్చునని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని, అభ్యంతరాలను స్వీకరించాలని తెలిపారు. అలాగే రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తులను మండల స్థాయిలో పరిశీలించి బ్యాంకులకు పంపించాలని సూచించారు. జిల్లాలో అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ఉపాధి హామీ పనుల్లో త్రాగునీరు, టెంట్, ఓఆర్ఎస్ పొట్లాల అందుబాటును ఉంచాలన్నారు. ఇటీవల రుణాల మంజూరులో రాష్ట్రస్థాయిలో ఉత్తమ స్థానంలో నిలిచిన గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులకు, సిబ్బందికి కలెక్టర్, అదనపు కలెక్టర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి



**-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 12 తెలంగాణ పత్రిక: ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. పంజాగుట్ట ప్రజా దర్బార్ ముఖ్యమంత్రి ఫిర్యాదులను మంత్రి ద్వారా ఈ జిల్లాకు



సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు. జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి ఫిర్యాదులు మొత్తం 66 వచ్చాయి చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి జిల్లా అదనపు( రెవిన్యూ) కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు. వనపర్తి జిల్లా జడ్పీ సీఈఓ అదనపు లోకల్ బాడీస్ స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య. జిల్లా డి ఆర్ డి అధికారియాలు ఉమాదేవి. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. వనపర్తి జిల్లా కలెక్టర్ సీసీ కిరణ్ కుమార్ రెడ్డి. వివిధ శాఖల అధికారులు ఫిర్యాదు దారులు తదితరులు పాల్గొన్నారు.

# భూమి రిటర్న్ చేయించాలని ప్రజావాణి లో ఫిర్యాదు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 12 తన కొడుకుకి చేసిన భూమి మళ్లీ నాకు రిటర్న్ చేయించాలని యాదాద్రి కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో సోమవారం మండలంలోని కుర్రారం గ్రామానికి చెందిన మహిళ వేడుకొన్నది. వివరాల్లోకి వెళ్తే రాజపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన బొంగోని అండమ్మ సర్వేనెంబర్ 69/లు లో 1.03గుంటలు భూమిని తన కుమారుడు బొంగోని కనకయ్యకు తనని పోషిస్తానని నమ్మిస్తే రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపింది.నేను రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత తనను పలు రకాలుగా భౌతికంగా మానసికంగా శారీరకంగా హింసలు పెడుతూ వేధిస్తున్నాడని తిండి కూడా పెట్టడం లేదని వెంటనే తన భూమి తనకు రిటర్న్ చేయించేందుకు కృషి చేయాలని ఫిర్యాదులో వేడుకున్నది.

# రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండాను ఎగురవేయాలి

తుర్కపల్లి ,మే 12( తెలంగాణ పత్రిక) రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ అన్నారు. సోమవారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కమిటీ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల మరణించిన భారత జవాన్ మురళి నాయక్ కు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత్, పాకిస్తాన్ యుద్ధంలో దేశ ప్రధానిగా మోడీ ఉన్నారు కాబట్టి దేశ ప్రజలు గుండెల మీద చేతులు పెట్టుకొని నిద్ర పోతున్నారని అన్నారు .భారత సైనికులకు పూర్తి స్వేచ్ఛని ఇచ్చి మన భారత సైన్యం యొక్క శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాటపెంటయ్య, మాజీ మండల అధ్యక్షులు శత్రు నాయక్, లక్ష్మీనారాయణ, కందుకూరి చలమయ్య, నరేంద్ర నాయక్, ఆకుల రమేష్, ఆకుల సైదులు, చాంద్ పాషా, జక్కుల వెంకటేష్, ఆంజనేయులు, బొల్లు నరసింహ, మోత్కుపల్లి బిక్షపతి, రమేష్ నాయక్, రాము నాయక్,



ఆకుల భాస్కర్, చిలుకూరి రమేష్, గోనే కృష్ణ, రాగుల శేఖర్, పాముల రవి, రామచంద్రన్ ,ఆకుల శ్రీనివాస్, కందుకూరి వేణు, భాను ,పాముల ప్రవీణ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి





**- ప్రజావాణి ఫిర్యాదులు- 53.**
**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) జి.సంపత్ రావు.**

ఏటూరునాగారం(ములుగు) మే12 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్::ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. సంపత్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ సంపత్ రావు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 53 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 16, గృహ నిర్మాణ శాఖకు 08, పెన్షన్ 02, ఇతర శాఖలకు సంబంధించినవి 27 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీచేసిపరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు,రెవెన్యూసిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ద్వార భాదితులకు బరోసా కల్పిస్తున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**- వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయమం ప్రజావాణిలో 07 ఫిర్యాదులు**

వనపర్తి జిల్లా ప్రతినిధి మే12 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 07 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజావాణిలో మొత్తం 07 ఫిర్యాదుల్లో 2.భూతగాదాల ఫిర్యాదులు, 2.కుటుంబ తగదాల ఫిర్యాదులు, 3.పరస్పర గొడవల కు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.



# స్పందించిన అధికారులు.. డబ్బులు రికవరీ... కొనుగోలు కేంద్రం నుంచి లారీ తొలగింపు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 12 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల నుంచి వెయిటింగ్ చార్జి పేరున వసూలు చేసిన డబ్బులను రికవరీ చేసి సోమవారం వ్యవసాయ అధికారిని పద్మజ రైతుకు అందజేశారు.బాల నర్సయ్య కొలనుపాక లారీ నెంబర్ ఏ పి 16టీవై1839 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నడవకుండా తొలగించినట్లు తెలిపారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అవినీతిని శనివారం బయట పెట్టగా అధికారులు స్పందించి మోసపోయిన రైతుకు వ్యవసాయ అధికారి పద్మజ రైతు రాజం సత్యనారాయణకు 1500 రూపాయలు లారీ డ్రైవర్ నుంచి రికవరీ చేసి అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటా కాగానే ఎన్ని బస్తాలు కాంటా అయ్యాయి రసీదు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వెంటనే మార్చుకోవాలని సిబ్బందిని హెచ్చరించారు.కాంట రసీదు



ఉన్న తర్వాత ఎలాంటి కోతలు విధించరాదని అలా విధిస్తే కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.స్పందించిన అధికారులకు సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం హర్షం వ్యక్తం చేస్తూ రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదు అన్నారు.కార్యక్రమంలో ఏఈఓ ఆంజనేయులు, రఘుపాల్,గోపగాని యాదగిరి, రైతులు ఉన్నారు.

# భారత్‌కు బలోచ్ లిబరేషన్ ఆర్మీ కీలక సూచన

భారత్, పాక్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో సరిహద్దుల్లో ప్రశాంత వాతావరణం నెలకొంది. రోజుల తరబడి వినిపించిన కాల్పుల మోతలు, బాంబు పేలుళ్ల శబ్దాలు ప్రస్తుతం వినిపించడం లేదు. అయితే, ఈ ప్రశాంతత తాత్కాలికమేనని, పాకిస్థాన్ ను నమ్మొద్దని బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) పరోక్షంగా భారత్ కు సూచించింది. పాక్ ఊసరవెల్లిలాంటిదని, దాని మాటలను నమ్మవద్దని పేర్కొంది. భారత సైన్యం ధాటికి తట్టుకోలేక, సైనిక ఘర్షణను ఆపేందుకు పాకిస్థాన్ తాత్కాలిక యుద్ధ వ్యూహంగా ఈ శాంతి, సోదరభావం ప్రవచనాలు చెబుతోందని మండిపడింది. కాల్పుల విరమణ ఒక మోసమని, తాత్కాలికమేనని బీఎల్ఏ పేర్కొంది.

# కాల్పుల విరమణ : నిన్నటి కథల నిజానిజాలు



భారత్-పాకిస్తాన్ మధ్య పరాకాష్టకు చేరిన సాయుధ ఘర్షణపై అమెరికా మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ప్రకటన వెలువడింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మొదట ఈ విషయం ప్రకటించగా విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ ధృవపర్చారు. ఇరు దేశాల సైనిక ఆపరేషన్ల విభాగం అధిపతులు మాట్లాడుకుని సంపూర్ణంగా, తక్షణమే దీన్ని అమలు చేయాలని నిర్ణయించుకున్నట్టు ప్రకటన వెలువడింది. అమెరికా హర్షించింది. అయితే తమ షరతుల మేరకే కాల్పుల విరమణ జరుగుతున్నట్టు భారత ప్రధాని మోడీ చెప్పారని ఆయనను కలిసిన ప్రతినిధులు వెల్లడించారు. ఇది ఏ మేరకు పూర్తిగా అమలవుతుందన్న దానిపైనా సందేహాలు కొనసాగుతున్నా ఒక కీలక ఘట్టం ముగిసినట్టుగా చెబుతున్నారు. మూడో దేశం ముచ్చటే లేదని మాట్లాడిన ఇండియా ఎందుకు అంగీకరించిందన్న దానిపైనా అనేక కథనాలు వస్తున్నాయి. ఏమైనా పహల్గాంలో టెర్రరిస్టుల ఘాతుక హత్యాకాండకు ప్రతిస్పందనగా పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేసిన దాడులు, దానికి ప్రతీకారంగా మళ్లీ పాక్ మన సరిహద్దుల్లో సాగించిన కాల్పుల్లో మరణాలు తీవ్ర పరిస్థితికి దారితీశాయి. ఈ నేపథ్యంలో గత కొద్ది రోజుల సంఘపరివార్ అనుకూల శక్తులు, అంతర్జాతీయ సామ్రాజ్యవాద సమాచార మీడియా, సంచలనాల కథకులు వారి వారి పద్ధతుల్లో నడిపించిన ప్రచారాల తీరు అర్థమవుతుంది. సమయం సందర్భాలతో నిమిత్తం లేకుండా ఇలా జరగాలని, ఇలా జరగలేదని నిర్దేశించే యాంత్రికత, వివిధ శక్తుల పాత్ర, అంతర్జాతీయ ప్రభావం, ఆయుధ సంపత్తి గురించి కూడా అనేక అర్ధసత్యాలు, అవాస్తవాలు తెలుస్తాయి.1. జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల కుట్ర చాలా తీవ్రమైంది, అమానుషత్వం నిండింది. జమ్ము కాశ్మీర్‌లో ప్రజాస్వామ్య వాతావరణం నెలకొనకుండా, సామాన్య ప్రజా జీవితం పునరుద్ధరణ జరగకుండా అడ్డుకోవడం పాక్ ప్రేరిత శక్తుల మొదటి పథకం. దేశ ప్రజల మధ్య మతాలవారీగా చిచ్చు పెట్టడం ఎందుకు? గతంలోనూ ఉరి, బాల్కోట్ సైనిక కేంద్రాలపై ఉగ్రవాద దాడులు, దానికి ప్రతి చర్యలు జరక్కపోలేదు. కానీ ఇక్కడ పనిగట్టుకుని పథకం ప్రకారం నిరాయుధులైన నిస్సహాయ యాత్రికులను దుర్మార్గంగా కాల్చి చంపారు. దేశంపై జరిగిన ఈ దాడిని ఒక మతంపై దాడిగా పక్కదోవ పట్టించేందుకు వారు పాచిక వేశారు. ఈ టెర్రరిస్ట్ శక్తులకూ, వాని వెనకనున్న పాకిస్తాన్ సైనిక కూటమికి పాఠం చెప్పడం తప్పనిసరి. 1980లో ఆఫ్ఘనిస్తాన్‌లో ప్రగతిశీల ప్రభుత్వాన్ని కూలదోసేందుకు కుట్రలు మొదలైనప్పటి నుంచి పాకిస్తాన్ రకరకాల ఇస్లామిక్ తీవ్రవాద శక్తులకు శిక్షణా కేంద్రంగా మారిపోయింది. ఎక్కడో ఒకచోట ఈ కుట్రలకు ప్రతి చర్య తప్పనిసరి. వారి పాత్ర నిర్ధారించే సాక్ష్యాధారాలు సేకరించటం అవసరమే అవుతుంది. అంతర్జాతీయ వేదికలపై ఈ అంశాన్ని నిరూపించాలంటే సాక్ష్యాలు కావాల్సిందే.2. పహల్గాం ఘాతుకం తర్వాత దేశంలోనే అన్ని రాజకీయ పార్టీలు టెర్రరిస్టు శక్తులపై తగు చర్య తీసుకోవడానికి ప్రభుత్వానికి మద్దతు ప్రకటించాయి. ఆ చర్య ఏ రూపంలో ఉండాలన్నది అధికారంలో ఉన్న వారు నిర్ణయిస్తారు తప్ప మిగిలిన వారికి అవకాశం ఉండదు. సామాన్య పౌరులకు హాని జరగకుండా చూడాలని కేంద్రానికి స్పష్టం చేశాయి. ఇప్పటివరకు తాము ఉగ్రవాద స్థావరాలపై దాడి చేశామని మాత్రమే మోడీ ప్రభుత్వం చెబుతున్నది. ఆపరేషన్ సిందూర పేరుతో 9 టెర్రరిస్టు స్థావరాలపై దాడి చేసి వచ్చాక కాశ్మీర్ సరిహద్దుల్లో కాల్పుల వర్షం కురిపించిన పాక్ సైన్యం అనేకమంది ప్రాణాలు బలిగొన్నందుకే మళ్లీ దాడి అవసరమైందని చెబుతున్నది. డ్రోన్ యుద్ధాలు, సరిహద్దు కాల్పులు వీటి చుట్టూనే ఘర్షణలు సాగుతున్నాయి.3. గతంలో ఏకపక్షంగా సర్జికల్ స్ట్రైక్స్ జరిపి గొప్పగా ప్రచారం చేసుకున్న తీరుకూ ఇప్పుడు మెజారిటీ కోల్పోయిన ఒక ప్రభుత్వం అన్ని పార్టీలకు ఏదో ఒక రీతిలో సమాచారం ఇచ్చి అడుగులు వేయవలసిన పరిస్థితికీ తేడా కళ్ళ ముందు కనిపిస్తుంది. గతంలోని విమర్శల కారణంగానే కేంద్రం ఎంపిక చేసి మరీ సోఫియా ఖురేషిని, అడ్మిరల్ వ్యోమికను కూర్చోబెట్టవలసి వచ్చింది. ఇది పైపై ఎత్తుగడ అనే అభిప్రాయం తప్పు కాకపోయినా మార్పు మాత్రం గమనించ వలసిందే. మృతుడైన నౌకాదళ అధికారి భార్య హిమాన్షి నర్వాల్ మతపరమైన ద్వేషాలు వద్దని చెప్పడం, ఆమెపై ట్రోలింగ్ జరిగిందంటే దేశ ప్రజలలో లౌకికవాద, మత సామరస్య ప్రభావాలు గట్టిగానే పని చేస్తున్నాయని స్పష్టమవుతుంది. మతపరమైన శక్తులను ఖండించటం, ఎదుర్కోవటం ఎంత అవసరమో అకారణ మారణకాండతో కల్లోలం సృష్టించే టెర్రరిస్టు శక్తులను అడ్డుకోవటం కూడా అంత్లే ముఖ్యమని గ్రహించటం అవసరం.4. టెర్రరిజాన్ని ఒక దెబ్బతో అణచివేయాలంటే సైన్యానికి సర్వాధికారాలు దఖలు పరచాలనే ధోరణి కూడా సరైనది కాదు. సైనిక దళాలు పౌర ప్రభుత్వానికి లోబడి ఉండటం భారతదేశంలో రాజ్యాంగ వరవడి. ఇందుకు భిన్నంగా పాకిస్తాన్‌లో సైనిక కూటమి చెప్పు చేతల్లో నామకార్థపు ప్రభుత్వం నడుస్తుంటుంది. ఈ ఇద్దరినీ ఇస్లామిక్ చాందస శక్తులు ఆడిస్తుంటాయి. ఈ మొత్తం వ్యవస్థ సామ్రాజ్యవాద కూటమి చెప్పుచేతల్లో ఉంటుంది. ఇదంతా విష వలయం. గత ప్రభుత్వాలు మెత్తగా ఉంటే మోడీ మాత్రం చాలా శక్తివంతంగా పాకిస్తాన్‌ను తిప్పి కొడుతున్నారని వందిమాగధులు కీర్తిస్తుంటారు. మరోవైపున సైనిక దళాలతో సమీక్షిస్తూ ఎప్పుడు ఎక్కడ ఎలా ఏ చర్య తీసుకోవాలో వాటికే సర్వాధికారాలు ఇచ్చినట్టు అధికార సమాచారం విడుదలవుతుంది. కానీ అంతిమంగా ప్రభుత్వ నిర్ణయాలు, నిర్దేశాల ప్రకారమే సైన్యం వ్యవహరించాల్సి ఉంటుంది. పాకిస్తాన్ తరహాలో భారతదేశంలో సైన్యం పౌర ప్రభుత్వం సమతుల్యత దెబ్బ తినడానికి ఆస్కారం ఇవ్వకూడదు.5. ఇక తీవ్రవాదానికి, దాన్ని పెంచి పోషించే పాకిస్తాన్‌కు సమాధానం చెప్పాలంటే ఇజ్రాయిల్ తరహాలో నిర్దాక్షిణ్యంగా దాడి చేయాలని కొంతమంది చెబుతుంటారు. మరీ దారుణంగా గాజాపై ఇజ్రాయిల్ మరణాంతక దురాక్రమణను నమూనాగా తీసుకోవాలనే అవగాహనా రాహిత్యం చూస్తున్నాం. ఇలా వాదించే వారిలో కొందరు విద్యార్థులు కూడా వున్నారు. ప్రజాస్వామ్యం, శాంతి, సహకారం వంటి కనీస విలువలు తెలిసిన వారెవరూ ఇలా మాట్లాడరు. ఇజ్రాయిల్‌తో ఇండియా 40 ఏళ్లకు పైగా ప్రత్యక్ష సంబంధాలు పెట్టుకోకపోవడానికి కారణం%ౌ%పాలస్తీనా ప్రజలపై, అరబిక్ భూభాగాలపై దాని దురాక్రమణ, యుద్ధాలు దురంతాలే. ఇండియా వాస్తవానికి అరబ్బులతో సన్నిహితంగా ఉంటూ ఇజ్రాయిల్‌ను దూరం పెట్టింది. అసలు గాజాపై ఇజ్రాయిల్ మారణకాండతో భారతదేశాన్ని పోల్చుకోవడమే అమానవీయం.6. యుద్ధంలో ముందుగా బలయ్యేది సత్యమేనని నానుడి. దాడులు, సంఘర్షణల వార్తలను అత్యుత్సాహంతో ప్రసారం చేసే ఆర్ణబ్ గోస్వామి లాంటి దురభిమాన శక్తులను స్వయంగా రక్షణ శాఖ తగదని హెచ్చరించవలసి వచ్చింది. సైనిక దళాల కదలికలు వాంఛనీయం కాదని హెచ్చరించింది. అనేక మీడియాలు మరీ ముఖ్యంగా సోషల్ మీడియా సంస్థలు తామే యుద్ధ భూమిలో ఉన్నట్టుగా ఊహించుకుంటూ ఉద్రిక్తతలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నాయి. నిజం చెప్పాలంటే ఇప్పటికి చూస్తున్నది పరిమితమైన ఘర్షణ మాత్రమే. నిజంగా జరిగిన లాభనష్టాలు నెమ్మదిగాకానీ బయటికి రావు. ఈ కథనాలన్నింటిని పూర్తిగా నమ్మేసి పూనకాలు తెచ్చుకోవడం అవసరరలేని పని. బలూచిస్తాన్‌లో తిరుగుబాటు ఘటనలు నిజమైనా, అది విడిపోయినట్టుగానీ మొత్తం పాక్ కుప్పకూలిపోతున్నట్టుగానీ చిత్రించడం నిరాధారమే. భారత పాకిస్తాన్ లు ఇప్పుడు కాల్పుల విరమణకు అంగీకరించాయంటేనే వచ్చిన కథనాలు ఎంత అతిశయాలతో నడిచాయో అర్థమవుతుంది.

# పిల్లలు పుస్తకాలు ఎందుకు చదవాలి?



పాఠాలు చదవడానికే సమయం చాలడం లేదు. ఇతర పుస్తకాలు చదవడానికి సమయం ఎక్కడ ఉంది? పిల్లలు చదివేది కథల పుస్తకాలే కదా! కథల్లో ఏముంది కాలక్షేమం చేయడానికి తప్ప. ఇది చాలామంది తల్లిదండ్రుల, టీచర్ల అభిప్రాయం. ఈ అభిప్రాయమే పిల్లల భవిష్యత్తును దేశాభివృద్ధిని దెబ్బతీస్తున్నది. ఎందులోనూ నైపుణ్యంలేని వ్యక్తుల్ని తయారు చేసి ఈ విద్యా వ్యవస్థ మానవ వనరుల్ని వృథా చేస్తున్నది. ఈ విషయాల గురించి లోతుగా పరిశీలిద్దాం.అక్షరాలు వచ్చిన వాళ్లంతా విద్యావంతులు కాదు. విశాల ప్రపంచాన్ని మానవ సమాజాన్ని ఎవరు అర్థం చేసుకుంటారో వాళ్లే నిజమైన విద్యావంతులు. అలాంటి విశాల ప్రపంచం పుస్తకాలు చదవడం ద్వారా మాత్రమే అర్థమవుతుంది. వేల సంవత్సరాలుగా మనుషులు సంపాదించిన జ్ఞాన సంపద పుస్తకాలలో నిక్షిప్తమై ఉంది. ఆ సంపద ఎవరికి వారు స్వయంగా తవ్వి తీసుకోవాలి. ఎవరూ సహాయం చేసేవారు ఉండరు. మరి పాఠ్యపుస్తకాలలో ఉన్నది ఏమిటి? అది చాలదా? పాఠ్య పుస్తకాలలో ఉన్నది సముద్రంలో నీటి బొట్టంత. బడిలో చదువు టీచర్ పిల్లల చేయి పట్టుకొని నడక నేర్పడం లాంటిది. ఎల్లకాలం వెంట ఉండి చేయి పట్టుకుని నడిపించేవారు ఉండరు. తనకు తాను నడవగలగాలి, పరుగెత్తాలి. పాఠ్యపుస్తకాలు చదివి పరీక్షలు రాయడం ఊపిరి బిగబట్టి 100 మీటర్ల పరుగు పందెంలో పాల్గొనడం లాంటిది. ఇది చాలదు. జీవిత కాలం ప్రశాంతంగా పరుగు తీయాలి. వివిధ రకాల పుస్తకాలు ఇందుకోసం చదవాలి.తెలివిగల తల్లిదండ్రులు తమ బిడ్డలకు పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలు చదవమని ప్రోత్సహిస్తారు. రకరకాల పుస్తకాలు తెచ్చి పిల్లలకు ఇస్తారు. పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారు. అజ్ఞానులు పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర పుస్తకాలు చదవకుండా కాపలా కాస్తారు. తమ బిడ్డల భవిష్యత్తుకు అడ్డుకట్టలు వేస్తారు. పసితనం నుండి ఇతర పుస్తకాలు చదివే పిల్లలతో పాఠ్యపుస్తకాలకే పరిమితమైన పిల్లలు ఎన్నడూ పోటీ పడలేరు.ఎంత ఎక్కువగా పుస్తకాలు చదివితే అంత బాగా రాయడం నేర్చుకుంటారు. కింది తరగతుల్లో తప్పులు లేకుండా రాయడానికి ఇంపోజిషన్లు చూసి రాతలు ఇచ్చి పిల్లల్ని వేధిస్తుంటారు. తప్పుల్లేకుండా రాయాలంటే రకరకాల పుస్తకాలు ఎక్కువగా చదవాలి.మాట్లాడే భాషకు రాసే భాషకు తేడా ఉంటుంది. ఈ తేడాను పుస్తకాలు ఎక్కువగా చదవడం ద్వారా మాత్రమే తెలుసుకుంటారు. రాసే భాష కూడా సులభంగా నేర్చుకుంటారు. తన అభిప్రాయాల్ని స్పష్టంగా తెలియజేస్తారు. ఎందుకంటే చదవడం ద్వారా వాక్య నిర్మాణంతో పాటు రకరకాల శైలులు తెలుసుకొని ఉంటారు. లేకపోతే రాయడానికి ఇబ్బంది పడతారుపిల్లలకు ఇష్టమైనవి ఎలాంటి పుస్తకాలయినా చదవచ్చు. అయితే మొదటి దశలో ప్రతి ఒక్కరూ కథల పుస్తకాలు ఇష్టపడతారు. కథల పుస్తకాల్లో ఏముంది? అని చాలామంది ప్రశ్నిస్తారు. కథల పుస్తకాల్లో మొత్తం మానవ సమాజం అంతా ఉంది. మనిషి సంఘజీవి. తమ ఇరుగు పొరుగు వారితో కలిసి జీవిస్తూ వారి విషయాలు తెలుసుకుంటూ తనతో పోల్చుకుంటూ మంచి చెడులు అర్థంచేసుకుంటారు. ఇది మానవ సహజం. అందుకే కథలంటే పిల్లలు ఇష్టపడతారు. రకరకాల మనుషుల స్వభావాలు, మంచి చెడులు, సమస్తము తెలుసుకుంటారు. కథల ద్వారా కాకపోతే ఇవన్నీ ఎలా తెలుస్తాయి? ఇలా కథల పుస్తకాల మీద ఇష్టం పెరిగి పెద్దవారయ్యే కొద్దీ ఇతర పుస్తకాల మీదికి మనసు మరలుతుంది. చరిత్ర, 'భూగోళం', ఇతర శాస్త్ర గ్రంథాలు చదవడం క్రమంగా అలవాటు అవుతుంది. తమకిష్టమైన సబ్జెక్టు ఏదో దానికి సంబంధించిన పుస్తకాలు మరింత లోతుగా చదువుతారు. ఇలా చదవడం వలన ఏదో ఒక దాంట్లో ప్రవేశం జరిగి నైపుణ్యం సంపాదిస్తారు.

# గ్రీవెన్స్ డే- బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

## – జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల జిల్లా,తెలంగాణ పత్రిక, మే 12 జగిత్యాల జిల్లా లో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా, జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి,సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# పత్తి కొనుగోలుకు సన్నద్ధం



నరసరావుపేట: పత్తి కొనుగోళ్లకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిద్ధమైంది. పల్నాడు జిల్లా పరిధిలో ఏడు చోట్ల కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అనుమతులు వచ్చాయి. పత్తి జిన్నింగ్ పరిశ్రమల్లో, మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు తెరవనున్నారు. జిల్లాలో 65,826 వేల హెక్టార్లలో పత్తి సాగైంది. గతం కంటే పత్తి సాగు తగ్గింది. ప్రస్తుతం పత్తి కొనుగోళ్లకు సీసీఐ ఆసక్తి చూపడంతో ధరల పెరుగుదలపై రైతుల్లో ఆశలు చిగురించాయి. 2024–25 సంవత్సరానికి పత్తి మద్దతు ధరను సీసీఐ ప్రకటించింది. పొడుగు పింజ రకానికి క్వింటా రూ.7,521, పొట్టి పింజకు రూ.7,121గా నిర్ణయించింది. గత ఏడాది మొదటి రకానికి రూ.7,020, రెండో రకానికి రూ.6,620 ప్రకటించారు. ఈ ఏడాది క్వింటాపై రూ.501 పెంచింది. జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏడు చోట్ల పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. చిలకలూరిపేట మార్కెట్ యార్డు పరిధిలో శ్రీవెంకట కృష్ణా ఎంటర్ ప్రైజెస్, శ్రీఉమామహేశ్వర కాటన్, పిడుగురాళ్ల పరిధిలోని లక్ష్మీగణపతి కాటన్‌మిల్, అమరలింగేశ్వర ఎంటర్ ప్రైజెస్, సత్తెనపల్లి పరిధిలో విజయచైతన్య ఎంటర్ ప్రైజెస్ ప్రైవేటు లిమిటెడ్, లక్ష్మీకాటన్ ట్రేడింగ్ కంపెనీ, మాచర్ల పరిధిలోని లక్ష్మీనరసింహ జిన్నింగ్ మిల్‌లో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో పత్తి ధరలు నేలచూపు చూస్తున్నాయి. రైతులకు పత్తి చేతికందిన తొలినాళ్లలో క్వింటా రూ.7,500 నుంచి రూ.8వేల వరకు పలికింది. ఈ నేపథ్యంలో మంచి ధరలు ఉంటాయని అందరూ భావించారు. కొన్నిరోజులకేధరలు తగ్గుముఖం పట్టాయి.ప్రైవేటు వ్యాపారులు నాణ్యతనుబట్టి క్వింటాలుకు రూ.5,500 నుంచి రూ.6,500 వరకు ఇస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నాణ్యత లేని పత్తి వస్తుందని వ్యాపారులు ధరలో కోత విధిస్తున్నారని కర్షకులు తెలిపారు. పెట్టుబడులకు అప్పులు తెచ్చిన రైతులు, మరోవైపు వరి,మిరప పంటల కు పెట్టుబడులు పెట్టాల్సిన వారుపత్తి దిగుబడులను అయిన కాడికి అమ్ముకోవాల్సివస్తోంది. ఇదే అదునుగా భావించిన వ్యాపారులు ధరలు బాగా తగ్గించికొనుగోలు చేస్తున్నారు. క్వింటాకు రూ. 7వేలైనా వస్తుందని రైతు లు ఆశించినా పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. తాజాగా సీసీఐ కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయాలని నిర్ణయించటంతో మంచి ధరలులభించే అవకాశాలున్నాయని పలువురు పేర్కొంటున్నారు. రైతులుతమ సమీపంలోని సచివాలయం,రైతుసేవా కేంద్రాల్లో ముందస్తుగా పేర్లనమోదు చేసుకోవాలి. తర్వాత కొనుగోలు తేదీ, ఏ కేంద్రానికి వెళ్లాలో వివరాలు సమాచారం అందుతుంది. రైతులు ఆరోజుపత్తిని తీసుకెళ్లాల్సి ఉంటుంది. గతంలో పత్తి రైతులంతా కేంద్రాల వద్ద బారులు దీరే పరిస్థితి. గంటలు, రోజుల తరబడి నిరీక్షించాల్సి వచ్చేది. వాహనాల అద్దె, నిర్వహణ ఖర్చులను భరించాల్సి వచ్చేది. ప్రస్తుతం సులువుగా అమ్మకాలు జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతులు మధ్యవర్తులకు కాకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద మధ్యవర్తులు వస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జేసీ సూరజ్ గనోరే హెచ్చరించారు.

# వారసుల సక్సెస్ రేటు ఎంత..?

రాజకీయ పార్టీలు వారసులకు పగ్గాలు అప్పగించడం పరిపాటి. ప్రధానంగా ప్రాంతీయ పార్టీల్లో వారసులదే పార్టీలో ఆధిపత్యం. తండ్రులు, తాతలు స్థాపించిన పార్టీలను వీరు సక్రమంగా జనంలోకి తీసుకెళ్లి సక్సెస్ అవుతున్నారా? లేదా? అంటే సక్సెస్ రేటు మాత్రం తక్కువగానే ఉందని చెప్పాలి. దేశ వ్యాప్తంగా అనేక మంది ప్రాంతీయ పార్టీలను నెలకొల్పి తమ రాష్ట్రాల్లో అధికారాల్లోకి తెచ్చారు. కానీ వారసుల టైం వచ్చేసరికి మాత్రం పార్టీ వ్యవహారం మాత్రం తలకిందులవుతుంది. ఎక్కువ శాతం ఓటములు వారి ఖాతాల్లో పడుతున్నాయి. దీంతో వారసులు పార్టీని సక్రమంగా నడపలేకపోతున్నారని, తండ్రులే బెటర్ అన్న కామెంట్స్ పొలిటికల్ పార్టీల్లో ఉన్నాయి.. ఉత్తర్ ప్రదేశ్ లో సమాజ్ వాదీ పార్టీని ములాయం సింగ్ యాదవ్ నుంచి పగ్గాలు అందుకున్న తర్వాత అధికారంలోకి ఒకసారి మాత్రమే అఖిలేష్ యాదవ్ పార్టీని తీసుకురాగలిగారు. ఎక్కువ సార్లు ఓటమి చవి చూశారు. తన తండ్రి స్థాపించిన పార్టీని సక్రమంగా నడపలేకపోయారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక బీహార్ లోనూ లాలూ ప్రసాద్ యాదవ్ రాష్ట్రీయ జనతా దళ్ నేతృత్వంలో పార్టీని అధికారంలోకి తేగలిగారు. పలుమార్లు ముఖ్యమంత్రిగా కూడా ఆయన చేశారు. కానీ ఆయన తనయుడు తేజస్వి యాదవ్ చేతుల్లోకి వచ్చిన తర్వాత అది పూర్తిగా ఓటమి అంచునే తిరుగుతూ ఉంది. ఇక కాంగ్రెస్ పార్టీని తీసుకుంటే ఇందిరాగాంధీ పరావాలేదనిపించారు. తర్వాత రాహుల్ గాంధీ ఓకేలా పార్టీని విజయం వైపు నడిపించారు. తర్వాత వారసురాలిగా సోనియా గాంధీ కూడా రెండు సార్లు అధికారంలోకి తేగలిగారు. తర్వాత రాహుల్ గాంధీ నేతృత్వంలో రెండుసార్లు పార్టీ ఓటమి పాలయ్యింది. దక్షిణాది రాష్ట్రాల్లో... మహారాష్ట్రలో శివసేన కూడా అంతే. బాల్ థాక్రే ఉన్న సమయంలో ఒక ఊపు ఊపిన శివసేన నేడు వారసుడు ఉద్ధవ్ థాక్రే హయాం వచ్చేసరికి డీలా పడింది. రేపు ఆయన వారసుడు ఆదిత్య థాక్రే ఏ మేరకు పార్టీని నడుపుతాడన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్క ఒడిశాలో మాత్రమే తన తండ్రి స్థాపించిన పార్టీని ఐదు సార్లు అధికారంలోకి నవీన్ పట్నాయక్ తేగలిగారు. మొన్నటి ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అలాగే కరుణానిధిని లెగసీని స్టాలిన్ ఒకసారి అందుకున్నారు. రెండోసారి ఆయన పార్టీని అధికారంలోకి తెస్తారా? అన్నది చూడాల్సి ఉంది. కర్ణాటకలోనూ దేవెగౌడ పలుమార్లు అధికారంలోకి తెచ్చిన జేడీయూను ఆయన తనయుడు కుమారస్వామి పార్టీని అధోగతి పాల్జేశారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఏతా వాతా తేలిందేంటంటే దేశంలో అన్ని రాష్ట్రాల్లో వారసులను జనం పెద్దగా ఆదరించలేదు. తెలుగు రాష్ట్రాల్లో... ఇక తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. ఎన్టీఆర్ వారసులు ఎవరూ రాజకీయాల్లోకి రాకపోయినా ఆయన వారసుడిగా చంద్రబాబు నాలుగుసార్లు అధికారంలోకి తెచ్చారు. అదే తన తండ్రి పేరు మీద అన్న తెలుగుదేశం పార్టీ పెట్టి ఎన్టీఆర్ తనయుడు హరికృష్ణ నెగ్గుకురాలేకపోయారు. ఇక కాంగ్రెస్ పార్టీని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండుసార్లు పార్టీని అధికారంలోకి తేగలిగారు. ఆయన కుమారుడు జగన్ రెండుసార్లు ఓటమి పాలయి, ఒకసారి అధికారంలోకి తేగలిగారు. వైఎస్ కుమార్తె షర్మిల అయితే పార్టీ పెట్టడం, విలీనం చేయడం కూడా జరిగిపోయాయి. ఇక తాజాగా లోకేష్ కు కూడా ప్రమోషన్ ఇవ్వాలని, ప్రభుత్వంలో ప్రాధాన్యత ఇవ్వాలని వినిపిస్తున్న డిమాండ్ కూడా సీనియర్ నేతలు చేస్తుండటంతో వారసుల సక్సెస్ రేటుపై చర్చ జరుగుతుంది. వారసులు ఎక్కువగా రాజకీయంగా విఫలమవుతున్నారన్నదే పొలిటికల్ ఫిగర్స్ చెబుతుండగా, సీనియర్ నేతలు మాత్రం అవేమీ పట్టించుకోకుండా ప్రాపకం కోసం ప్రయత్నిస్తున్నారు. మరి చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

# పసుపు బోర్డు క్రెడిట్ వార్...



నిజామాబాద్: తెలంగాణకు మోడీ సర్కార్ ఇచ్చిన కానుకగా.. పసుపు బోర్డు అంటూ బీజేపీ చేసిన ప్రచారపు ఆనందం కాసేపైనా నిలవలేదు. తాము లేఖ రాయడం వల్లే ఇదంతా జరిగినట్టుగా కాంగ్రెస్ మంత్రి తుమ్మల కామెంట్ చేయడంతో కాక చెలరేగింది. మంత్రి తుమ్మల కామెంట్‌పై ఎంపీ అరవింద్ బదులిస్తూ.. ఎడ్లబండి వెళ్తున్నప్పుడు తుమ్మల అనే ఈగ వాలి తానే చక్రాలను తిప్పుతున్నట్లు భావిస్తుందని ఎద్దేవా చేశారు. దీంతో తుమ్మల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సైతం ఇదే అంశంపై స్పందించడంతో.. వ్యవహారం మరో మలుపు తీసుకుంది. కవితతో పాటు కేటీఆర్ సైతం సరిగ్గా ఇలాంటి అభిప్రాయమే వ్యక్తం చేయడంతో.. రఘునందన్ మరో కోణంలో ఈ అంశంపై స్పందించారు. ఏకంగా కవిత ఆరోగ్యంపై అనుచిత వ్యాఖ్యలు చేసి అడ్డంగా బుక్ అయ్యారు. పసుపుబోర్డును తాము స్వాగతిస్తున్నామనీ. అయితే ప్రారంభంపైనే తమకు తీవ్ర అభ్యంతరాలున్నాయన్నది కవిత వాదన. ఇదొక పార్టీ కార్యక్రమంలా నడిచిందని. తాము స్థానిక ప్రజా ప్రతినిధులమనీ.. మాకు ఆహ్వానాలు అందలేదనీ.. 2014 నుంచి 18 వరకూ పసుపుబోర్డు కోసం తాను పార్లమెంటు వేదికగా పోరాటం చేశాననీ.. కవిత.జక్రాన్ పల్లి దగ్గర ఎంపీ ధర్మపురి అరవింద్ ఎయిర్ పోర్టు తీసుకురావాలనీ,కంబోడియా మలేసియా లాంటి దేశాల నుంచి తక్కువ క్వాలిటీ పసుపు దిగుమతులు జరుగుతున్నాయనీ, ఇదే అంశంపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ను తాను రెండు సార్లు కలిశాననీ, బోర్డుతో పాటు మద్దతు ధర ఉంటే రైతులకు న్యాయం జరిగిందని గతం నుంచీ తాము ఇదే డిమాండ్ చేశామనీ అంటారు...!




# మా పోరాటం ఉగ్రవాదుల పైనే.. పాక్ నష్టానికి వారిదే బాధ్యత

## పీవోకేలో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతం

## పటిష్ఠ నిఘాతో దాడులను తిప్పికొట్టాం..

(తెలంగాణ పత్రిక బ్యూరో): ఆపరేషన్ సింధూరలో భాగంగా జరిపిన దాడుల్లో ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు రక్షణ అధికారులు స్పష్టం చేశారు. ఉగ్రవాదం,ఉగ్రవాదులపైనే తమ పోరు అని ఆపరేషన్ సిందూర్ పై నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌పై దాడుల వీడియోలను అధికారులు ప్రదర్శించారు. పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయని,ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాయని పేర్కొన్నారు. దీంతో భారత సైన్యం దీటుగా జవాబు ఇచ్చిందని చెప్పారు. పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం చేశారు. పాకిస్థాన్ దాడుల సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రుదుర్భేద్యంగా నిలిచాయని,దాయాది ఆటలు సాగనివ్వలేదన్నారు. అనంతరం పాక్ లోని నూర్‌ఖాన్,రహీమ్ యార్‌ఖాన్ ఎయిర్‌బేస్‌లపై దాడి దృశ్యాలను ప్రదర్శించారు.


**పీవోకేలో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతం: ఏకే భారతి**

పాకిస్థాన్,పీవోకేలో ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేశాం. పీవోకేలో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైంది. ఉగ్రవాదుల శిబిరాలే లక్ష్యంగా మనం యుద్ధం చేశాం. అత్యాధునిక క్షిపణి రక్షక వ్యవస్థలతో పాక్ క్షిపణులు, డ్రోన్‌లను తిప్పికొట్టాం. మన సైన్యానికి,ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశాం. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆకాశ్‌ను ఈఆపరేషన్‌లో సమర్థంగా వినియోగించాం. పాకిస్థాన్‌కు చెందిన సామాన్య పౌరులకూ ఎలాంటి నష్టం చేయలేదు. అదే సమయంలో పాకిస్థాన్ వైపు నుంచి దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. చైనా తయారు చేసిన పీఎల్–15 క్షిపణిని నేలకూల్చాం. పాకిస్థాన్‌కు చెందిన అనేక డ్రోన్లు, మిస్సైళ్లను కూల్చివేశాం. ఉగ్రవాదంపై పోరాటంలో పాక్ సైన్యం జోక్యం చేసుకుంటే తిప్పికొట్టాం. కరాచీ సమీపంలోని లక్ష్యాలపైనా దాడులు చేశాం అని ఎయిర్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు.

**పటిష్ఠ నిఘాతో దాడులను తిప్పికొట్టాం: వైస్ అడ్మిరల్ ప్రమోద్**

భారత్ వైపు గగనతల దాడులను తక్షణమే పసిగట్టి నిలువరించామని వైస్ అడ్మిరల్ ప్రమోద్ తెలిపారు. ఎయిర్‌క్రాఫ్ట్ కేరియర్లు,రాడార్లు ఉపయోగించామన్నారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని చెప్పారు. డ్రోన్లు,హైస్పీడ్ మిస్సైళ్లను వినియోగించినట్లు వెల్లడించారు. నౌకాదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలిగినట్లు పేర్కొన్నారు. వందల కి.మీ దూరంలో ఉన్న శత్రుసేనల విమానాలను దగ్గరకు రాకుండా అడ్డుకున్నాం. త్రివిధ దళాలు సమన్వయంతో పనిచేశాయి. మన స్వదేశీ ప్రతిస్పందన దాడి వ్యవస్థ చాలా బలమైంది. సైన్యానికి అండగా నిలిచిన 140 కోట్ల మంది ప్రజలకు ధన్యవాదాలు. ఎలాంటి దాడులనైనా తిప్పికొట్టేందుకు సైన్యం సర్వసన్నద్ధంగా ఉంది అని వైస్ అడ్మిరల్ ప్రమోద్ స్పష్టం చేశారు.


# దేశంలో ఎల్‌నినో తగ్గింది..! అసలు ఎల్‌నినో అంటే ఏమిటి...?



(తెలంగాణ పత్రిక బ్యూరో) భారత వాతావరణ శాఖ (ఐఎండి) తాజా ప్రకటన ప్రకారం,దేశాన్ని ప్రభావితం చేసిన ఎల్ నినో పరిస్థితులు తొలిగిపోయాయి. దీని ప్రభావంతో గత ఏడాది పాటు ప్రతీ సీజన్ ఆలస్యంగా మొదలైందీ కాక,సాధారణ దినాల్లోనూ అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అయితే,ఇప్పుడు ఈ వాతావరణ తారతమ్యం తగ్గిపోయినట్లు అధికారులు వెల్లడించారు. ఎల్ నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలోని ఈశాన్య భాగంలో సముద్రపు ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణ కంటే ఎక్కువగా పెరిగే ఒక ప్రకృతి తత్వం. ఇది ప్రపంచ వాతావరణ నమూనాలను ప్రభావితం చేసే శక్తివంతమైన ఘటన. దీనివల్ల ముఖ్యంగా భారత్‌లో,ఇతర ఆసియా దేశాల్లో వర్షాలపై, ఉష్ణోగ్రతలపై ఎక్కువగా ప్రభావం చూపుతుంది. ఈ నేపథ్యంలో,ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు సాధారణ కంటే నాలుగు రోజుల ముందుగానే కేరళ తీరాన్ని తాకనున్నాయని ఐఎండీ పేర్కొంది. మే 13వ తేదీన అండమాన్ ప్రాంతాన్ని తాకిన రుతుపవనాలు,మే 27 నాటికి కేరళలోకి ప్రవేశించే అవకాశం ఉంది. గత ఏడాది మే 31న రుతుపవనాలు దేశంలో ప్రవేశిస్తాయని ఐఎండీ అంచనా వేసినా,అవి ఒక రోజు ముందుగానే వచ్చాయి. ఈసారి జూన్ నుంచి సెప్టెంబర్ వరకు దేశవ్యాప్తంగా సాధారణ వర్షపాతం కంటే సగటున 105 శాతం అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇది వ్యవసాయ రంగానికి శుభవార్తగా మారనుంది. ముఖ్యంగా ఖరీఫ్ పంటల సాగుకు ఇది బాగా ఉపయోగపడనుంది. ఈ ఏడాది హైదరాబాద్ నగరానికి కూడా అధిక వర్షపాతం నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. వర్షాకాలంలో వరదల ముప్పు పొంచి ఉందని అధికారులు చెబుతున్నారు. నగరంలో తక్కువ స్థాయి ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. పాత కాలనీల్లో మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలంటూ పిలుపు నిచ్చారు.

# తెలంగాణలో ఆందోళనకరంగా అమ్మాయిల సంఖ్య..!

## అత్యధికంగా హైదరాబాద్ జిల్లా,అతి తక్కువగా ములుగు జిల్లా



(తెలంగాణ పత్రిక బ్యూరో) కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో జనగణన విభాగం తాజాగా విడుదల చేసిన ఒక నివేదిక తెలంగాణ రాష్ట్రం గురించి కొన్ని ఆందోళనకరమైన విషయాలను వెల్లడించింది. రాష్ట్రంలో ఆడపిల్లల సంఖ్య క్రమంగా తగ్గిపోతోందని ఈ నివేదిక స్పష్టం చేస్తుంది. 2019లో ప్రతి వెయ్యి మంది మగ శిశువులకు 953 మంది ఆడ శిశువులు జన్మించగా, 2021 నాటికి ఈ సంఖ్య గణనీయంగా పడిపోయింది. 2021లో ప్రతి వెయ్యి మంది అబ్బాయిలకు కేవలం 922 మంది అమ్మాయిలు మాత్రమే జన్మించారు. ఇది నిజంగా కలవరపరిచే విషయం. మరోవైపు,తెలంగాణలో జననాల రేటు గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా ఉన్నట్లు ఈ నివేదిక తేల్చింది. 2021లో గ్రామీణ ప్రాంతాల్లో 1,96,166 మంది పిల్లలు జన్మిస్తే, పట్టణ ప్రాంతాల్లో ఏకంగా 4,15,485 మంది జన్మించారు. అంటే,పట్టణాల్లో జననాల సంఖ్య గ్రామీణ ప్రాంతాల కంటే రెండింతలు ఎక్కువగా ఉంది. 2021లో మొత్తం పుట్టిన పిల్లల్లో 3.18 లక్షల మంది మగ శిశువులు ఉండగా,ఆడ శిశువుల సంఖ్య 2.93 లక్షలుగా నమోదైంది.

ఇక మరణాల విషయానికి వస్తే,2021లో కోవిడ్ మహమ్మారి కారణంగా తెలంగాణలో మరణాల సంఖ్య 15.4శాతం పెరిగినట్లు ఈ నివేదిక వెల్లడించింది. 2021లో గ్రామీణ ప్రాంతాల్లో 1.08 లక్షల మంది మరణిస్తే, పట్టణ ప్రాంతాల్లో 1.26 లక్షల మంది చనిపోయారు. రాష్ట్రవ్యాప్తంగా 2021లో మొత్తం 2.34 లక్షల మంది మరణించగా,వారిలో పురుషులు 1.35 లక్షలు, మహిళలు 98 వేల మంది ఉన్నారు. శిశువుల మరణాల విషయానికి వస్తే గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా శిశువులు మరణించడం గమనార్హం. మరణించిన వారి వయస్సుల ప్రకారం చూస్తే,2021లో మరణించిన 2.34 లక్షల మందిలో 76శాతం మంది 55 ఏళ్లకు పైబడిన వారే ఉన్నారు. వివిధ వయస్సుల వారిలో మరణాల సంఖ్యను పరిశీలిస్తే, 35–44 ఏళ్ల మధ్య వయస్సు వారు 12 వేల మంది,45–54 మధ్య వయస్సు వారు 22 వేల మంది,55–64 మధ్య వయస్సున్న వారు 42 వేల మంది,65–69 ఏళ్ల మధ్య వయస్సు వారు 85 వేల మంది,70 ఏళ్లు పైబడిన వారిలో 51 వేల మంది మరణించారు. నవజాత శిశు మరణాల్లో హైదరాబాద్ మొదటి స్థానంలో ఉండగా, పెద్దపల్లి జిల్లా రెండో స్థానంలో నిలిచింది. 2021లో తెలంగాణలో మొత్తం 6.11 లక్షల మంది పిల్లలు జన్మించగా, అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో 95,666 మంది జన్మించారు. అతి తక్కువగా ములుగు జిల్లాలో కేవలం 3,868 మంది పిల్లలు మాత్రమే జన్మించారు. జననాల విషయంలో హైదరాబాద్ తర్వాత మేడ్చల్, నిజామాబాద్,సంగారెడ్డి, వరంగల్ అర్బన్,నల్గొండ, ఖమ్మం జిల్లాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# మరణించిన మహిళ కూలీల కుటుంబాలను ఆదుకోవాలి

## ఇకనైన కూలీ భీమాను అమలు చేయాలి

### - - డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



దుబ్బాక ప్రతినిధి, మే12(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం భూంపల్లి అక్బర్ పేట మండలం పోతారెడ్డిపేట గ్రామానికి చెందిన దళిత ఉపాధి హామి కూలీలైన గొప దేవమ్మ, బ్యాగరి చంద్రవ్వ సోమవారం రోడ్డు ప్రమాదంలో మరణించారు వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. మహిళ కూలీలు ప్రమాదంలో మరణించడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.. దళిత మహిళ కూలీల మరణం జీర్ణించుకొలేనిదన్నారు. ఇకనైన ప్రభుత్వం స్పందించి రైతు భీమా మాదిరిగా, కూలీ భీమా పధకాన్ని అమలు చేసి కూలీ కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించాలన్నారు. మరణించిన కూలీ కుటుంబాలకు అంత్యక్రియ లకు 50 వేల చోప్పున జిల్లా కలెక్టర్ తన అత్యవసర నిధి నుండి చెల్లించాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం కుటుంబానికి 5లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెండు లక్షల భీమాను 5లక్షలకు పెంచాలని కొరారు.రోడ్డు ప్రమాదాలను ఆరికట్టాడానికి ప్రధాన రహదారుల లో స్పిడ్ బ్రెకర్ లను ఏర్పాటు చేసి నివారణ చర్యలను చేపట్టాలన్నారు.

# ప్రజావాణి ద్వార భాదితులకు బరోసా కల్పిస్తున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్




వనపర్తి జిల్లా ప్రతినిధి మే12 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 07 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజావాణిలో మొత్తం 07 ఫిర్యాదుల్లో 2.భూతగాదాల ఫిర్యాదులు, 2.కుటుంబ తగదాల ఫిర్యాదులు, 3.పరస్పర గొడవల కు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# స్పెషల్ డ్రైవ్ తనిఖీలో ఆర్ఎంపి తిరుపతయ్య ప్రథమ చికిత్స కేంద్రం సీజ్

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 12 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్ల వైద్య, ఆరోగ్యశాఖాధికారి డా.ఎ.శ్రీనివాసులు ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వనపర్తి జిల్లా బృందం రవికుమార్, డిఈఎంఒ, రామకృష్ణ డిఈఒ వనపర్తి జిల్లాలో స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించటం జరిగింది. ఇందులో భాగంగా వనపర్తి జిల్లా న్యూబస్టాండ్ సమీపంలో అర్హతలకు మించి వైద్యం చేస్తున్న తిరుపతయ్య ప్రథమ చికిత్స కేంద్రంను సీజ్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఏ శ్రీనివాసులు మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రతి గ్రామం ప్రతి మండలం ప్రతి టౌన్ ఎప్పుడైనా ఎక్కడైనా తనిఖీ నిర్వహిస్తాం ఆర్ఎంపీలు అర్హతకు మించి, డబ్బు ఆశపడి ప్రథమ చికిత్స కేంద్రంలో చికిత్స నిబంధనలు ఉల్లంఘించి ట్రీట్మెంట్ చేస్తే వారిపై కఠిన చర్య, ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.



# ప్రజలకు మరింత చేరువగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

# అమలు లోకి మరో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్

## -ప్రజలకు సంతృప్తికర సేవలే అంతిమ లక్ష్యం- మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 12 ( తెలంగాణ పత్రిక ):ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలన్న లక్ష్యంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రజలకు మరింత చేరువచేస్తున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న ప్రభుత్వ ఆలోచనలు, ఆకాం క్షలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని కోరారు. రెండవ దశలో భాగంగా రాష్ట్రం లో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సోమవారం నాడు స్లాట్ బుకింగ్ విధానం ప్రారంభమైంది. మొదటి దశలో ని 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో, రెండో దశలో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానాన్ని మంత్రి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సోమవారం తో 47 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానం అమలులోకి వచ్చిందని, వచ్చేనెలలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం అమలు చేస్తా మన్నారు. రిజిస్ట్రేషన్కు వచ్చి గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించి క్యూ లైన్లలో నిల్చోనే పరిస్థితికి అడ్డుకట్ట వేసేందుకు, సమయాన్ని ఆదా చేసేందుకు, పారదర్శకతను తీసుకురావడానికి ఈ స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో క్యూలైన్లకు గుడ్బై చెప్పే రోజులు వస్తాయని దళారులు ప్రమేయం కూడా ఉండబోదన్నారు. ఈ స్లాట్ బుకింగ్ ద్వారా కేవలం 15 నిమిషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుండడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారిక వెబ్ సైట్ (రిజిస్ట్రేషన్.తెలంగాణ. గవర్నమెంట్.ఇన్ )స్లాట్ బుకింగ్ మాడ్యూల్ ద్వారా ఏరోజు వీలుంటే ఆరోజు ఆ సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్లాట్ బుకింగ్ ఉపయోగపడుతుందని అలాగే సేవల్లో జాప్యం, సిఫార్సులు, దళారుల జోక్యం లేకుండా ప్రజలు మెరుగైన సేవలు అందుతాయని అన్నారు. ప్రజల సౌకర్యార్థం అవసరమైన చోట రిజిస్ట్రార్ల సంఖ్యకూడా పెంచుతున్నామని మంత్రి వివరించారు. స్లాట్ బుకింగ్ అనుభవాలు, 10 నిముషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి ( సంతోష్కుమార్ రెడ్డి – ఉప్పల్ ఎస్.ఆర్. వో ఆఫీస్) ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో నా ఇంటి రిజిస్ట్రేషన్ కోసం శుక్రవారమే స్లాట్ బుకింగ్ చేసుకున్నాను. ఐఐసిటీ కాలనీ–బోడుప్పల్ లో ఉంటున్న నేను రిజిస్ట్రార్ ఆఫీసుకు వెళ్లినంత సమయం కూడా అక్కడ రిజిస్ట్రేషన్ ఆఫీసులో పట్టలేదు. కేవలం 10 నిముషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తయింది. మొత్తం అరగంట వ్యవధిలోనే డాక్యుమెంటు తీసుకొని వచ్చేశాం. నిజంగా ఈ విధానం చాలా బాగుంది. దీనివలన ఎక్కడా ఇబ్బంది పడలేదు సరికదా సమయం చాలా ఆదా అయింది. సో హ్యాపీ, 2–3 రోజులు పట్టే పని ఇప్పుడు అరగంటలోనే: ఎ. శ్రీలత ( కాప్రా– ఎస్.ఆర్. వో ఆఫీస్) వడ్డేపల్లికి చెందిన మేము సోమవారం కాప్రా ఎస్.ఆర్. వో ఆఫీస్ లో స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నాం. గతంలో రిజిస్ట్రేషన్కు ఒక రోజంతా ఉండేవారం. తరువాత 2 నుంచి 3 రోజుల తర్వాత మాకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఇచ్చేవారు. ఇప్పుడది లేదు రిజిస్ట్రేషన్ 15 నిముషాల్లో పూర్తవడం, మరో 15 నిముషాల్లో డాక్యుమెంట్లు సిద్ధం కావడం చాలా బాగుంది. రద్దీ లేకుండా ప్రశాంత వాతావరణంలో పని పూర్తయింది. దీనినే కొనసాగించడం ఎంతో ఉత్తమం, ఒకేసారి రిజిస్ట్రేషన్ – మ్యుటేషన్ చాలా సౌకర్యవంతం: సరళ ఎన్. సరళ ( హనుమకొండ – ఎస్.ఆర్. వో ఆఫీస్) హనుమకొండ ఎస్.ఆర్. వో ఆఫీస్ లో సోమవారం ప్రారంభమైన స్లాట్ బుకింగ్ వలన ఒకేసారి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ కూడా జరగడం చాలా సౌకర్యంగా అనిపించింది. గతంలో రిజిస్ట్రేషన్ ఒక తంతు అయితే మ్యుటేషన్ మరో తంతుగా మూడు రోజులకు మించి జరిగేది. కానీ కొత్త స్లాట్ విధానం వలన మా ప్లాట్ రిజిస్ట్రేషన్ , మ్యుటేషన్ కూడా జరిగిపో యింది. డాక్యుమెంట్ రైటర్ సాయంతో మేం స్లాట్ బుక్ చేసుకున్నాం. మాకు ఎక్కడా అదనపు ఖర్చులు లేవు. ఈ రోజు ఉదయం స్లాట్ బుక్ చేసుకున్నాం. ఇదే రోజు మొత్తం పని పూర్తయింది. సూపర్ సిస్టమ్! అధికారుల సహకారం బాగుంది : ( ఎ. భారతమ్మ కల్వకుర్తి ఎస్. ఆర్.వో ఆఫీస్) కల్వకుర్తి ఎస్. ఆర్.వో ఆఫీస్ లో సోమవారం మా ఇంటిస్థలం కొనుగోలుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ జరిగింది. నిన్ననే స్లాట్ బుక్చేయించాం. గతంలోలా డాక్యుమెంట్ రైటర్ల హవా కనిపించలేదు. అధికారులు చాలా బాగా సహకరించారు. పని చాలా తొందరగా పూర్తయింది. మొదటి నుంచి స్లాట్ బుకింగ్ కు అవసరమైన డాక్యుమెంట్లను అప్లోడ్ చేయడం వంటి పనుల కారణంగా హడావుడి లేకుండా రిజిస్ట్రేషన్ జరిగిపోయింది. ఇటువంటి విధానాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని మాతో పాటు రిజిస్ట్రేషన్కు వచ్చిన వారు కూడా చెబుతున్నారు.

# సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి మే 12 తెలంగాణ పత్రిక: ప్రవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ 68చెక్కులను 34,03,000 /–రూపాయలను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం పొందలేని నిరుపేదలను ఆదుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషితో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధిదారులకు సహకారం అందజేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను గుర్తించి సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. వనపర్తి నియోజకవర్గం లో పార్టీలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్నామని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, జిల్లెలచిన్నారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యకార సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు నారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ చంద్రశేఖర్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ బాబా, వనపర్తి మండల్ ఎన్ఐఎస్ యు అధ్యక్షులు ఎత్తం చరణ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు, కోళ్ల వెంకటేష్, వెంకటేశ్వర్ రెడ్డి,అబ్దుల్లా, జానంపేట నాగరాజు, ఎండి అనిష్, గోవర్ధన్, పెద్దమందడి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు శ్రీరంగాపురం సోషల్ మీడియా కోఆర్డినేటర్ సొప్పరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్స్ దినోత్సవము



వనపర్తి జిల్లా పెబ్బేరు12 మే ( తెలంగాణ పత్రిక) పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సోమవారం అంతర్జాతీయ స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ దినోత్సవ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్లు ఊర్మిళ, చరిత, బాలమణి, కేతవత కృష్ణ సిబ్బంది కి మండల వైద్యాధికారి డా: ప్రవళిక ఆధ్వర్యంలో వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. వారి సేవలు ప్రజలకు ఎంతో అవసరం ఉంటుందన్నారు.ఇట్టి కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పార్వతి , హెల్త్ అసిస్టెంట్ లు రాజశేఖర్, తిరుపతయ్య, ఏ ఎన్ ఎం వెంకటమ్మ, ఫార్మసి ఆఫీసర్ కుమారి, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, ల్యాబ్ టెక్నీషియన్ విక్టర్ రాజు, అటెండర్ సూర్య బాబు, గౌరీ, 108 సిబ్బంది ఖాజా పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకంలో సిబిల్ స్కోర్ నిబంధనలు ఎత్తివేయాలి

## బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) మే 12: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సిబిల్ స్కోర్ ఆధారంగానే ఎంపిక చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని ములుగు జిల్లా వెంకటాపురం మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. సిబిల్ స్కోర్ నిబంధన వెంటనే ఎత్తువేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీ ఇ బీసీలలో ఉన్న నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు 6000 కోట్ల రూపాయలతో 5 లక్షల మందికి రుణాలు ఇవ్వాలని నిర్ణయం చేసి దరఖాస్తులు స్వీకరించింది. దరఖాస్తులు స్వీకరణ పూర్తి అయిన తర్వాత సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం లబ్ధిదారుల నోట్లో మట్టి కొట్టడమే అవుతుందని విమర్శించారు కనీసం 10 లక్షల వరకు నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్ణయం వలన అనేక మంది పేదలకు ఒక్కరికి కూడా రాజీవ్ యువ వికాసం రుణాలు వచ్చే అవకాశం లేదని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సిబిల్ స్కోర్ నిబంధనను ఎత్తివేయాలని సాధన పల్లి విజయ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .

# బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా ఈటెల రాజేందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 12 (తెలంగాణ పత్రిక)వెంకటాపురం గ్రామంలో జరిగినటువంట శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘట్కేసర్ మండల మాజీ ఎంపీపీ మేడ్చల్ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి,వీరితోపాటు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలయ కమిటీ సభ్యులు . వెంకటపురం మాజీ ఎంపిటిసి. వెంకటపురం బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు. వెంకటాపురం మాజీ సర్పంచ్. ఉప సర్పంచ్ మాజీ గ్రామపంచాయతీ సభ్యులు. వెంకటపురం గ్రామ ప్రజలు. ఇతర గ్రామాల బిజెపి పార్టీ కార్యకర్తలు వీరితో పాటుగా కొర్రముల గ్రామ శాఖ అధ్యక్షుడు జగదీష్ గౌడ్ కొర్రముల గ్రామ బిజెపి పార్టీ సభ్యులు ధనుష్ ముదిరాజ్ వెంకట్ సోను. మహేష్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పటిష్టమైన నాయకత్వాన్ని సంస్థాగత నిర్మాణంలో ప్రోత్సహించాలి

## - పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





పరకాల నియోజకవర్గం మే 12 (తెలంగాణ పత్రిక) :గీసుగొండ మండలం కొనాయమాకుల లోని పిఎస్ఆర్ గార్డెన్స్ లో గీసుగొండ, సంగెం మండలాల 15,16,17 డివిజన్ ల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ,పిసిసి పరిశీలకులు గా ఎమ్మెల్సీ ఎండి అమిర్ అలీ ఖాన్ , పిసిసి అబ్జర్వర్ రవిచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బూత్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ కి బల్లమైన మండలం గీసుగోండ అని, ఒకప్పుడు బలహీనంగా ఉన్న సంగెం మండలం బలమైన మండలంగా ఎదిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కమిటీలు ఎన్నికలు పండుగ వాతావరణం లో జరుపుకోవాలని, పార్టీకి అంకితమై పూర్తిస్థాయిలో పనిచేసే ఉత్సాహవంతులైన వారు ముందుకు రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో పదవైన, ప్రజా ప్రతినిధి పదవి అయినా పార్టీకి ప్రజలకు సేవ చేయాలని, బాధ్యత గా నిర్వహించే నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్నారు. గ్రూపులు పెట్టవద్దు అని, కష్టపడ్డా కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు. 2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికి బ్లాక్ అధ్యక్షులు, మండల, డివిజన్ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు

# ఘనంగా వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం

గుండాల, తెలంగాణ పత్రిక: మండలంలోని సుద్దాల గ్రామంలో భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా రుక్మిణి,సత్యభామ వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులచే మంత్రోచ్ఛరణ చేసి శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, విగ్రహ దాత శివరాత్రి యాదగిరి, గడ్డమీది పాండరీ, దంతూరి మల్లయ్య, గూడ రాజా బోస్, బడక మల్లయ్య, బత్తిని ఐలయ్య, ఎన్ కృష్ణారెడ్డి, ప్రభాకర్ తేజ, ఏల. లింగం, గడ్డమీది మహోదయ్, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు నిర్లక్ష్యం హైడ్రా పేరుతో పక్కా ఇళ్ళను కూలగొట్టే ప్రయత్నం

## ప్రజల గోడును పట్టించుకోని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### బాలాజీ నగర్ అరుంధతి నగర్ లో హైడ్రా-కూకట్పల్లి నల్లచెరువులో బుచ్చమ్మ అనే మహిళ చనిపోయింది:మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో మే 12 ( తెలంగాణ పత్రిక ):1965లో అల్వాల్‌లో ఏర్పడిన కాలనీని, పాత కాలానీ నుండి ఇళ్లను కూలగొట్టే ప్రయత్నం చేస్తూ, గుడులకు కూడా నోటీసులు ఇచ్చారు. ఆనాడు ఇక్కడ జనావాసాలకు ఆస్కారం లేదు. అప్పుడు ఇల్లు కట్టుకున్నరు, ఒక తరం త్యాగం చేస్తే.. రెండో తరం ఇల్లు కట్టుకుంది.. మూడో తరం చదువుకుంటోంది. బాలాజీ నగర్, అరుందతి నగర్ లో ఇలా ఉంది పరిస్థితి. ఇట్లలో కూకట్ పల్లిలో నల్లచెరువులో బుచ్చమ్మ అనే మహిళ చనిపోయింది. ప్రజల జీవనంలో మంచి మార్పు వస్తదని ముఖ్యమంత్రిని చేస్తే.. మేం ఎవరు చెప్పినా వినను.. నాకు నేను నిర్ణయం తీసుకుంటానంటున్నడు. హైడ్రా పేరుతో పక్కా ఇల్లు కూలగొట్టుడే. అడ్డమొచ్చినవాళ్లను బుల్డోజర్లతో తొక్కవలసిందే అన్నట్లుగా స్టేట్ మెంట్ ఇస్తున్నడు. ఇంటెలిజన్స్ వ్యవస్థ అయినా ఇక్కడి ప్రజల పరిస్థితి చెప్తుంటరు. కదా అయినా ఎందుకు వినడం లేదని ప్రశ్నించడం జరిగింది. ఎవరు చెప్పినా విననివారిని నాయకుడు అనరు.. సైకో అంటరు. ఆయనకు ఆయనే చెప్పుకుంటున్నరు క్రాక్ అని ఇలానే నల్లచెరువులో హైడ్రాతో ఇల్లు కూలగొట్టినప్పుడు బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. ప్రజలు కంటిమీద కునుకు లేకుండా బాధపడ్తుంటే.. ఆత్మహత్య చేసుకుంటుంటే.. నవ్వేవాళ్లను సైకో అంటరు. కోర్టుల్లో అడ్వకేట్లు వాదిస్తరు. అంతిమ న్యాయ నిర్ణేత జడ్జి ది ఉంటది. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ కర్తవ్యం ఆ పార్టీకి ఉంటది. ఆయా పార్టీల ఎజెండా ఆయా పార్టీలకు ఉంటది. కాని అంతిమంగా న్యాయ నిర్ణేతలు ప్రజలే ఉంటరు. చైతన్యపురి, పణిగిరి కాలనీ 50 సంవత్సరాల చరిత్రకలిగిన కాలనీలు. అక్కడ ఆనాడు బాజప్తా లేఅవుట్ లు చేస్తే కొనుక్కుని కట్టుకున్నఇండ్లవి. మూసీ సుందరీకరణ చేస్తమని చెప్పిన్రు. చైతన్యపురిలో విలువైన భూమి కాబట్టి.. ఇక్కడైతేనే కొన్ని మాల్స్ కట్టొచ్చు.. పైసలొస్తయని ఇక్కడ ఇండ్లు కూలగొట్టడానికి వచ్చిన్రు. నేను ఆనాడు ఏ పై అధికారితో మాట్లాడినా కూడా కూలగొట్టడం లేదని, ఆక్రమించుకోవడం లేదని చెప్పిన్రు.

అక్కడ మూసీ నది చివరకు ఉండే కిరాయికి ఉండే వాళ్లతో దొంగ స్టేట్ మెంట్లు ఇప్పించారు. చివరికి దీనికి వ్యతిరేకంగా ఇందిరా పార్క్ వేదికగా బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ధర్నా చేపట్టడం జరిగింది. గత 5-10 ఏళ్ల క్రితం నిర్మించిన ఇండ్లను, కట్టడాలను కూలగొట్టమని హైడ్రా ప్రకటించింది. మళ్లీ బాచుపల్లి, ప్రగతి నగర్ లో 5-7 అంతస్థుల భవనాలను కూలగొడుతామని నోటీసులిచ్చారని అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు ఆర్తనాదాలు పెట్టారు. అంతకుముందు మచ్చబొల్లారంలో డివిజన్ నం: 133 లో ఒక హిందూ శ్మశానవాటికతో పాటు ముస్లిం శ్మశానవాటికలు ఉన్నాయి. ఇవి గవర్నమెంట్ భూమిలో వెలిసినవి కాదు. ఈ శ్మశాన వాటిక కోసం సామల వెంకట్ రెడ్డి అనే భూదాత 20 ఎకరాల భూమి కొని.. 5 ఎకరాల భూమి ముస్లిం శ్మశాన వాటికకు, 15 ఎకరాల భూమిని హిందూ శ్మశానవాటికకకు ఇచ్చారు. మచ్చబొల్లారం చుట్టూ 55 కాలనీలు ఉంటాయి. అక్కడ భూముల్లో కూడా కూల్చివేతలు చేశారు. దీనిపై మున్సిపల్ అధికారులు, కలెక్టర్ తో మాట్లాడిన. అక్కడ షెడ్ల కూలగొట్టడాన్ని ఆపస్తమని చెప్పిన్రు. కాని ఆపలేదు. దీనిపై ఏ అధికారి దగ్గరకు వెళ్లినా పట్టించుకోలేదు. కండ్లముందే 20 లక్షల పైన పైసలతొ కొనుక్కుని పోతున్నా మరి, గతంలో మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులు పర్మిషన్ ఇచ్చినట్లు? ఎలా ప్రాపర్టీ ట్యాక్స్ తీసుకుంటున్నరు. ఇలా ప్రాపర్టీ ట్యాక్స్ తీసుకుంటున్నా.. ఇక్కడ కూల్చివేతలు ఎలా చేస్తున్నరని నిలదీసినం. అక్కడ కార్గిల్ యుద్ధంలో చనిపోయిన వారి కుటుంబాల ఇండ్లు కూడా ఉన్నవి. హిందూ శ్మశనవాటికలో రెండు షెడ్లు కట్టి చెత్తను డంప్ చేశారు. దీంతో బాలాజీ నగర్ లోని ప్రజలకు కూడా దుర్గంధం బాధ భరించలేక కోర్టుకు వెళ్లారు. కోర్టు స్టే ఇచ్చినా కూడా ఆపగలిగే దమ్ము ఈ ప్రభుత్వ అధికారులకు లేకుండా జరిగింది. బాలాజీనగర్, అస్మత్ పేట్ చెరువు, కూకట్ పల్లి చెరువుల వద్ద లేక్ వ్యూ ఉంది. ఒకప్పుడు లేక్ వ్యూ అని చెబితే మంచి రేటుకు భూమి



అమ్మకాలు జరిగేవి. కాని ఈరోజుల్లో లేక్ వ్యూ అని చెబితే మరణశాసనంగానే మిగిలాయి. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్ రెడ్డియే. ఆనాడు మాట ఇస్తే తప్పని వ్యక్తి అని, మడపతిప్పని వ్యక్తి అని చెప్పుకున్న కేసీఆర్.. ధనిక రాష్ట్రమని చెప్పిన ముఖ్యమంత్రి.. లక్ష రుణమాఫీ చేయడంలో వెనుకపడిపోయారు. చివరికి అప్పులమీద అప్పులు జేసిండు తప్పితే.. రైతుబంధు, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇయ్యలేకపోయిండు. నేను ఆరు బడ్జెట్ లు ప్రవేశపెట్టిన మాజీ ఆర్థిక మంత్రిని. సంవత్సరానికి రూ. 5 వేలు కూడా అదనంగా ఖర్చుపెట్టే ఆస్కారం లేదని రేవంత్ రెడ్డికి చెప్పిన. 6 గ్యారంటీలు, 66 హామీలు, 420 పనులకు అనేక రకాలుగా అబద్ధాలు ఆడిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని.. 15 నెలల పాలనలోనే ప్రజలకు అర్థమైంది. ధీన్ దయాళ్ నగర్, దత్తాత్రేయ నగర్, వాజ్ పేయి నగర్.. ఇవన్నీ బిజెపి కూడులేని, గూడులేనివాళ్లకు ఆదుకున్న పార్టీ బిజెపి.

## బాన్సువాడ డీఎస్పీని ఘనంగా సన్మానించిన ఏఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు



కోటగిరి తెలంగాణ పత్రిక మే 12.: బాన్స్ వాడ నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన విట్టల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు కలసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు .ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలను వివరాలను తెలియజేశారు. అనంతరం డి.ఎస్.పి విట్టల్ రెడ్డి మాట్లాడుతూ....ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ కార్యక్రమాలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తానని, సామాజిక సేవ చేయాలనే దృక్పథం గొప్పదని, సామాజిక సేవ చేయాలనే ఆలోచన కొందరికి మాత్రమే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్, ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బంగారు రవి, బాన్స్ వాడ డివిజన్ నాయకులు కల్లూరి రాజారాం, గైక్వాడ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.. టి ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గారామిళ్ళ మధు, మాదిగ



కొత్తగూడెం ఆర్ సి మే 12 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ..పట్టణ బస్టాండ్ సమీపంలో ఈరోజు తెలంగాణ ఎమ్మార్పీఎస్. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ మాదిగ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామిల్ల మధు మాదిగను ఎన్నుకోవడం జరిగింది టి.ఎం.ఆర్.పి వ్యవస్థాపక అధ్యక్షులు రాజు మాదిగ ఆదేశాల మేరకు ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ మాదిగ యువసేన యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి సంతోష్ టిఎంఆర్పిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు శ్రీకాంత్ చుంచుపల్లి మండల అధ్యక్షుడు ఎస్ శ్రీనివాస్ టిఎంఆర్పిఎస్ పట్టణ మండల నాయకులు బోయిని మహేందర్ డిఎంఆర్ చంద్రుగొండ మండల అధ్యక్షులు పెబ్బేందుల నరసరావు మాదిగ డి మూర? ప్రసాద్ అనిల్ కాజా సాగర్ తదితరు నాయకులు పాల్గొనడం జరిగింది ఇటుక రాజన్న నాయకత్వం వర్ధిల్లాలి.

## తహసిల్దార్ భగవాన్ రెడ్డి కుమారుని పంచకట్టు వేడుకల్లో పాల్గొన్న.రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి మే 12 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ స్థానికులు భీమవరపు భగవాన్ రెడ్డి.కుమారుని పంచకట్టు, కుమార్తె ఓణీల అలంకరణ సందర్భంగా జరిగిన వేడుకల్లో.రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు.పాల్గొని చిరంజీవిలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ భూక్య కిషన్ కాంగ్రెస్ నాయకులు మాలోత్ కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జంగం.వెంకటరత్నంను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 13,): ఖమ్మం రూరల్ మండల పరిధి లోని అరెంపుల్ల గ్రామానికి చెందిన జంగం.వెంకటరత్నం ఇటీవల పక్షవాతానికి గురై ఖమ్మం లోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు చికిత్స పొంది వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విష యం ఖమ్మం జిల్లా పి ఎస్ ఆర్ యూత్ నాయకులు ప్రభాస్ ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి మందుల ఖర్చుల నిమిత్తం తన వంతు సహాయంగా 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు వినయ్,కుశులు,పవన్,ఆసిఫ్,నవీన్ పాల్గొన్నారు



## గౌరవెల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్లుమంజూరు చేయండి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కు వినతిపత్రం ఇచ్చిన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

హుస్నాబాద్ ప్రతినిధి మే 12 (తెలంగాణ పత్రిక)శ్రీరాం సాగర్ గౌరవెల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితులకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలని సోమవారం నాడు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించినట్లు చాడ వెంకటరెడ్డి తెలిపారు. అక్కన్నపేట మండలం, గుడాటిపల్లి గ్రామస్థులు పెట్టుకున్న అర్జీని సత్వరమే పరిష్కారించాలనీ గౌరవెల్లి రిజర్వాయర్ ముంపు బాధితులు దాదాపు 931 కుటుంబాలు ముంపునకు గురైనారని ఈరిజర్వాయర్‌లో ఇండ్లు వ్యవసాయ భూములు సర్వస్వం కోల్పోయారని ఉండడానికి ఇండ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురైతున్నందునవారికి ప్రభుత్వం ద్వారా ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చియున్నదనగౌరవెల్లి ప్రాజెక్టు ముంపు బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి న్యాయం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని చాడ వెంకటరెడ్డి కోరగా అందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ సానుకూలంగా స్పందించి నట్లు చాడ వెంకటరెడ్డి తెలిపారు.



## మటన్ ముక్క గొంతులో ఇరుక్కొని వ్యక్తి మృతి



కోటగిరి తెలంగాణ పత్రిక మే 12: కోటగిరి మండలంలోని సుద్దులం తాండ గ్రామంలో ఫంక్షన్ నందు భోజనం చేస్తుండగా నసురుల్లాబాద్ మండలం బొప్పస్పల్లి గ్రామానికి చెందిన రుత్వాన్ తారాసింగ్ కు గొంతులో మటన్ ముక్క ఇరుక్కొని వాంతులు చేసుకొని మరణించాడని మృతుని భార్య ఫిర్యాదు చెయ్యగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కోటగిరి ఎస్సై డి. సునీల్ తెలిపారు.

## సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ



నర్సంపేట మే 12 (తెలంగాణ పత్రిక) ఈ నెల 15వ తారీకు నుండి కాళేశ్వరంలో జరగబోయే సరస్వతీ పుష్కరాలకు తెలం గాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ తెలిపారు. సరస్వతి పుష్కరాలు 2025 మే 15 నుండి 26 వరకు తెలంగాణలోని కాళేశ్వరంలో జరుగుతాయి.సరస్వతి నదిలో పవిత్ర స్నానాలు చేయడం దైవిక ఆశీర్వాదాలను తెస్తుందని పాపాలను కడిగివేస్తుందని నమ్ముతూ భక్తులు స్నానాలు చేస్తారు ప్రాముఖ్యత: ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే అరుదైన పండుగ. ఇట్టి సదావకాశాన్ని భక్తులు వినియోగించుకోగలరని కోరారు.

## వరి ధాన్యం కొనుగోలులో సొసైటీ పై ఆరోపణలు నిరాధారం

### పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల



కొత్తగూడెం ఆర్సి మే 12 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఆరోపణలపై సోములుగూడెం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ తొలగింపు.వరి ధాన్యం కొలుగోలులో పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ పై వస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని ముందస్తు చర్యగా సోములు గూడెం ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జిని తొలగింపు చర్యలు చేపట్టామని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు.అన్నారు. సొసైటీ కార్యాలయంలో సోమవారం పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల.మాట్లాడుతూ పాల్వంచ సొసైటీ ద్వారా ఐదు కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్నామని ప్రభుత్వ నిబంధనల మేరకే ధాన్యం మిల్లర్లకు పంపుతున్నామన్నారు. రైతులు విధిగా ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి తాలు లేకుండా,తేమ 17 శాతం ఎండబెట్టి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. నిబంధనల ప్రకారం వచ్చిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామన్నారు. కొనుగోలు విషయమై రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ఏ కొనుగోలు కేంద్రంలోనైనా నిబంధనలు అతిక్రమించినట్లయితే వారిపై చర్యలు తీసుకునేలా సొసైటీ పాలకవర్గ సభ్యులు పర్యవేక్షించాలన్నారు. దాన్యం కొనుగోలు పై వచ్చిన ఆరోపణలకు సొసైటీ ఎలాంటి సంబంధం లేదని కొత్వాల.అన్నారు ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు కనగల నారాయణరావు, చౌగాని పాపారావు, భూక్య కిషన్, సీఈవో జి లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి లక్ష్మి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల కాంటాలను పర్యవేక్షించిన చేగుంట తహసీల్దార్

మెదక్ జిల్లా చేగుంట మండలం మే 12 (తెలంగాణ పత్రిక):చేగుంట మండల్ ధాన్యం కొనుగోలు కేంద్రాల లో వున్న కాంటాలను చేగుంట మండల తహసీల్దార్ శ్రీకాంత్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీకాంత్ మీడియా తో మాట్లాడుతూ, చేగుంట మండలం 19 ఐకేపీ , 6 పిఎసిఎస్ ,1 ఎఫ్ పి ఓ మొత్తం 26 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు సుమారు 25 వెయ్యిల క్వింటాళ్ల సన్న ధాన్యం, సుమారు 1 లక్ష క్వింటాల్లా దొడ్డు ధాన్యం మొత్తం 1.25 క్వింటాల్ల వరి ధాన్యం మెదక్ జిల్లాలోనే అత్యధికంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 3300 రైతుల నుండి సేకరించిడం జరిగింది. సుమారు 2600 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో సదరు నగదును జమచేయడం జరిగింది, మిగిలిన రైతుల ఖాతాలోకి త్వరలో నగదు బదిలీ చేస్తం.అలాగే పిట్ల తండా , రుక్మాపూర్, చేగుంట గ్రామాలలో ధాన్యం సేకరణ పూర్తి చేసి, అట్టి కొనుగోలు కేంద్రాలను మూసివేయడం జరిగింది.తహసీల్దార్ శ్రీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ స్వప్న, మండల గిర్ధవరు జయభారత్ రెడ్డి ,పీపీసీ ల ఇంచార్జీలు, పిఎసిఎస్ ల సీఈఓ లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## రేణుక ఎల్లమ్మ అనుగ్రహంతో రైతులు సుభిక్షంగా ఉండాలి..! ఘనంగా ప్రారంభమైన హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ జాతర

### పట్టు వస్త్రాల సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు

హుస్నాబాద్ ప్రతినిధి, మే 12 (తెలంగాణ పత్రిక): రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహంతో రైతులు సుభిక్షంగా ఉండాలని.. ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని రేణుక ఎల్లమ్మ మహా జాతర ప్రారంభం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వైశాఖ పౌర్ణమి నుండి హుస్నాబాద్ ఎల్లమ్మ ఉత్సవాలు బోనాలు నుండి ప్రారంభమయ్యాయని మళ్ళీ పౌర్ణమి వరకు జరిగే ఉత్సవాలు లక్షలాది మంది పాల్గొని అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారని తెలిపారు హుస్నాబాద్ నాయకులు ప్రజలంతా మీకు ఆతిధ్యం ఇచ్చి ఇందులో భాగస్వామ్యం అవుతున్నారని ప్రభుత్వం పక్షాన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఈ ప్రాంత ప్రజలకు కొంగు బంగారం గా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదం ఇస్తుందని తెలిపారు కాకతీయుల కాలం నాటి నుండి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నుండి



హుస్నాబాద్ ఎల్లమ్మ కీ చరిత్ర ఉందని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ డైరెక్టర్లు ఆలయ అధికారులు కాంగ్రెస్ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ లో పేర్ల నమోదు అవకాశం కల్పించాలి

### జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్



కామారెడ్డి, మే12 , (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పెట్టుబడి సాయం పథకంలో తెలంగాణాలో కొత్తగా లబ్ధిదారుల నమోదుకు అవకాశం కల్పించాలని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారుల సంఖ్య ఏటా గణనీయంగా తగ్గుతోందని ఈ పథకం కింద అర్హులైన రైతులందరికీ పెట్టుబడి సాయం అందడం లేదన్నారు దీనికి ప్రధాన కారణం లబ్ధిదారులు చనిపోవడం, కొత్తగా రైతుల నమోదు ప్రక్రియ చేపట్టకపోవడమేనని అయన అన్నారు 2019 జనవరి 31 వరకు పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్న రైతులను మాత్రమే పీఎం కిసాన్ పథకానికి అర్హులుగా పరిగణించడంతో ఆ తర్వాత నూతనంగా పట్టా పాస్ బుక్ పొందిన కొత్త రైతులు ఈ పథకానికి దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం ఈ కటాఫ్ తేదీని సడలించకపోవడంతో అర్హులైన కొత్త రైతులకు పెట్టుబడి సాయం అందడంలేదన్నారు తెలంగాణలో అమలవుతున్న రైతుభరోసా పథకం ద్వారా అర్హులైన రైతులందరికీ దశలవారీగా పంట పెట్టుబడి సాయం అందిస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద ఇప్పటికైనా రైతుల శ్రేయస్సు దృష్ట్యా కటాఫ్ తేదీని తొలగించి అర్హులైన రైతులందరికీ అవకాశం కల్పించి పీఎం కిసాన్ పెట్టుబడి సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు

# ఘనంగా బుద్ధ పూర్ణిమ 2659వ బుద్ధజయంతి

## - బుద్ధుని బాటలో పయనిద్దాం మానవాళికి బుద్ధుడు ఆదర్శం - జ్ఞాన తత్వప్రబోధి బుద్ధుడు



వనపర్తి జిల్లా ప్రతినిధి మే 12 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా కేంద్రంలోని ఏకో పార్కులో గల బుద్ధుని విగ్రహానికి పూలమాలలు వేసి 2659వ జయంతిని మాహానియుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. మాహానియుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ వైశాఖ పౌర్ణమి బౌద్ధులకు విశేషమైన రోజు బుద్ధుడు పుట్టింది జ్ఞానోదయమైంది మహాపరినిర్యాణం పొందింది కూడా ఆరోజే అంతేకాదు బౌద్ధ సాహిత్యం ప్రకారం యశోధర పుట్టినరోజు కూడా వైశాఖ పౌర్ణమి కాబట్టి వైశాఖ పౌర్ణమి బుద్ధ జయంతి తోపాటు యశోధర జయంతి . గౌతమ బుద్ధుడు మానవాళికి సహనాన్ని ప్రేమతత్వాన్ని అంశను శాంతిని పంచిన బుద్ధుని యొక్క సామాజిక విలువలు భారత రాజ్యాంగ పీఠిక అనే స్వేచ్ఛ సమానత్వం సోదరభావం సమన్యాయం ఉన్నాయి ఆందోళన విచారం అభద్రతాభావం వృద్ధాప్యం మరియు సత్యం ధర్మం శాంతి మార్గాన్ని ప్రబోధించిన గొప్ప తత్వవేత్త కుల మత వర్గ వర్ణ విభేదాలు లేకుండా ఒక విశిష్ఠ తత్వం జీవితం చాలా చిన్నది ఒక రోజు ఒక గంట ఒక నిమిషం ఏది తిరిగి మళ్ళీ రాదు దేశాలు వాగ్వివాదాలు వద్దు అందరితో నవ్వుతూ మాట్లాడు సంతోషంగా జీవించు ప్రపంచంలో ఏ దేవుడు లేడు మీకోసం ఏ దేవుడు రాడు అహింస సద్భావంతో మెలగాలి అంటూ విశ్వమానవాళికి ప్రేమ తత్వాన్ని బోధించిన బుద్ధుని బోధనలు మానవాళికి సదా ఆచరణీయం. సారనాథ్ లో ఐదుగురుతో ప్రారంభమఈన బౌద్ధ సంఘం అంచెలంచెలుగా పెరుగుతూ వచ్చింది ఎందరెందరో దాని పట్ల ఆకర్షితులయ్యారు ధర్మ మార్గంలో నడిచారు ప్రపంచంలో ఎందరో తమ భావాలకు అనుగుణంగా ప్రచారం చేసినవారు సంఘాన్ని స్థాపించి ఆ సంఘాల నాయకులు నడిపించిన వారు ఉన్నారు కానీ ఆచరణలో ఆదర్శం ఇలాంటి వారు బుద్ధుని బాటలో ప్రయాణించారు బుద్ధం శరణం గచ్ఛామి సంఘం శరణం గచ్ఛామి ధర్మం శరణం గచ్ఛామి బుద్ధగయ లో బోధివృక్షం కింద జ్ఞానోదయం పొంది బుద్ధుడు అయ్యాడు దుఃఖ నివారణ మార్గాన్ని ఆవిష్కరించాడు ఆ మార్గాన్ని ప్రజలందరికీ బోధించాలని సంఘాన్ని స్థాపించాడు దుఃఖం లేని మానవ సమాజం కోసం ఒక విశిష్ట ధర్మంఉ పదేశించినాడుగౌతమ్ బుద్ధుడు జీవకోటికి దశదిశలు ఉపదేశించి ప్రేమ తత్వాన్ని బోధించిన మహానీయుడు బుద్ధుడు జీవుల యెడల ప్రేమ అహింస విధానంతో మెలగాలి అంటూ విశ్వమానవాళికి ప్రేమతత్వాన్ని అహింసా మార్గాన్ని బోధించిన మహాజ్ఞాని గౌతమ బుద్ధుడు సమస్త లోకానికి సత్యం ధర్మం శాంతి అహింసా మార్గం ధర్మ సిద్ధాంతాన్ని ప్రబోధించిన గొప్ప తత్వవేత్త బుద్ధుడు మూఢ నమ్మకం అంధ విశ్వాసాలకు చమరగీతం పాడి హేతుబద్ధమైన ఆలోచనకు నాంది పలికి చేతుకు కారణాలు వాటి నివారణ కనుగొన్న మొట్టమొదటి సాధించిన మొట్టమొదటి సౌమ్యవాది కుల మత వర్గ విభేదాలను ఆయన పాటించలేదు త్రిరత్న లను,శిష్యులకు అష్టాంగమార్గం నాలుగు ఆర్య సత్యములు అను పంచశీల బోధనను తన ధమ్మపదంతో ధర్మ ధర్మం నీతిని సత్యాన్ని తెలిపాడు. కామ క్రోధ లోభ ములను మద మాత్సర్యాలను వదిలేశాడు సర్వమానవ హితం సర్వ భిక్షువుగా మారాడు. మానవ జాతి చరిత్రలో వర్ణ వర్గ జాతి కుల మతం వివక్ష లేకుండా బుద్ధుడు సర్వ మానవ కళ్యాణం కోసం ఎంతగా పరితపిచడో అవిరళంగా కృషి చేసిన మహా వ్యక్తి మరొకరు లేరు నిరక్ష రాస్యులు బ్రాహ్మణులు శూద్రులు రాజులు పేదలు సాధువులు నేరస్థులు అందరూ ఆయన బోధనలు వినేవారు అందరికీ విచక్షణ లేకుండా బోధనలే సమానత్వాన్ని సాధించిన బుద్ధుడు మొట్టమొదటి సామ్యవాది. బుద్ధుడు జ్ఞానదశలను క్రమక్రమంగా నేర్చుకోవడం ప్రారంభించాడు మొదటి నాలుగు రూప జ్ఞానానికి తరువాతి నాలుగు అరూప జ్ఞానానికి తుది స్థితి సంధ్య వేదయిత నిరోస్తితి తిరిగి యిల తొమ్మిది దశను దాటుకుంటూ వచ్చి తిరిగి ప్రథమ దశలో నిమగ్నమై తిరిగి నాలుగవ స్థితికి చేరుకున్నాడు. ఈ నాలుగవ స్థితి సమత్వ బావ సాధన వలన మానసిక నిర్మలత పవిత్రత ఏర్పడుతుంది ఈ స్థితిలోనే బుద్ధుడు మహా పరి నిర్వాణం పొందాడు ఆరోజు వైశాఖ పూర్ణిమ. మనమంతా బుద్ధుని బాటలో పయనిద్దాం బుద్ధుని తత్వాలను సమాజానికి తెలియజేద్దాం అహింసా మార్గాన నడుద్దాం అన్నాడు మహానీయుల స్ఫూర్తివేదిక వేదిక రాష్ట్ర చైర్మన్ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజాచారి. కవి శ్రేష్టుడువ్యాఖ్యాత డాక్టర్ నాయకంటినరసింహ శర్మ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి మండ్ల దేవన్న నాయుడు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల జిల్లా అధ్యక్షుడు బాలెమియ దళిత సంఘాల నాయకులు తగవుల వెంకటస్వామి, రాములు యాదవ్, తిరుపతయ్య, తూడి అంజిరెడ్డి, రామాచారి, చీర్ల శ్రీనివాసులు, కురుమూర్తి, బలరాం, సాయి చంద్ర ప్రసాద్, పుల్లారెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు చట్ట ప్రకారం పరిష్కారం

### జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు



తెలంగాణ పత్రిక (కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా) ప్రతినిధి: ఫిర్యాదు దారి నుండి వచ్చిన అర్జీలను స్వీకరించి, చట్ట ప్రకారం సమస్యలను పరిష్కరించాలని కొమరం భీం జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని, వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేసారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని , పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి. శ్రీ డివి శ్రీనివాస రావు తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# గీత పారిశ్రామిక సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

## - అధ్యక్షునిగా బందారం యాదగిరి.- కార్యవర్గమంతా ఏకగ్రీవమే



నంగునూరు, మే 12(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గీతా పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. సోమవారం జరిగిన గీతా పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలలో అధ్యక్షునిగా బందారం యాదగిరిని సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా నాగిళ్ల చంద్ర శేఖర్ గౌడ్, డైరెక్టర్లుగా వడ్లకొండ శ్రీనివాస్, దమ్మక్కపల్లి బాలవ్వ, వీరన్నపేట అంజవ్వ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా కో-ఆపరేటివ్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, యాదగిరి, కోఆపరేటివ్ సూపరింటెండెంట్ వర్మ వ్యవహరించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారికి కో ఆపరేటివ్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ ధ్రువ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ తన మీద నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్న సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. సంఘ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఐక్యతతోనే గీతా కార్మికుల హక్కులను సాధించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్తీర్ణత శాతం పెంచేలా పనిచేయాలి

## - అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 12 (తెలంగాణ పత్రిక ): జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళశాలలో మెరుగైన ఉత్తీర్ణత శాతం పెంచేలా పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కాలేజీల ప్రిన్సిపల్స్ , ఆయా శాఖల వెల్ఫేర్ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఆయా కళాశాలల వారిగా సమీక్ష నిర్వహించి... ఎదురైన సమస్యల గూర్చి ప్రిన్సిపల్ లతో ఆరా తీశారు. ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు విద్యార్థులు అన్ని సబ్జెక్ట్ పైన ఎక్కువ ఏకాగ్రత పెట్టాలని కఠిన సబ్జెక్ట్ మీద ఎక్కువ ఫోకస్ పెట్టీ చదివించాలని తెలిపారు. చేర్యాల, దుబ్బాక, మీర్దొడ్డి, కోహెడ మండలాల్లో గవర్నమెంట్ కాలేజ్ లో విద్యార్థులు ఎక్కువ జాయిన్ అవుతారనీ ఎక్కువ అడ్మిషన్ వచ్చే గ్రామాలను గుర్తించి బస్సు సౌకర్యం కోసం ఆర్టిసి రీజనల్ మేనేజర్లు మెదక్, కరీంనగర్, జనగాం లకు లెటర్ పెట్టీ బస్సు సౌకర్యం అందిస్తే ఎక్కువ విద్యార్థులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. టీచర్స్, స్టూడెంట్స్ రెగ్యులర్ గా హాజరు, ప్రతి నెల మూడవ శనివారం తల్లిదండ్రులతో మీటింగ్ పెట్టాలి. అధ్యాపకులకు ఒక టార్గెట్ ఫిక్స్ చెయ్యాలని 10 రోజుల్లో సప్లిమెంటరీ పరీక్షలు ఉన్నందున ఎక్స్ట్రా ఎఫెక్ట్ పెడితేనే రిజల్ట్ వస్తుంది. వచ్చే సంవత్సరం నుండి అన్ని కళాశాలలో బయోమెట్రిక్ అటెండెన్స్ ఇంప్లిమెంట్ చేయబడుతుంది. గవర్నమెంట్ అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాయి అన్ని హాస్టల్ లలో విద్యార్థులు అద్దె భవనాలలో అగ్ని మాపక యంత్రాలు ఉండి ప్రతి సంవత్సరం చెక్ చెయ్యాలని ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులకు తెలిపారు. జగదేవ్ పూర్, మద్దూరు, దుల్మిట్ట మండలం లో ప్రీ మెట్రిక్ బాలుర వసతి గృహాలు నూతనంగా ఎస్సీ హాస్టల్ ప్రారంభించనున్నారని హాస్టల్ లో విద్యార్థులు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని డీఈవో కి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ రవీందర్ రెడ్డి, డిఇఓ శ్రీనివాసరెడ్డి, డిబిసీడీవో నాగరాజమ్మ, డిఎండబ్ల్యుఓ ఎస్ కే అహ్మద్, డిఎస్సిడిఓ కవిత, ఆయా కళాశాల ప్రిన్సిపాల్ లు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలిసులు ఆకస్మీక దాడులు

# గుడుంబా తయారుచేస్తే కఠిన చర్యలు

## - పోత్కాపల్లి ఎస్ ఐ కొండ రమేష్ -500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం- 10 లీటర్ల గుడుంబా పట్టివేత,ఒకరిపై కేసు నమోదు





పెద్దపల్లి ప్రతినిధి మే 12 ( తెలంగాణ పత్రిక ):పెద్దపల్లి జిల్లా ఓదెలమండలం కొలనూర్ గ్రామంలో ప్రభుత్వ నిషేదిత గుడుంబా తయారు చేస్తున్నారనే పక్కా సమాచారంమేరకుసోమవారం రోజున పోత్కపల్లి ఎస్సై ధీకొండ రమేష్ తన సిబ్బందితో గుడుంబా స్థావరాలపై ఆకస్మీక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో గుడుంబాతయారుచేస్తున్నగండి కోటకనుకయ్య అనే పట్టుకుని వారిపై కేసు నమోదు చేశారు. కాగా ఈ అకస్మీక తనిఖీలలో 10 లీటర్ల నాటుసారా 500 లీటర్ల బెల్లం పానకం స్వాధీన పరుచుకుని గ్రామస్తుల సహాయంతో ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా ఎస్సైదీకొండ రమేష్ మాట్లడుతూనాటుసారాతయారు చేస్తున్నారనే ఉన్నత సమాచారం మేరకు అకస్మీక తనికీలు నిర్వహించామనిఈ తనిఖీలలో పోలిసులని గమనించిన కొంత మంది పారిపోయారని తెలిపారు. అంతే కాకుండా ఎవరైనా గుడుంబా తయారు చేసిన, బయట నుండి తెచ్చి అమ్మటం చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏవరైన గుడుంబా తయారు చేస్తున్నారనే సమాచారం తెలిసినట్లైతే8712656514 పోలీస్ వారికి తెలియజేసి సమాచారం అందించాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించినారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ రత్నాకర్ కానిస్టేబుల్ రాజు రాజేందర్ అశోక్ తదితరులుపాల్గొన్నారు

# మాతా శిశు కేంద్రంలో క్రెడిల్

# రిసెప్షన్ సెంటర్ ఊయల ప్రారంభం

కరీంనగర్ టౌన్, మే 12(తెలంగాణ పత్రిక) మాతా శిశు కేంద్రం, కరీంనగర్ నందు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు జిల్లా కలెక్టర్ ప్రఫుల్ దేశాయి చేతుల మీదుగా క్రెడిల్ రిసెప్షన్ సెంటర్ ను ప్రారంబించడం జరిగింది. ఇందులో బాగంగా ఊయల ఏర్పాటు చేయడం జరిగింది. 0-6 సం.ల లోపు జన్మ నిచ్చిన శిశువులను అనివార్య కారణాలతో వివిధ ప్రదేశాలలో వేయకుండా ఉండేందుకు గాను ఈ క్రెడిల్ రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి పిల్లలను చేరదీసి వారికి వైద్య సౌకర్యాలు, ఆరోగ్యకర మైన పౌష్టికాహారం, శిశు సంరక్షణ సంబందించి తదితర అంశాలను చూసుకునే విధంగా స్పెషలైజ్డ్ అడాప్షన్ ఏజెన్సీ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ క్రెడిల్ రిసెప్షన్ సెంటర్ కరీంనగర్ జిల్లాలో ఏర్పాటుచేయడం జరిగిందని, ఈ క్రెడిల్ రిసెప్షన్ సెంటర్ ఎస్.ఏ.ఏ పరిదిలో పర్యవేక్షణ చేయబడుతుందని యం.సరస్వతి జిల్లా సంక్షేమ అధికారి తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. వీరా రెడ్డి,ఆర్.ఎమ్.ఓ డా.నవీన,డి.యమ్.హెచ్.ఓ-వెంకట్ రమణ, సి.డబ్ల్యు.సి. మెంబర్-శ్రీకళింగశేఖర్ ,డి.సి.పి.ఓ-పర్వీన్, శిశుగృహ మేనేజర్ తేజస్వి సోషల్ వర్కర్-రాజేష్, ఐసిపియస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఎస్సి పరీక్షా ఫలితాల్లో మంచి మార్కులు

# సాధించిన విద్యార్థుల ను సన్మానించిన కలెక్టర్

కామారెడ్డి ,మే 12 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం రోజున పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థి బొడ్డుపల్లి నాగ అక్షయ 600కు 586 మార్కులు సాధించింది.వీరితో పాటు బి హర్షవర్ధన్ 576,ఎస్ మృణాళిని 572,సిహెచ్ జాహ్నవి 562,బి.అలేఖ్య 562,పి.ఋతిక 555, బి.రామ్ చరణ్ 554, ఆర్ నిశాంత్ 554,మార్కులు సాధించారు.అలాగే 100% ఉత్తీర్ణతతో పాటు 54 మంది విద్యార్థులకు గాను 37 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులను సాధించారు అని శ్రీ చైతన్య పాఠశాల ఆర్ఐ అన్నపూర్ణ కలెక్టర్ కు వివరించారు. అనంతర%శీ% అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాతో ఘనంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ డీన్ భీరేష్ ,పదవ తరగతి ఇంచార్జ్ వసంత్ గౌడ్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## గంభీరావుపేటలో భారీ వర్షం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 12 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలలో సోమవారం రోజున సాయంత్రం ఉరుములు మెరుపులు ఎదురు గాలులతో కూడిన భారీ వర్షం కురవడం జరిగింది ఈ భారీ వర్షానికి కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం తడిసి ముద్దయింది రైతులు ఈ అకాల వర్షాలతో దిగులు చెందుతు ఆరుగాలం పండించిన వరిపంట కొనుగోలు కేంద్రాల ఉండిపోవడంతో దేవుడు ఈ సంవత్సరం రైతులకు కన్నీరే మిగిల్చాడు అంటూ ఈసారి పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని ఒకప్పుడు రైతే రాజు అన్న మాట కానీ ఇప్పుడు మాత్రం అందుకు భిన్నంగా కాలం రైతులపై కన్నెర చేస్తూ రైతులను అప్పుల కుప్పల్లోకి నేస్తున్నట్టు రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు

## రోడ్డు వెడల్పుహా కార్యక్రమానికి అందరూ సహకరించాలి



ఇల్లంతకుంట మే 12 తెలంగాణ పత్రిక :ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బైపాస్‌హా తార్ రోడ్డు ఆనుకొని 12 పిట్ల సీసీ రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయి. రోడ్డు మధ్య నుండి 25 ఫీట్లహా ఉండే విధంగాహా బైపాస్ రోడ్డు కాలనీ వాసులు చూసుకోవాలని. సోమవారం 31 మంది ఇంటి యాజమానుల కుహా పంచాయతీ కార్యదర్శి సుంకే వరుణ్‌హా నోటీసులుహా అందజేశారు. రోడ్డు వెడల్పు కార్యక్రమం గురించి పంచాయతీ కార్యదర్శివివరణ ఆదగగా గతంలో గ్రామ సభలో తీర్మానం జరిగిందని.హా మార్కింగ్ కూడా పెట్టామని తెలిపాడు. రోడ్డు వెడల్పు కార్యక్రమానికి బైపాస్ రోడ్డు కాలనీవాసులుహా సహకరించాలని కోరారు.

## ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి



కామారెడ్డి ,మే 12 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్ల మంజూరు, రైతు భరోసా, పింఛన్లు మంజూరు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (76) ఫిర్యాదులు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో చందర్, ఆర్డీఓ వీణ, పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## జంగం.వెంకటరత్నం ను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 12):ఖమ్మం రూరల్ మండల పరిధి లోని అరెంపుల గ్రామానికి చెందిన జంగం.వెంకటరత్నం ఇటీవల పక్షవాతానికి గురై ఖమ్మం లోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు చికిత్స పొంది వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా పి ఎస్ ఆర్ యూత్ నాయకులు ప్రభాస్ ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి మందుల ఖర్చుల నిమిత్తం తన వంతు సహాయంగా 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.వారితో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు వినయ్,కుశలు,పవన్,ఆసిఫ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు



# 10 లక్షల విలువ చేసే గంజాయిని పట్టుకున్న ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 12 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ మల్లాపూర్ ఎక్సైజ్ ప్రాంతంలోని గోదాంలో 10 లక్షల విలువైన 106 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ఇద్దరిని అదుపులోకి తీసుకుంది పరారీలో ఉన్న అసలు నిందితుడి కోసం గాలిస్తున్నారు వివరాల్లోకి వెళితే సోమవారం జిల్లా టాస్క్ ఫోర్స్ ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మల్లాపూర్ ప్రాంతంలోని హెచ్ సి ఎల్ గోదాం వద్ద అనుమాన స్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా గంజాయి అక్రమ రవాణా గుట్టు రట్టయింది, ఒడిస్సా రాష్ట్రం నుంచి కారులో గంజాయి తరలించారని విచారణలో వెల్లడైంది పట్టుబడిన వారి సమక్షంలోనే గోదాములో తనిఖీ చేసిన అధికారులు రెండు కిలోల చొప్పున 56 ప్యాకెట్లు ఒక కిలో చొప్పున ఆరు ప్యాకెట్లు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు దీని విలువ సుమారు పది లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ పి దశరథ్ నేతృత్వం వహించారు మల్కాజిగిరి ఎక్సైజ్ సూపరింటెంట్ నవీన్ కుమార్ రెడ్డి ఉప్పల్ ఎస్హెచ్ఓ. డి ఓంకార్ డిటిఎఫ్ సిఐ భరత్ భూషణ్ ఎస్ఐలు నరేష్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు ఆకస్మిక తనిఖీల్లో పాల్గొన్నారు ఒరిస్సా కు చెందిన రాంబాబు కర్నూల్ అలియాస్ రాము పరారీలో ఉండగా ఘట్కేసర్ కు చెందిన కట్ల వివేక్ రెడ్డి 35 మేడిపల్లి ప్రాంతానికి చెందిన దగ్గుబల్లి మధు కిరణ్ 34 లను అదుపులోకి తీసుకున్నారు వీరిద్దరు కేవలం రూపాయలు 50 వేల కమిషన్ కోసం మధ్యలో వచ్చి ఎక్సైజ్ అధికారులకు చిక్కడం గమనార్హం మాదకద్రవ్యాల ముఠాలను సమూలంగా నిర్మూలించేందుకు ఎక్సైజ్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు అక్రమ రవాణా పై నిరంతరం దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు,

## బ్రిడ్జి నిర్మాణం చేయించి రైతులను ఆదుకోవాలి

**- గతంలో ఇరిగేషన్ అధికారులకు మొర పెట్టుకున్న రైతులు అయిన బ్రిడ్జి నిర్మాణం జరగపాయే -**

**ప్రజావాణిలో కలెక్టర్ కు పిర్యాదు చేసిన రైతులు, బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు తిరుమల్ రెడ్డి**



దుబ్బాక ప్రతినిధి, మే12 (తెలంగాణ పత్రిక): దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ లో 2018 సంవత్సరంలో మిషన్ కాకతీయ కాలువల నిర్మాణం చేశారు.కానీ బ్రిడ్జి నిర్మాణం చెయ్యకపోవడంతో సోమవారం రైతులతో, కలిసి బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్తు తిరుమల్ రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కలెక్టర్ కి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ కాల్వ నిర్మాణం చేయడంతో అక్కడి నుండి వెళ్లే దాదాపు 300 మంది రైతులు దారి లేక ఇబ్బంది పడుతున్నారని రైతులు, వ్యవసాయ పొలాలకు వెళ్లడానికి, పశువులను తీసుకెళ్లడానికి ఎన్నో రకాలుగా ఇబ్బంది పడాల్సి వస్తుందని వెళ్లడానికి ఆ దారి కాకుండా వేరే దారిలో చుట్టూ 8కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడినదని అదొక వృత్తం చేశారు. అట్టి మిషన్ కాకతీయ కాల్వ పై బ్రిడ్జి నిర్మాణం చేపడితే రైతులందరికీ అనుకూలం గా ఉంటుందని ఇట్టి విషయాన్ని గతంలో సంబంధించిన ఇరిగేషన్ అధికారులకు పలు మార్లు చెప్పినా బ్రిడ్జి నిర్మాణం జరగలేదన్నారు. విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే ఇరిగేషన్ జిల్లా అధికారులకు తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చెల్లాపూర్ రైతులు పాల్గొన్నారు.

# గొప్ప మార్గదర్శకులు గౌతమ బుద్ధుడు

**- మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను**

**-బుద్ధ పూర్ణిమ సందర్భంగా గౌతమ బుద్ధుడికి ఘన నివాళి**



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 12): ఖమ్మం : బాధల నుండి విముక్తికి మార్గాన్ని కనుగొన్న గొప్ప మార్గదర్శకులు గౌతమ బుద్ధుడని మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను కొనియాడారు. బుద్ధ పూర్ణిమను పురస్కరించుకొని సోమవారం నేలకొండ పల్లి మండల కేంద్రంలోని బౌద్ధ స్తూపం వద్ద గౌతమ బుద్ధుడికి ఆయన ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దాసరి శ్రీను మాట్లాడుతూ భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బుద్ధుడి మార్గం అనుసరించడానికి ప్రధాన కారణం ఆయన ప్రభోధించిన సమానత్వ సూత్రమేనన్నారు. అందుకే, మనుషులను సమాన దృష్టితో చూడని హిందూ మతాన్ని త్యజించి, బౌద్ధ మతాన్ని సేకరిస్తున్నట్లు అంబేద్కర్ లక్షలాది మందితో ప్రకటించారని తెలిపారు. ఈ సందర్భంగా మనుషులందరూ సమానులేనని నమ్ముతానని, సమానత్వాన్ని సాధించేందుకు ప్రయత్నిస్తానని అంబేద్కర్ ప్రతిన బూనినట్లు చెప్పారు. సమానత్వాన్ని సాధించేందుకు గౌతమ బుద్ధుని, అంబేద్కర్ అడుగు జాడల్లో అందరం నడవాల్సిన అవసరం వుందన్నారు. తథాగత బుద్ధుడు నేర్పించిన అష్టాంగ మార్గాన్ని అనుసరించాలన్నారు. బౌద్ధ ధర్మంలోని మూడు సిద్ధాంతాలైన ప్రజ్ఞ, సన్మార్గం, కరుణ జీవితాంతం పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎం బాబురావు, కరాటే వేణు, జమ్మి వీరబాబు తురక నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28 వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 12 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 13 నుండి 28 వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13 వ తేదీ ఉదయం ఆరు గంటల నుంచి 28 వ తేదీ ఉదయం వరకు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఎ)నుండి (ఎఫ్), 22(2) (ఎ), ( బి), 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నం 9 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు సమావేశాలకు అనుమతి లేదు అన్నారు. వీటిని నిర్వహించడానికి ముందు పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని తెలిపారు. వివిధ కారణాలతో బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని కోరారు. డీజే సౌండ్ వినియోగం పైనా నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారుసిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 డిబి (ఎ), 45డిబి (ఎ), 65డిబి (ఎ), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నాయిస్ పొల్యూషన్,(రెగ్యులేషన్ %డ% కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. చిన్న పిల్లలు, వృద్ధులు, రోగులు వంటి వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని డీజే సౌండ్ వినియోగంపై నిషేధం విధించినట్లు చెప్పారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం వాటిల్లకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్ తో కూడిన డీజే సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించామన్నారు. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసీపీ అధికారుల అనుమతి పొందాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే సెక్షన్ 223బీఎన్ఎస్, సెక్షన్ 70(ఎ), 70(బి) 70 సి, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని వివరించారు.

# శివా లక్ష్మీతాయారమ్మకు నివాళులర్పించిన మట్టా దయానంద్



సత్తుపల్లి, మే 12 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి మండలం, బేతుపల్లి గ్రామానికి చెందిన సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు మాతృమూర్తి శివా లక్ష్మీతాయారమ్మ మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై లక్ష్మీతాయారమ్మ పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, కాంగ్రెస్ నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, ఇమ్మనేని ప్రసాదరావు, దేశిరెడ్డి సత్యనారాయణ, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## అవార్డు మరింత బాధ్యతను పెంచింది. దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తా. దళిత రత్న అవార్డు గ్రహీత మల్లారపు శ్రీకాంత్



కొత్తగూడెం ఆర్ సి మే 12 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.దళితుల హక్కుల సాధన కోసం వారి అభ్యున్నతి కోసం తనపై మరింత బాధ్యతను పెంచిందని దళిత రత్న అవార్డు గ్రహీత మల్లారపు శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని హైదరాబాదులో జరిగిన ఓ కార్యక్రమంలో కొత్తగూడానికి చెందిన మల్లారపు శ్రీకాంత్ కు దళిత రత్న అవార్డు దక్కింది. అంబేద్కర్ జయంతి ఉత్సవాల చైర్మన్ జటుక రాజు చేతుల మీదుగా అవార్డు తీసుకున్న శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల హక్కుల సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తానని దళితులను సంఘటితం చేసి అలుపెరుగని పోరాటాలు చేస్తామని హామీ ఇచ్చారు. తాను అవార్డు పొందడం పట్ల దళిత సంఘం నాయకులు గుండా రమేష్, మాతంగి సంతోష్, రామిళ్ళ మధు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా 28 వ కొండగట్టు గిరి ప్రదక్షణ -సురేష్ ఆత్మారాం మహారాజ్



కొడిమ్యాల మే 12. తెలంగాణ పత్రిక:తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు ఆలయ గిరి ప్రదక్షణ దిగ్విజయంగా సోమవారం పౌర్ణమితో 29 వ గిరిప్రదక్షిణ కార్యక్రమం అనేక ఒడిదుడుకులు తట్టుకొని స్వామివారి కృపతో పూర్తి చేసినట్లు చిలుకూరు బాలాజీ శివాలయం అర్చకులు సురేష్ ఆత్మారాం మహారాజ్ తెలిపారు. దిగువ కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ఎంతో భక్తి శ్రద్ధలతో దేవతామూర్తులు స్మరించుకొని స్వామివారి పారాయణం భజనలు కీర్తనలు చేసుకుంటూ ప్రారంభించి దిగ్విజయంగా గిరి ప్రదక్షణను పూర్తి చేశారు. సురేష్ ఆత్మారాం మహారాజ్ మాట్లాడుతూ గిరి ప్రదక్షణ స్వామివారు ఏదో ఇస్తారని ఆశిస్తూ కాకుండా ధర్మం కోసం దేవాలయాల పరిరక్షణ కోసం దేశం కోసం చేస్తున్నట్లు తెలిపారు.తెలంగాణలోని వివిధ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ, నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని తెలిపారు. గిరి ప్రదక్షణ కోసం స్థానికులు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పాల్వంచలో ఆదివారం రాత్రి జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల దంపతులు



కొత్తగూడెం ఆర్ సి మే 12( తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచలో ఆదివారం రాత్రి జరిగిన వివాహ వేడుకల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పాత పాల్వంచకు చెందిన ఉపాధ్యాయుడు,,బిటికెన వెంకటరమణ, నాగమల్లేశ్వరి. దంపతుల కుమార్తె సంజీవని,బాబ్జి,వివాహ వేడుకల్లో,కొత్వాల, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. సింగరేణి కాలరీస్ ఉద్యోగి పాల్వంచ నివాసి,మాలంపాటి రామ్ మోహన్ రావు,వసంత దంపతుల కుమార్తె,,ప్రియాంక గౌతమ్, ల వివాహ వేడుకల్లో,కొత్వాల,పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.కాంగ్రెస్ నాయకులు పాల్వంచ మండలం సోములగూడెం నివాసి ఎలికా వెంకట్రావు,లక్ష్మీ, దంపతుల కుమారుడు, శ్రీనివాస్ (వాసు), నీరజ, ల వివాహ వేడుకల్లో కొత్వాల, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.కాంగ్రెస్ నాయకులు గంధం నరసింహారావు, మాలోత్ కోటి నాయక్, గంధం వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

## "పిల్లలకు ఉత్తమ సంస్కారాలు బాల్యంలోనే నేర్పించాలి"

ఎల్లారెడ్డి, మే12(తెలంగాణ పత్రిక):సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామంలో శ్రీకృష్ణ మందిరంలో వేసవి బాలల సంస్కార శిక్షణ శిబిరం ము గింపు ఉత్సవం సోమవారం కన్నుల పండుగగా జరిగింది.మహనుభావ దినబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పది రోజుల శిక్షణలో 100 మందికి పైగా బాలలు శిక్షణలోపాల్గొన్నారు. శిక్షణలో శ్రీరామాయణం,నిత్య ప్రార్థనశ్లోకాలు,ఆటలు ,వ్యాయామం,కథలు,దేశభక్తి గీతాలు,కోలాటం వంటి అంశాల్లో శిక్షణ పొందారు.వేసవి బాలల సంస్కార శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. శిబిరంలో పాల్గొన్న పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలను,మత సంబంధమైన విషయాలను నేర్చుకున్నారు.



### ఫాసిజం నుండి ప్రపంచ

# ప్రజల్ని కాపాడిన ఎర్రజెండా

**- నయా ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**



కొత్తగూడెం టౌన్ మే12( తెలంగాణ పత్రిక) ఫాసిజం నుండి ప్రపంచ ప్రజల్ని ఎర్రజెండా కంటికి రెప్పలా కాపాడుకుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. స్థానిక మంచికంటి భవన్లో ఫాసిజం పై కమ్యునిజం విజయం సాధించి ఎనబై ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన సెమినార్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 1939లో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం కావడానికి కారణం ఫాసిజం దీన్ని సోవియట్ సైన్యం వీరోచితంగా పోరాడి వెనక్కికొట్టిందనీ ఈ ఓటమిని తట్టుకోలేక ఫాసిస్టు హిట్లర్ ఆత్మహత్య చేసుకున్నాడనీ అన్నారు. మే 9న జర్మన్ రిచ్‌స్టార్గ్ భవనం మీదకు ఎర్ర సైనికులెక్కి ఎర్రజెండా ఎగురవేశారని అన్నారు. ప్రపంచాన్ని ఫాసిజం భారినుండి రక్షించిన సోవియట్ రష్యా భారీగా త్యాగం చేయాల్సి వచ్చిందనీ రెండుకోట్ల మంది ప్రాణాలర్పించారనీ తెలియజేశారు. అందులో కమ్యూనిస్టు పార్టీ సభ్యులు ముప్పై లక్షల మంది ప్రాణాలర్పించారనీ తెలియజేశారు. ఎర్రజెండా త్యాగాల వల్ల ఫాసిస్టు నియంతృత్వం నుండి ప్రజలను కాపాడుకోగలిగామనీ తద్వారా ప్రపంచంలో అనేక జాతీయ విముక్తి ఉద్యమా లకు ఊపు వచ్చిందనీ అన్నారు. దీని ప్రభావం భారతదేశపు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో తీవ్రంగా పడిందనీ,సోవియట్ యూనియన్ ప్రభావంతో మన దేశం 1947 ఆగస్టు 15న వలస పాలన నుండి విముక్తి అయ్యిందనీ ఇండియా సోషలిస్టు తరహా ఆర్థిక విధానాలు చేపట్టిందనీ మిశ్రమ ఆర్థిక విధానం, సంక్షేమ రాజ్యం ముందుకొచ్చింది అన్నారు. భారత జాతీయోద్యమంలో పోరాడుతున్న కమ్యూనిస్టులకు, ఈ దేశంలో ఇతర సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులతో కలిసి పనిచేయడానికి పురోగమించటానికి దోహదపడిందనీ అన్నారు. ప్రపంచాన్ని ఉత్తేజపరిచే అత్యంత స్ఫూర్తిదాయక విజయాన్ని సోవియట్ ఎర్రసైన్యం సాధించిందనీ అన్నారు. ఇండియా స్వతంత్రం సాధించిన తర్వాత తన కాళ్లపై నిలబడి ఎదగడానికి సోవియట్ రష్యా సహకారం అందించిందనీ మనదేశం శాస్త్ర, సాంకేతిక, ఆర్థిక, పారిశ్రామిక, వ్యవసాయక, మిలిటరీ, రోదసీ రంగాల్లో వేగంగా సార్వభౌమరాజ్యంగా ఎదగటానికి సోషలిస్టు రష్యా ఉపయోగపడిందనీ అన్నారు. ఫలితంగానే మన దేశానికి వ్యతిరేకంగా అమెరికా చేస్తున్న కుట్రలను ఎదిరించి ఎదిగిందనీ అన్నారు. మనదేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి, మైనార్టీలను టార్గెట్ చేసి మెజారిటీ ప్రజల్లో అసహనం, విద్వేషం రెచ్చగొట్టే చర్యలు పెరిగాయనీ అన్నారు. మైనింగ్,ఖనిజాలను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే అడవులను నిర్మూలించి, ఆదివాసీలను తరిమేసే కుట్రపూరిత చర్యల్ని ఎక్కువయ్యాయనీ ఆరోపించారు.రైతులు, కార్మికుల మీద, వారి పోరాటాల మీద, వారి హక్కులు, సదుపాయాల మీద దాడి అంతకంతకూ రెట్టింపయ్యాయనీ విమర్శించారు. దేశంలోని వనరులన్నింటినీ కొద్దిమంది బడా కార్పొరేట్లకు కట్టబెట్టడం, బ్యాంకులు, ఇన్సూరెన్స్, కీలక ప్రభుత్వ రంగ సంస్థల లూటీకి కేంద్రంలోని బీజేపీ సర్కార్ అన్ని రకాల అవకాశాలు కల్పించిందనీ విమర్శించారు. సోవియట్ రష్యా ఫాసిస్ట్ హిట్లర్ ను మట్టిగరిపించిన స్ఫూర్తితో నయా ఫాసిస్ట్ విధానాలకు, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ తెపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ దొడ్డ రవి కొండబోయిన వెంకటేశ్వర్లు భూక్య రమేష్ యాసా నరేష్ నాయకులు తులసీరామ్ డి వీరన్న సందకూరి లక్ష్మి నందిపాటి రమేష్ ఇందిరా నిరంజన్ రాజారావు ఎంఎస్ ప్రకాష్ పద్మ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం రమనీయం శ్రీవేంకటేశ్వరుడి కళ్యాణం

**- స్వామివారి కల్యాణానికి పెద్ద ఎత్తున హాజరైన భక్తులు...- ఆలయంలో భక్తులకు మహాఅన్న ప్రసాదం ప్రసాదం ఏర్పాటు..-వైభవంగా సాగుతున్న శ్రీ వేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాలు..**




చిగురుమామిడి,మే12:(తెలంగాణ పత్రిక):మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే స్వామివారిగా ఎంతో ప్రసిద్ధిగాంచిన సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయంలో సోమవారం శ్రీదేవి,భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని ఆలయ అధికారులు,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కన్నుల పండవగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శేషం సత్యనారాయణ చార్యులు,గోవర్ధనగిరి మనోహరాచార్యులు,శేషం మధుసూదనాచార్యులు, బన్నీ స్వామి,శేషం నరసింహ చార్యులు,శేషం శ్రీనివాసచార్యులు,శేషం సుధీర్ చార్యులు,శేషం నవీన్ చార్యులు ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.స్వామి వారి ప్రతిమలను పూలమాలలతో అందంగా అలంకరించి కల్యాణానికి ముస్తాబు చేశారు. ఎదుర్కోలు కార్యక్రమం అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ కళ్యాణం వేడుక శాస్త్రోక్తంగా సాగింది.రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించారు.ఈనెల 15న శకటోత్సవం(ఆలయం చుట్టూ బండ్లు తిరుగుట),16న శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమం ఉంటుందని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు. అనంతరం భక్తులకు ఆలయ అధికారులు పెద్ద ఎత్తున మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కొమురవెల్లి కిషన్ సుజాత దంపతులు భక్తులకు 5వేల మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,ఆలయ చైర్మన్ చోల్లేటి శంకరయ్య,దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ పాము సత్యనారాయణ,ఆలయ ఈవో కొండపర్తి రాజకుమార్,ఆలయ డైరెక్టర్లు పూల లచ్చిరెడ్డి,గందె రాజయ్య,ఎనగందుల శారద,దుబాల శ్రీనివాస్,జీల సంపత్ యాదవ్,బూర వీరేశం, ఆలయ కార్యనిర్వాహణాధికారి బూట్ల కవిత,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఓరుగంటి భారతీదేవి,మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్,మాజీఆలయ చైర్మన్ గందె సంపత్,భక్తులు ఉషా పరందాములు,చందబోయిన రాజు యాదవ్,శ్రీహరి చారి,దాసరి శ్రీనివాస్,రెడ్డి మల్లేశం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### అమర జవానులకు ఘన నివాళులర్పించిన

# తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్



శంషాబాద్ ప్రతినిధి, మే 12, తెలంగాణ పత్రిక..పాకిస్తాన్ ఉగ్రమూకలతో యుద్ధం చేస్తూ ప్రాణాలు కోల్పోయిన భారత అమర జవానులకు (టిడబ్ల్యుజేఎఫ్) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శంషాబాద్ పట్టణ కేంద్రంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అమర జవానుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి మైల సైదులు, నేషనల్ కౌన్సిల్ మెంబర్ బి. దేవేందర్, టిడబ్ల్యుజేఎఫ్ సీనియర్ నాయకులు సూర్య దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ గణేష్ మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని టెర్రరిజాన్ని పూర్తిగా భారత ప్రభుత్వం తుదిముట్టించాలని దానికి భారత ప్రభుత్వానికి జవానులకు జర్నలిస్టులుగా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు దేశంలో శాంతిని నెలకొల్పే విధంగా ఉండాలని ఉగ్రవాదాన్ని టెర్రరిజాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు సుదర్శన్ ఎ.గోపాల్, ఇ. బిక్షపతి, ఎం . శ్రీనివాస్, కె. యాదయ్య పి. నర్సింహ, యాదగిరి, నర్సింహ, పి. మాధవ చారి, రాజు, ఎం. శ్రీనివాస్ , ఇ . ప్రభాకర్, ఆర్. జ్ఞానేశ్వర్, మన్నే కిట్టుప్రసాద్, విజయ్, సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

# షరతులు లేకుండా రాజీవ్ యువ వికాసం అమలు చేయాలి



ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్వర్ మహారాజ్‌లి12 తెలంగాణ పత్రిక నిరుద్యోగుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినరాజీవ్ యువ వికాసం పథకంలో లబ్దిదారుని సిబిల్ స్కోర్ తప్పనిసరి చేయడం వల్ల అందని ద్రాక్షగానే మారుతుందని ధర్మసమాజ్ పార్టీ గుడిహత్నూర్ మండల అధ్యక్షుడు రాజేశ్వర్ మహారాజ్ అన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మహారాజ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాది కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసినసంబంధిత శాఖ ప్రభుత్వ, ప్రయివేట్ బ్యాంకులు సిబిల్ స్కోర్ తప్పనిసరి చేయడం ద్వారా యువత తీవ్రంగా నష్టపోతుందున్నారు. అసలు సిబిల్ స్కోర్ అంటేనే అవగాహన లేని ప్రజానీకానికి ఈ నిబంధన పెట్టడం సరిఅయిన పద్ధతి కాదని దుయ్యబట్టారు. కరోనా కాలంలో ఆర్థిక వ్యవస్థ తగ్గడం మూలంగా యువత ఆన్లైన్ లోన్ల వైపు పోవడం మూలంగా క్రెడిట్ హిస్టరీ దెబ్బతిన్నదని అన్నారు. తక్షణమే సిబిల్ నుండి ప్రభుత్వం ఇటు బ్యాంక్ వారు పెద్దమనస్సుతో ఆలోచించాలన్నారు. ఈ నిబంధనలు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మాట్లాడాలని కోరారు.

### జాతీయ రహదారుల

# విస్తరణతో అభివృద్ధికి బాటలు

**ఎన్‌హెచ్-65 విస్తరణపై సమీక్ష సమావేశంలో - ఎంపీ రఘునందన్ రావు**




సంగారెడ్డి కాంసెన్సీ,(తెలంగాణ పత్రిక) మే 12: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ రహదారి 65 (ఎన్‌హెచ్–65) విస్తరణ పనులపై సమీక్ష సమావేశం జరగింది. ఈ సమావేశానికి మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ... జాతీయ రహదారుల విస్తరణతో జిల్లా అభివృద్ధికి బాటలు పడతాయి అన్నారు. BHEL రోడ్ నుంచి పోతారెడ్డిపేట వరకు హైవే విస్తరణ పనుల్లో జాప్యం, భూసేకరణ సమస్యలు, విభిన్న శాఖల సమన్వయ లోపాలు వంటి అంశాలపై ఈ సమీక్షలో చర్చ నిర్వహించారు. జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధి బాటలు వేయడం జరుగుతుందని ఎంపీ రఘు నందన్ రావు అన్నారు. జాతీయ రహదారుల విస్తరణతో అభివృద్ధికి బాటలు పడతాయని,జిల్లా జాతీయ రహదారుల ఏర్పాటుతో పరిశ్రమలు రావడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. జాతీయ రహదారుల విస్తరణ ద్వారా పారిశ్రామిక అభివృద్ధి, రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రయాణ సమయం ఆదా, వాహనాల క్షేమం, తక్కువ సమయంలో సురక్షితంగా గమ్యానికి చేరుకోవచ్చని తెలిపారు. సమృద్ధిగా నీరు, విద్యుత్ సౌకర్యం, రవాణా సదుపాయం, సరైన సమాచార వ్యవస్థ ఉన్నట్లయితే ఆ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారం ద్వారా ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, జాతీయ రహదారుల నిర్మాణంలో అవసరమైన మట్టిని చెరువులు, సాగునీటి ప్రాజెక్టుల నుండి ఉచితంగా తీసుకోవడం ద్వారా ఆయా ప్రాంతాల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. పనుల్లో జరిగిన ఆలస్యంతో ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారని ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి, త్వరితగతిన రోడ్ విస్తరణ పనులను పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్, %చీనా×% ఇంజినీర్లు, మెట్రో, విద్యుత్, అగ్నిమాపక, వాటర్ గ్రిడ్, పంచాయతీ రాజ్,రెవెన్యూ, మిషన్ భగీరథ, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం


**- చైర్మన్ తో పాటు ఏడుగురు డైరెక్టర్ల నియామకం..- నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి**




చిగురుమామిడి,మే12 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ డైరెక్టర్లతో దేవాదాయ ఇన్స్పెక్టర్ పాము సత్యనారాయణ,ఆలయ ఈవో కొండపర్తి రాజకుమార్ లు సోమవారం ప్రమాణస్వీకారం చేయించారు.ఆలయ కమిటీ చైర్మన్ గా పోతారం(ఎస్) గ్రామానికి చెందిన చోల్లేటి శంకరయ్యను డైరెక్టర్ పూల లచ్చిరెడ్డి ప్రతిపాదించగా మిగతా డైరెక్టర్లు బలపరిచారు.డైరెక్టర్లుగా అర్చకులు శేషం నరసింహచార్యులు,పూల లచ్చిరెడ్డి,గందె రాజయ్య,జీల సంపత్ యాదవ్,ఎనగందుల శారద,దుబాల శ్రీనివాస్,బూర వీరేశంలు నియామకమయ్యారు. ఉత్సవ కమిటీగా గతంలో నియామకమైన ఈ కమిటీలో కొత్తగా జీల సంపత్ యాదవ్ కు డైరెక్టర్ గా అవకాశం కల్పించారు. తోటపల్లికి చెందిన బంక గట్టుమల్లు యాదవ్ స్థానంలో సంపత్ యాదవ్ కు అవకాశం కల్పించారు.ఈ కమిటీ సంవత్సరం పాటు అమలులో ఉంటుందని ఆలయ అధికారులు తెలిపారు.ప్రమాణ స్వీకారం అనంతరం ఆలయ అధికారులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ఆలయ కమిటీకి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆలయాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని వారికి సూచించారు.తాత్కాలిక కమిటీ నుండి పూర్తిస్థాయి కమిటీకి అవకాశం కల్పించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వారు ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి గుట్టపైకి ఘాట్ రోడ్డు నిర్మాణం పూర్తిచేయడం,ఆలయం వద్ద ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడం, ఆలయానికి భక్తుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకోవడం తమ లక్ష్యంగా పనిచేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి బూట్ల కవిత,మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్,చిట్టుమల్ల రవీందర్,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,ఓరుగంటి భారతీదేవి,కాటంసంపత్ రెడ్డి,మహమ్మద్‌కుదుపుద్దిన్,ఎనగందుల లక్ష్మణ్,వంగర మల్లేశం,పోటు మల్లారెడ్డి,బోయిని వేణుగోపాల్,నరసిం హారెడ్డి,పోలు శ్రీనివాస్,కక్కెర్ల వెంకటేశం,గంధం నరసయ్య, జీల చంద్రమౌళి ,ఎనగందుల శివకుమార్,ఆవుల నారాయణ,కొమ్ము సందీప్, పాల్గొన్నారు.

# వీణవంక లో వైభవంగా సాగిన శకటోత్సవం...

**- శకటోత్సవంలో వాహనాల జోరు... కేరింతలతో చిన్నపిల్లల హొరు...**



వీణవంక ప్రతినిధి, మే 12( తెలంగాణ పత్రిక). వీణవంక మండల కేంద్రంలో ఉన్నటువంటి అతి పురాతన ప్రాచీన దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన, వైష్ణవ సుప్రసిద్ధ క్షేత్రమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా, సోమవారం సాయంత్రం శకటోత్సవం కన్నుల పండుగ సాగింది. సాయంత్రం 7గంటల నుండి రాత్రి 10 గంటల వరకు వీణవంక, లస్మక్కపల్లి, రామకృష్ణాపూర్, బ్రాహ్మణ పల్లి, రెడ్డిపల్లి, నర్సింగాపూర్ గ్రామాలకు చెందిన రైతులు, వ్యాపారస్తులు, సాధారణ జనం సైతం తమ వాహనాలైన ఎడ్ల బండ్లను, ట్రాక్టర్లను, హార్వెస్టర్లను, జెసిబిలను, కార్లను, టాటా ఏసీలను, ఆటోలను, బైక్లను, సైకిళ్లను సైతం వాహన దోష పరిహారానికి, ఆలయం చుట్టూ తిప్పుతూ, గోవిందా గోవిందా అంటూ, కలియుగ భగవంతుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి నామాన్ని ఉచ్చరిస్తూ, భక్తి భావంతో భక్తులు, ఆనంద ఉత్సవాలతో, చిన్నపిల్లల కేరింతలతో, ఆలయం చుట్టూ వారి వాహనాలతో ఐదు ప్రదర్శనలు చేస్తూ, ఈ శకటోత్సవంలో గోవింద స్వాములు, హనుమాన్ స్వాములు, గ్రామ ప్రజలు, మహిళ భక్తులు కుటుంబ సమేతంగా ఆనందంగా గడిపారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు దెబ్బేట సతీష్ కుమార ఆచార్యులు, శ్యాంసుందర్ ఆచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు.అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని భగవత్ భక్తులందరూ,కుటుంబ సమేతంగా దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

### ప్రజా సమస్య లను

# వీలైనంత త్వరగా పరిష్కారించాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– మే 12 :– ప్రజల రక్షణ, భద్రతకై 24 గంటలు బాధ్యతాయుతంగా పని చేసే వ్యవస్థ పోలీస్ వ్యవస్థ. సరైన సమయంలో న్యాయం జరిగినప్పుడు బాధితులకు లబ్ధి చేకూరుతుంది. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించిన దాదాపు 30 సమస్యలను జిల్లా ఎస్పీకి తెలియజేసిన ఫిర్యాదుదారులు. సమస్యలను విన్న వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు సోమవారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ముఖ్య అధికారిని జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదుదారులు కలిసి సమస్యలను తెలియజేశారు. దాదాపు 30 మంది ఫిర్యాదుదారులు ఫిర్యాదులను సమర్పించగా అందులో కుటుంబ కలహాలు, కుటుంబ సమస్యలు, భార్యాభర్తల సమస్యలు, పలు కేసుల సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలను ఇచ్చి ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సమాజంలో 24 గంటలు ప్రజల రక్షణ భద్రతకై పనిచేసే ఏకైక వ్యవస్థ జిల్లా పోలీసు వ్యవస్థ అని తెలియజేస్తూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ను సంప్రదించాలని సూచించారు. జిల్లా ప్రజలు అసాంఘిక కార్యకలాపాలను జరుగుతున్న సమాచారం ఏదైనా మెసేజ్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో భాగంగా 8712659973 అనే నెంబర్ కి సమాచారాన్ని అందించవచ్చని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. వచ్చిన ఫిర్యాదుదారులలో పోలీసు వ్యవస్థ పరిధి దాటి ఉన్న ఆస్తి తగాదాలు, భూమి తగాదాలు పంచాయితీలు ఉన్నవాటికి చట్ట ప్రకారం ఉన్న నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ స్థాయిలో పరిష్కరించబడే ఏ ఫిర్యాదు నైనా వెంటనే స్వీకరించి పరిష్కరించి ప్రజలకు సరైన సమయంలో న్యాయాన్ని అందించి లబ్ధి చేకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### అంగరంగ వైభవంగా

# రేణుకా మాత కల్యాణ మహోత్సవం....

## అమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

కొల్చారం./మే 12: తెలంగాణ పత్రిక/ఆదిశక్తి పరాశక్తి అమ్మ రేణుకా మాత జమదగ్నిల వివాహం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఐదవ వార్షికోత్సవం పురస్కరించుకొని సోమవారం నాడు మండల కేంద్రమైన కొల్చారం రేణుక మాత ఆలయ ప్రాంగణంలో రంగంపేట ఆశ్రమ పిఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి దివ్య ఆశీస్సులతో కనులవిందుగా శ్రీ రేణుకా మాత జమదగ్నిల కళ్యాణ మహోత్సవం గౌడ సంఘం ఆధ్వర్యం లో నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ పురోహితులు కోలాచల శ్రీనివాస్ శర్మ ఆలయ పూజారి కృష్ణ శర్మ మంత్రోచ్చాహ రణలతో కళ్యాణ మహోత్సవం జరుగగా కళ్యాణం పై గౌడ సంఘ సభ్యులు పాల్వంచ సభిత శ్రీధర్ గౌడ్ దంపతులు కళ్యాణం పై కూర్చుని కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా ఉదయం అమ్మ వారికీ అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు. అలాగే నల్గొండ చౌటుప్పల్ కు చెందిన అనిత శేఖర్ గౌడ్ లు అమ్మ వారికీ బంగారు ముక్కు పుడక ను అందజేశారు.కళ్యాణ మహోరీత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వారిని సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఓడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.రేణుకా మాతను దర్శించుకున్న భాజపా జిల్లా అధ్యక్షుల వాల్దాస్ మల్లేష్ గౌడ్ రేణుకా మాత వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం గౌడ సంఘం సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం కొల్చారం గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆలయాన్ని నిర్మించడం జరిగింది ప్రతి సంవత్సరం అమ్మవారి కళ్యాణం, బోనాల నిర్వహణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నందుకు గౌడ సంఘ సభ్యులను అభినందించారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడి పంటలతో అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ



పెద్దలతో పాటు తదితర గ్రామాల నుండి వచ్చిన పెద్దలకు గౌడ సంఘ సభ్యులఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరెంటు ఉమాదేవి రాజా గౌడ్ ,మాజీ ఎంపిటిసి సభ్యులు అరుణ కృష్ణ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్, సంఘ సభ్యులు రామకృష్ణ గౌడ్, దుర్గ గౌడ్, అశోక్ గౌడ్, శివకుమార్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు ఘనాపూర్ హరీష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పల్లె రవికాంత్, గిరిజన మోర్చా అధ్యక్షులు పూల్ సింగ్, అరుణ్ గౌడ్, మలావత్ అంజా, కురుమ మానయ్య, జిల్లా నాయకులు నారాయణరెడ్డి, వెల్మకన్నె రాజేందర్, గుండం శంకర్, వెంకట్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, కిరణ్ గౌడ్,వెంకట్ గౌడ్, రాజేందర్ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్,రామా గౌడ్, జూలకంటి సంగమేశ్వర్ పాపా గౌడ్,లక్ష్మణ్ గౌడ్, ఉపేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, యాద గౌడ్,గణేష్ గౌడ్, నారగౌడ్,శేఖర్ గౌడ్,అరుణ్ కుమార్ గౌడ్, ప్రతాప్ కుమార్ గౌడ్,క్రాంతి కిరణ్ గౌడ్, దిక్షిత్ గౌడ్, సజయ్ గౌడ్, గ్రామపెద్దలు ప్రభాకర్,దేవన గారి శేఖర్,సొసైటీ చైర్మన్ నాగురి మనోహర్, మహేశ్వర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ లు చిన్న రాములు, వై కృష్ణ , బంధుమిత్రులు తదితర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరు

# ఉపాధి హామీ మహిళ కూలీలు మృతి



దుబ్బాక ప్రతినిధి, మే12(తెలంగాణ పత్రిక):ఉపాధి హామీ పనులకు వెళుతుండగా అతివేగంతో వస్తున్న కారు ముగ్గురు మహిళలను ఢీ కొనడంతో ఇద్దరు మహిళలు అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన అక్బర్ పేట భూంపల్లి మండలం పోతరెడ్డి పేట గ్రామంలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. భూంపల్లి ఎస్ఐ హరీష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం పోతరెడ్డిపేట గ్రామానికి చెందిన బ్యాగరి చంద్రవ్వ, గోపదేవవ్వ, బైండ్ల లాస్య ముగ్గురు కలిసి గ్రామంలో ఉపాది హామీ పథకం పనులకు వెళ్తుండగా బెల్లంపల్లి నుండి మెదక్ వైపు అతి వేగంతో వెళ్తున్న హ్యుందాయ్ ఐ 10 (టిఎస్ 19 8879) నంబర్ గల కారు ఢీ కొట్టడంతో బ్యాగరి చంద్రవ్వ (45), గోప దేవవ్వ (48) కూలీలు అక్కడికక్కడే మరణించారు. సంఘటన చూసిన బండి మొగిలి చంద్రవ్వ కుమారుడు అయిన కృష్ణకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో కృష్ణ సంఘటన స్థలాన్ని చేరుకొని చూసేసరికి చంద్రవ్వ, దేవవ్వ చనిపోయి ఉన్నారు. మరొకరు బైండ్ల లాస్య అనే మహిళకు స్వల్ప గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. డ్రైవర్ పేరు బాల్మీకి జ్ఞానిసింగ్ బెల్లంపల్లికి చెందిన వారని తెలిపారు. మృతురాలు బ్యాగరి చంద్రవ్వ కుమారుడు బ్యాగరి కృష్ణ పిర్యాదు మేరకు భూంపల్లి ఎస్ఐ హరీష్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి

# గోశాలలో ఆకస్మిక తనకి చేసిన జిల్లా కలెక్టర్

### - షెడ్లలో నిలువ చేసిన గడ్డిని

### తరలించి కోడేలకు కేటాయించాలి: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.

వేములవాడ, మే,12, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలలోని గోవుల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆలయ అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులకు అందిస్తున్న మేత, ఇతర పదార్థాల నాణ్యత, సౌకర్యాలను పరిశీలించి, వాటి సంఖ్య పై ఆరా తీశారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడతూ ఎండా కాలం నేపథ్యంలో గోవుల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. నిత్యం వాటికి అందించే దాణా, మేత, తాగునీరు విషయాలను జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. వాటికి టీకాలు, ఇతర అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. గోవుల వయసు ఆధారంగా వాటిని వివిధ షెడ్లలోహా పెట్టాలని, గోశాలలోని షెడ్లలో ఫాగర్స్ (నీటి తుంపర్ల) యంత్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని గోవులకు సరిపడా పచ్చిగడ్డిని మరింత అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి గోవుకు జియో



ట్యాగింగ్ తో కూడిన పరికరాన్ని పెట్టాలని తద్వారా కోడెల పంపిణీ అనంతరం వాటి యొక్క లొకేషన్ ట్రాకింగ్ చేయవచ్చని పేర్కొన్నారు. వీటిని త్వరితగతిన సేకరించాలని అధికారులు సూచించారు.అనంతరం గోవులకు గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సిన్లు వేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వినోద్, జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి, ఆలయ ఏఈవో శ్రీనివాస్, గోశాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

### రాయికోడ్ లో ఘనంగా

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన



రాయి కోడ్ తెలంగాణ పత్రిక మే12 రాయి కోడ్ మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1996-97 బ్యాచ్ విద్యార్థులు సోమవారం ఎస్ ఎస్ పాటిల్ గార్డెన్ నలంబల్లి రోడ్డు సమీపంలో గల పంక్షన్ హల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నాటి గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు.ఎన్నో ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకొని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడిన విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ చదివిన బడి, అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులు ప్రభాకర్ జైరాజ్ సంగమేశ్వర్ క్రిష్ణయ్య, పాదాలకు నమస్కరించి ఆశీర్వచనలు తీసుకుని పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజకుమార్, శ్రీనివాస్, సంగమేశ్వర్ రాములు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

### పెద్ద గోల్కొండ లో రైతుల ముందుకు.. శాస్త్రవేత్తలు కార్యక్రమం

### పంటలపై అవగాహన పెంచుకుంటే

# రైతులకు ఎంతో లాభదాయకం

## వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్త కే పవన్ చంద్రారెడ్డి



రాజేంద్రనగర్, ఏప్రిల్ 12. తెలంగాణ పత్రిక.. రైతులు అధిక దిగుబడును ఇచ్చే పంటలపై అవగాహన పెంచుకోవాలని రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డాక్టర్ పవన్ చంద్రారెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద గోల్కొండ లో సోమవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి శాస్త్రవేత్తలు పవన్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్ కోసం రాష్ట్ర రైతాంగాన్ని సనార్ధం చేయడంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం తెలంగాణ వ్యవసాయ శాఖ సంయుక్తంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం ద్వారా అవగాహన సదస్సును ఈ నెల 5వ తేదీ నుంచి జూన్ 13వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పెద్ద గోల్కొండ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాస్త్రవేత్తలు పవన్ చంద్ర రెడ్డి రైతులను ఉద్దేశించి రైతులు ముఖ్యంగా వాతావరణ ఆధారిత సలహాలు సూచనలు భూసార పరీక్ష, సాగునీటి పరీక్షలు, వాటి ఫలితాలు, ఆధారంగా ఎరువుల వాడకం వేసవి దుక్కులు, సేంద్రీయ ఎరువులు, పంటల మార్పిడి అంతర పంటల సాగు యాంత్రికరణ నాణ్యమైన విత్తనం ఎంపిక కలుపు నీరు పోషకాలు చదపీడలు తెగుళ్ల యాజమాన్యం తదితర అంశాలపై రైతులు సరైన అవగాహన పెంచుకొని సాగు ఖర్చులు తగ్గించుకొని నికర ఆదాయం పెంచుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు దీంతోపాటు యూరియా వాడకాన్ని తగ్గించాలని నేల ఆరోగ్యాన్ని కాపాడడానికి తీసుకోవలసిన చర్యలు అంశాల గురించి వివరించడం జరిగిందని తెలిపారు. పెదనంతరం రిజిస్టర్ అసోసియేట్ డాక్టర్ బి వినయ్ మాట్లాడుతూ రైతులు సమగ్ర వ్యవసాయ విధానాన్ని అవలంబిస్తూ ఎరువుల వాడకాన్ని తగ్గిస్తూ నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ నికర ఆదాయాన్ని పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి శేఖర్ మాట్లాడుతూ పశువుల ఆరోగ్యానికి సంబంధించి తీసుకోవలసిన పలు జాగ్రత్తల గురించి వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనే గౌని శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ కె లక్ష్మయ్య పిఎసిఎస్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి,అభ్యుదయ రైతులు, భాస్కర్ గౌడ్ భోజిరెడ్డి పాండురంగారెడ్డి నరసింహారెడ్డి ఏఈఓ రాఘవేంద్ర వ్యవసాయ కళాశాల పరిశోధన విద్యార్థి వర్షిత, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# విరాళం అందించిన దాతలకు ఘనంగా సన్మానం

### గుడి కమిటీ చైర్మన్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 12: యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని అరూరు గ్రామంలో కట్ట మైసమ్మ బొడ్రాయి శ్రీ చెన్నకేశ్వర స్వామి పండుగల సందర్భంగా గ్రామానికి చెందిన ప్రముఖులు పారిశ్రామికవేత్తలు విరాళాల అందజేసిన సందర్భంగా సోమవారం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సీ ఎన్ రెడ్డి మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దాతలకు ఘనంగా సన్మానం చేశారు అనంతరం పలువురు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో విరాళాలు అందజేసిన దాతలు వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# భూగర్భ జలాల వినియోగంపై అవగాహన అవసరం

### సంబంధిత శాఖలు అప్రమత్తం అవ్వాలి-వాల్టా చట్టాన్ని అమలు పరచాలి-వృధా నీటిని అరికట్టాలి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 12సోమవారం కలెక్టర్ కార్యాలయంలో భూగర్భ జల శాఖ అధికారి జ్యోతి కుమార్ ఆధ్వర్యంలో సంబంధిత శాఖలకు అదనపు కలెక్టర్ వీరారెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.భూగర్భ జలాల తీరును సంబంధిత శాఖ అధికారి వివరించారు. సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..నీటి వినియోగంపై అవగాహన అవసరమని భూగర్భ జలాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వృధా చేయరాదన్నారు.అలాగే వినియోగించుకున్న నీటిని ఇంకింప చేసేందుకు సోక్ పిట్ల నిర్మాణం తక్షణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.బోర్ వేసేందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు.వాల్టా చట్టాన్ని కఠిన తరం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫిడెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### అర్హులకు యువ వికాసం క్రింద

# స్వయం ఉపాధి యూనిట్ మంజూరు

### రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి మే 12 ( తెలంగాణ పత్రిక) అర్హులకు యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్ మంజూరు చేయాలనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతోజిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రాజీవ్ యువ వికాసం కింద వచ్చిన దరఖాస్తుదారుల గతంలో ఏదైనా ఎన్.పి.ఏ ఉందా,వారి క్రెడిట్ హిస్టరీ పరిశీలించి అర్హులైన జాబితా బ్యాంకర్ల ద్వారా సేకరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మే 14వరకు ఎంపిడిఓలు మండలాల వారీగా బ్యాంకులో ఆమోదించిన అర్హుల జాబితావివరాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి కి సమర్పించాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా డిఆర్డిఓ అర్హుల జాబితా వివరాలను సంబంధిత ఎమ్మెల్యేలకు అప్పగించాలని,జిల్లా ఇంచార్జి మంత్రి వర్యుల ఆమోదంతో తుది జాబితా తయారు చేయడం జరుగుతుందన్నారు.రాజీవ్ యువ వికాసం తుది జాబితా ప్రకారం లబ్ధిదారుని పేరుమీద బ్యాంకు ఖాతా ప్రారంభించాలని,జూన్ 1 లోపల యువ వికాసం యూనిట్ మంజూరు పత్రాలు జారీ చేయాలని, రాష్ట్ర అవతరణ దినోత్సవం నుంచి యూనిట్ల గ్రౌండింగ్ పై శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పి సీఈఓ నరేందర్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### వేసవి శిక్షణా శిబిరం ప్రారంభించిన

# మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి

చిట్యాల ,(తెలంగాణ పత్రిక):జడ్.పి.హెచ్.ఎస్ చిట్యాల పాఠశాల ఆవరణలో 6-9 తరగతుల విద్యార్థులను ఉద్దేశించి వేసవి శిక్షణా శిబిరాన్ని ఎంఈఓ కొడపాక రఘుపతి , సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభించారు. ఇందులో చిట్యాల మండలం తో పాటు చుట్టుపక్కల గ్రామాల పిల్లలు సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో విద్యార్థుల శారీరక, మానసిక,వికాసం కొరకు ఆటలు, పాటలు, బొమ్మలు గీయడం, యోగ, కథల పుస్తకాలు చదవడం మొదలగు వినోద కార్యక్రమాలు నేర్చుకోవడానికి ఈ శిక్షణా శిబిరం ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల మేరకు,పోషక విలువలు కలిగిన స్నాక్స్ ,మంచినీటి సదుపాయం అందుబాటులో ఉంచామని వీటిని విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతిరోజు విద్యార్థులందరూ ఉదయం8గం నుండి 11వరకు హాజరయ్యేలా చూడాలని తల్లిదండ్రులను



కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి,బొమ్మ రాజమౌళి , బుర్రసదయ్య గోపగాని భాస్కర్,సిఆర్పి రాజు, కనకం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూగుంట్ల సుశీలమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మాల మహానాడు నేతలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 12): తెలంగాణ రాష్ట్ర పోస్టల్ డిపార్ట్మెంట్ ఫీల్డ్ ఆఫీసర్ ఎస్సీ ఎస్టీపోస్టల్ డిపార్ట్మెంట్ జాతీయ నాయకులు జూ గుంట్ల శ్రీనివాసరావు మాతృమూర్తిజూ గుంట్ల సుశీలమ్మ ఇటీవల మృతి చెందిన విషయంతెలిసింది.సోమవారం సుశీలమ్మ సంస్మరణ దశదిన కార్యక్రమం సందర్భంగా మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ తో పాటు పలువురు ప్రముఖులు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి సేవలను కొనియాడారు. సకిని వీడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వారి కుమారులు జూగుంట్ల ప్రభాకర్ రావు తోపాటు కుటుంబ సభ్యులను వారు పరామర్శించి సానుభూతి సంతాపాన్ని వ్యక్తపరిచి మనోధైర్యాన్ని కల్పించారు.నివాళులర్పించిన వారిలో ప్రముఖులు కరాటే వేణు జమ్మి వీరబాబు తురక నాగేశ్వరరావుపోస్టల్ డిపార్ట్మెంట్ పడిశాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అడవి దున్న దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మే 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలం, కోడిసెల మిట్ట గ్రామానికి చెందిన, గుంట సూర్యకాంత్ తునికాకు సేకరణకు వెళ్లగా, అడవి దున్న దాడి చేసింది. ఈ దాడిలో తీవ్ర గాయాల కాగా హుటాహుటిన నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత...కేసు నమోదు




ఇల్లంతకుంట మే 12 తెలంగాణ పత్రిక ఇల్లంతకుంట మండలం తిప్పాపూర్ గ్రామ శివారు లోని బిక్క వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం పోలీసులు అక్కడికి వెళ్ళగానే ట్రాక్టర్ వద్ద నుండి తిప్పాపూర్ గ్రామానికే చెందిన బెజ్జంకి శ్రీహరి పోలీసులను చూసి అక్కడి నుండి పారిపోగా అక్కడ ఉన్న ట్రాక్టర్ ను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగిందిని. ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా ఇలా అక్రమంగా ఇసుకను తరలించి నాట్లయితే కేసు చెయ్యడం జరుగుతుందని హెచ్చరించారు.

## లారీ ఢీ వ్యక్తి మృతి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 12:లారీ ఢీకొని వ్యక్తి మృతి.వివరాల ప్రకారం: మృతుడు నాగెల్లి రాములు(80) కంపాలపల్లి గ్రామం త్రిపురారం మండలానికి చెందిన వ్యక్తి చెన్నై పాలెం గ్రామం లోని తన మనవరాలు ఇంటికి వెళ్లడం కోసం సోమవారం ఉదయం 10 గంటలకు తుంగపాడు గ్రామంలో ఆటో దిగి రోడ్డు దాటుతుండగా హాలియా వైపు నుండి మిర్యాలగూడ వైపుకు వస్తున్న లారీ డ్రైవర్ తన లారీని అతివేగంగా ఆజాగ్రత్తగా నడిపి నాగిల్లి రాములు ను టక్కరి ఇవ్వగా అక్క డికక్కడే పడిపోగా తలకు కాళ్లకు చేతులకు బలమైన గాయాలు కావడంతో పాటు స్థానికులు అతడిని 108 అంబులెన్స్ లో మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా ఉదయం 11:45 మృతి చెందాడు.మృతుని కుమారుడు నాగెల్లి శ్రీను ఇచ్చిన ఫిర్యాదుకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో ఘనంగా పౌర్ణమి వేడుకలు



చొప్పదండి(తెలంగాణ పత్రిక, మే, 12):కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ మేరకు ఉదయం జ్ఞాన సరస్వతి అమ్మవారికి అభిషేకం అర్చన ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు లక్ష్మీ జ్ఞాన సరస్వతి లలితాదేవి లకు వేద పండితులు పూజా కార్యక్రమాలను నిర్వహించి వచ్చిన భక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు ఈ సందర్భంగా నిర్వహించిన పల్లకి సేవలో పలువురు భక్తులు పాల్గొని అమ్మవారి పల్లకి మోస్తూ ఆనంద పరవశంలో మునిగి తేలారు అనంతరం చొప్పదండి పట్టణానికి చెందిన పోలీస్ రవీందర్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి లత అన్న ప్రసాద వితరణ చేశారు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు భక్తులకు పూజా కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు

### ప్రభుత్వ సలహాదారులు కలిసిన మాజీ జడ్పిటిసి

కామారెడ్డి మే 12 , (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం శ్రీ చుక్కాపూర్ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆలయ కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నవ్వీలాల్, బిబిపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుతారి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మే 14 వేములవాడ పట్టణ బంద్ కు పిలుపునిచ్చిన వేములవాడ రాజన్న ఆలయ పరిరక్షణ సమితి



వేములవాడ, మే,12, తెలంగాణ పత్రిక.వేములవాడ రాజన్న ఆలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులుగా ప్రతాప రామకృష్ణ , ప్రధాన కార్యదర్శిగా రామతీర్థపు రాజు, ని ఈరోజు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకొని కార్యచరణ రూపొందించి ఈరోజు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఇందులో భాగంగా మే 14 బుధవారం రోజున వేములవాడ పట్టణ సంపూర్ణ బ0ద్ కు పిలుపునివ్వడం జరిగింది. వేములవాడ రాజన్న ఆలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక డిమాండ్స్. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద హరిహరుల క్షేత్రం, దక్షణ కాశిగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం వేములవాడలో అభివృద్ధి పేరుతో భక్తుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా సుమారు 1100 సంవత్సరముల నాటి పురాతన కోటి లింగాలను, హిందూ దేవి దేవతలను తొలగించడం ముమ్మాటికి ఆలయ పవిత్రత భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధముగా కాంగ్రెస్ ప్రభుత్వం దేవదాయ ధర్మదాయ శాఖ వివరిస్తుంది. అలాగే కళంకిత కట్టడం దర్గాను ఆలయ విస్తారణ సమయంలో దేవాలయము మధ్య భాగం నుండి తొలగించడం గురించి ఏ విధముగా నిర్ణయం తీసుకోవడం లేదు. ఆలయ విస్తరణలో భాగంగా హిందూ దేవదేవతల విగ్రహం తొలగించరాదు. విస్తరణ సమయంలో భక్తుల దర్శనాలకు యధావిధిగా అనుమతించాలి. మీడియాలో వచ్చిన వార్తలు ఆధారంగా వచ్చే జూన్ 15 నుండి సుమారుగా మూడు సంవత్సరాలు భక్తులు లేకుండా పూజలు చేయడం రాజన్న మొక్కులు విశ్వాసాలు దెబ్బతింటున్నాయి. భారతదేశంలో ప్రధాన దేవాలయములైన అయోధ్య కాశీ ఉజ్జయిని ఆలయంలో విస్తరణ సమయంలో ఎక్కడ కూడా భక్తులకు ఇబ్బందులు కలగకుండా దర్శనాలకు అనుమతించారు. అదేవిధంగా ఇక్కడ కూడా జరగాలి. రాజన్న ఆలయ అభివృద్ధి పేరుతో భక్తుల మనోభావాలను భక్తుల విశ్వాసాలను దెబ్బతీస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరపిస్తూ మీ 14న పట్టణ బంద్ నిర్వహించడం జరుగుతుంది ఇట్టి బాంద్ కు పట్టణ ఆర్థిక వ్యాపార వాణిజ్య భక్తులు ప్రజలు సహకరించగలరు. ఆలయం మూసి వేయడంతో భక్తులు దర్శనాలు నిలుపు వేయడం వల్ల రాజన్నను నమ్ముకుని జీవించే వేల కుటుంబాలు ఉపాధి కోల్పోతున్నాయి. అభివృద్ధిలో భాగంగా మన దేవాలయం అనుబంధ ఆలయం అయిన శ్రీ బద్ది పోచమ్మ ఆలయ పనులు ఎందుకు నత్త నడకన సాగుతున్నయా తెలియజేయాలి. ఈ కార్యక్రమంలో రాపెల్లి శ్రీధర్, నిమ్మ శెట్టి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## మే 20 న జరిగే సార్వత్రిక

# సమ్మె ను జయప్రదం చేయండి

### సిఐటియు ఆధ్వర్యంలో బిటిపిఎస్ సిఈ బిచ్చన్న కు సమ్మె నోటీస్



మణుగూరు మే 12 (తెలంగాణ పత్రిక) కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్ ల రద్దు కు వ్యతిరేకంగా మే 20న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని బిటిపిఎస్ సిఈ బిచ్చన్నకు సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా కార్మిక,రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆయన ఆరోపించారు.సామాన్యులపై భారాలు మోపుతూ కార్పొరేట్ సంస్థలకు స్వదేశీ,విదేశీ సంపన్నులకు లక్షల కోట్ల రాయితీలు ఇస్తూ పేద ప్రజలపై భారాలు మోపుతుందని మండిపడ్డారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా కేంద్ర ప్రభుత్వం పెట్రోల్,డీజిల్,వంటగ్యాస్ తదితర నిత్యవసర సరుకుల ధరలను పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా విదేశీ కార్పొరేట్లకు కట్టబెడుతుందని ఆయన అన్నారు. ఉపాధి,నిరుద్యోగం,అధిక ధరలు,ఆకలి, అసమానతలు,ఆరోగ్య రక్షణ వంటి కనీస సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైనది ఆయన ఆరోపించారు.ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తున్న కార్మిక,ఉద్యోగ ప్రజాసంఘాలపై ఉక్కు పాదం మోపుతుందని ఆయన మండిపడ్డారు.కేంద్ర బడ్జెట్లో సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టి,సామాన్యులపై భారాలు విధిస్తూ కార్పొరేట్ సంస్థల సంపన్నులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చి ప్రజాధనాన్ని లూటీ చేస్తుందని ఆయన ఆరోపించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,సంఘటిత,అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రత కల్పించాలని,ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈనెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సంఘటిత,అసంఘటిత కార్మికులు అత్యధికంగా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు,నైనారపు నాగేశ్వరరావు,గడిదేశి మోహన్ రావు, అల్లి సుధాకర్ ఆర్ శ్రీను సాంబయ్య ఎగ్గడి రవి. శ్రీను. కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ముంబాయిలో సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం



కోరుట్ల తెలంగాణ పత్రిక మే 12.జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ ను కోరుట్ల పద్మశాలి సేవా సంఘం వర్లి ముంబాయి సభ్యులు మరియు పద్మశాలి సమాజ సుధారక మండలి సభ్యులు ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు గుడ్ల మహేందర్ మాట్లాడుతూ గతకొన్ని సంవత్సరాల నుండి కోరుట్ల చుట్టుపక్కల గ్రామాలలో ఎవరికి అవసరం ఉన్న అత్యవసర సమయంలో రక్తాన్ని అందించడంలో ముందంజలో ఉన్న కటుకం గణేష్ ధన్యజీవి అని ఆయన అభినందించారు.కటుకం గణేష్ కోరుట్ల ప్రాంతానికే కాకుండా తెలంగాణ రాష్ట్రానికే దిక్సూచిగా మారడం సంతోషదాయకమని ఆయన అభివర్ణించారు.కోరుట్ల పట్టణంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి, నేటికీ 18 సంవత్సరాలలో 4250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు.ఒకప్పుడు రక్తం దొరకక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 18 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదానం ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న వ్యక్తి కటుకం గణేష్ అని ఆయన ప్రశంసించారు.ముందు భవిష్యత్తులో మరెంతో మందికి రక్తాన్ని అందించి, ప్రాణాలను కాపాడి ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను చేపట్టి ఇంకా మునుముందు మెరుగైన సేవలు అందిస్తూ, మరికొంతమంది రక్తదాతలను తయారు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పద్మశాలి సేవా సంఘం వర్లి ముంబాయి అధ్యక్షులు గుడ్ల మహేందర్, ఉపాధ్యక్షులు పిట్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చింతగింది ప్రసాద్, ఉప కార్యదర్శి కట్టెకోల రఘునాథ్, నల్ల రాజు, కోశాధికారి భాస రాజ్ కుమార్, అల్లే అశోక్, ఆడెపు రాజు, అవధూత ప్రకాష్, రాంపల్లి మహేష్, కటకం వినోద్, అందే లక్ష్మీరాజం, గోనె ప్రతాప్, గుద్దేటి నారాయణ, గుద్దేటి గణేష్ మరియు పద్మశాలి సమాజ సుధారక మండలి సభ్యులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాదదర్శకంగా కానిస్టేబుళ్ల బదిలీ

### 29 కానిస్టేబుళ్లలకు కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ ఉత్తర్వులు జారీచేసినవనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



వనపర్తి జిల్లా ప్రతినిధి మే-12 తెలంగాణ పత్రిక: సాధారణ బదిలీలలో భాగంగా వనపర్తి జిల్లాలో వివిధ పోలీస్టేషన్ల నందు పనిచేస్తూ 5 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకున్న 29 మందికానిస్టేబుళ్లకు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మీరు కోరుకున్న చోటుకు పోస్టింగ్ ఇచ్చాం అధికారుల అంచనాలకు అనుగుణంగా పనిచేయాలని అనుభవాన్ని ఉపయోగించి పోలీసు సేవలు ప్రజలకు అందించాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో వివిధ పోలీస్టేషన్ల నందు పని చేస్తూ సుదీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించిన అనుభవం ఉన్నదని, కష్టమైన పరిస్థితుల్లో కూడా ఉద్యోగం నిర్వహించి కానిస్టేబుళ్ళు మీ యొక్క పూర్తిస్థాయి అనుభవాన్ని ఉపయోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌజ్ అధికారికి, జూనియర్స్'కు, తోటి సిబ్బందికి పనిలో సలహాలు ఇస్తూ ఆదర్శంగా ఉండాలని తెలిపారు. స్టేషన్ పరిధిలో జరిగే అసాంఘిక, సంఘ వ్యతిరేక కార్యకలాపాలు గుర్తించి నిరోధించడంలో కృషి చేయడంలో ముందుండాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సాదారణం అని అన్నారు. మంచి ఆహార అలవాట్లు కలిగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, సమయం దొరికినప్పుడు వ్యాయామం చేయడం, యోగ చేయడం లాంటి అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, సూపరింటెంట్, ఇంతియాజ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## అమ్మవారి ఆలయంలో చోరీ....

ఎల్లారెడ్డి, మే12(తెలంగాణ పత్రిక):సదాశివనగర్ మండలం యాచారం తండాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం జగదంబ మాత ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి చోరీ జరిగింది.సోమవారం ఉదయం ఆలయ పూజారి రమేష్ మహరాజ్ ఐదు గంటలకు పూజా కార్యక్రమంలో భాగంగా గుడికి వెళ్ళగా అమ్మవారి ఆలయంలో ఉన్న వెండి వస్తువులు కనబడకపోవడంతో తండా వాసులకు సమాచారం ఇచ్చారు.తండా నాయకులు గుడికి వచ్చి చూడగా అమ్మవారి వెండి విగ్రహంతో పాటు,అమ్మవారి మంగళసూత్రం వివిధ వెండి సామాన్లు చోరీ కావడం జరిగింది.ఆలయంలో జరిగిన చోరీని తండా ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వగా చోరీ జరిగిన ఆలయాలను పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.సుమారుగా 20 లక్షల అమ్మవారి విలువైన వస్తువులు చోరీ జరిగినట్లు తండా ప్రజలు తెలిపారు.

## చిన్నతనంలోనే విశాల దృక్పథం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 12 :ఇటీవల ఇండియా, పాకిస్తాన్ ల మధ్య యుద్ధం జరుగుతుండడంతో భారత సైన్యానికి తన వంతు కర్తవ్యం గా లక్ష రూపాయల విరాళాన్ని తన తల్లి (ప్రభుత్వ విప్ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సతీమణి) అనితతో కుమారుడు శివమణి వెళ్లి స్వయంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు కు అందజేశారు.సోమవారం కలెక్టరేట్ కు విచ్చేసి తాను దాచుకున్న సొమ్మును మాత్రమే తనవంతు కర్తవ్యం గా సైనికులకు విరాళంగా జిల్లా కలెక్టర్ కు అందజేశారు.చిన్న తనంలోనే ఇంతటి ఔదార్యాన్ని కనబరిచిన శివమణి భవిష్యత్తులో మరింత ప్రయోజకుడు కావాలని, ఎన్నో సమాజ హితం కోరే కార్యక్రమాలు చేపట్టాలని తాను మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా శివమణి తో శివమణి మాతృమూర్తి అయిన ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సతీమణిని కలెక్టర్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

## శ్రీ పరంజ్యోతి ఆలయంలో ప్రత్యేక పూజలు,అన్నదానం




కామారెడ్డి మే 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయంలో పురస్కరించుకొని శ్రీ పరంజ్యోతి భగవతీ భగవానల దివ్యపాదుకలకు అభిషేకము అర్చన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది,వంశాభివృద్ధి పూజను నిర్వహించడం జరిగింది.ఈ వంశాభివృద్ధి పూజ యొక్క మహా సంకల్పం ఈ పౌర్ణమి రోజున ఎవరైతే శ్రీ పరంజ్యోతి భగవతి భగవానులను అర్చించి ఆరాధించి ఈ పూజలో పాల్గొంటారు వారి వంశాన్ని రక్షించాలనేటువంటి మహా సంకల్పంతో శ్రీ పరంజ్యోతి అనుగ్రహంతో ఈ కార్యక్రమాన్ని గత సంవత్సరం పైగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది.రైల్వే స్టేషన్ రోడ్డులో ఈ రోజు 400 నుండి 500 మంది వరకు అన్న ప్రసాద వితరణ ను చేయడం జరిగింది. పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొనేవారు ప్రతి నెల 251 రూపాయలను ఎర్రం చంద్రశేఖర్ 98496 01438 కు అందజేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పరంజ్యోతి కల్కి భగవతి భగవానుల ఆలయ సేవకులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సు కలెక్టర్ తనిఖీ



నర్సాపూర్ ప్రతినిధి మే:12( తెలంగాణ దినపత్రిక )మెదక్ చిలిపిచేడ్ మండలంలోని గౌతపూర్ గ్రామంలో సోమవారం జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సును కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు. ఈ సంరద్భంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించి, ఎస్సీ కాలనీ నీటి సమస్యపై అధికారులతో చర్చించారు. భూభారతి ఆర్ఓఆర్ చట్టం పైలట్ ప్రాజెక్టుకు చిలిపిచేడ్ ఎంపికైందని, రైతుల సలహాలు, భూ సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

